సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మంగళవారం | 8 జూలై 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 257
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం త్రయోదశి రా.11.50 వరకు, జ్యేష్ఠ తె.3.21 వరకు వర్జ్యం ఉ.7.16 నుంచి 9.01
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.03 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.42 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- 9 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- ఎలాంటి మార్పు లేకుండా ముగిసిన నిఫ్టీ
- డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 85.88

## విప్లవాత్మకంగా డిజిటల్ సెన్సెస్

- జనగణనలో తొలిసారిగా స్వయంగా నమోదుకు ఛాన్స్
- మనమే సమాచారాన్ని నమోదు చేయొచ్చు
- ప్రజల సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ప్రత్యేక వెబ్ పోర్టల్ తొలి విడతలో 2026 ఏప్రిల్ 1 నుంచి ఇళ్ల సమాచారం సేకరణ
- రెండో విడతలో జనగణనకు శ్రీకారం


6లో

# ఉగ్రవాద బాధిత భారత్

## బ్రిక్స్ వేదికగా పాకిస్థాన్‌పై నిప్పులు చెరిగిన మోడీ

- పాకిస్థాన్ వారికి పెద్ద మద్దతుదారు
- బాధితులు మద్దతుదారులు ఏనాటికీ ఒకటి కాదు
- ఇద్దరినీ ఒకే త్రాసులో తూకం వేయలేం
- బ్రిక్స్‌లో కొత్త భాగస్వాములను చేర్చుకుందాం
- గ్లోబల్ సౌత్ తరచుగా ద్వంద్వ ప్రమాణాలను ఎదుర్కొంది
- ఇప్పటికీ ప్రపంచ సంస్థల్లో మూడింట రెండు వంతుల మందికి దక్కని ప్రాతినిధ్యం
- ప్రపంచ సంస్థల్లో సమగ్ర సంస్కరణలతో సమ్మిళిత విశ్వం


6లో

బ్రిక్స్ వేదికగా ప్రధాని మోడీ పాకిస్థాన్‌పై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దాయాది దేశం తీవ్ర విమర్శలు గుప్పించారు. భారతదేశం ఉగ్రవాద బాధిత దేశమని.. పాకిస్థాన్ మాత్రం మద్దతుదారు అని తెలిపారు. బాధితులను మద్దతుదారులను ఒకే త్రాసులో తూకం వేయలేమని చెప్పారు. బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మోడీ ప్రసంగించారు. పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండించిన దేశాలకు కృాతజ్ఞతలు తెలియజేశారు.

### జనమహోత్సవంగా...

# వనమహోత్సవం చేపట్టాలి

- ప్రకృతిని సంరక్షిస్తేనే అందరికీ అర్థవంతమైన జీవితం
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు
- రాజేంద్రనగర్ అగ్రి వర్సిటీలో రుద్రాక్ష మొక్క నాటి వనమహోత్సవం ప్రారంభించిన సీఎం రేవంత్



7లో

జనమహోత్సవంలా వనమహోత్సవం చేపట్టాలని, ఈ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని లిరాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. రుద్రాక్ష మొక్క నాటి కార్యక్రమాన్ని అధికారికంగా లిసీఎం రేవంత్ రెడ్డిలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడంలోనే అర్థవంతమైన జీవితం ఉందన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా మహత్తోరమైన ఈ వనమహోత్సవం ప్రొగ్రాంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటడం, చెట్లను పెంచడం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలోనే ఉందని ఆమె గుర్తు చేశారు.

## ఆపరేషన్ సిందూర్ తర్వాత మన రక్షణ ఉత్పత్తులకు డిమాండ్

డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కంట్రోలర్స్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### స్టాంప్ డ్యూటీలో

# మహిళలకు రాయితీ

- పాత అపార్ట్మెంట్లకు సైతం వర్తింపు
- భూముల ధరల సవరణకు త్వరలో కార్యాచరణ
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి


3లో

స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించే దిశగా ఆలోచిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని, దీనిలో భాగంగానే స్టాంప్ డ్యూటీ తగ్గించాలనే ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2021లో భారతీయ స్టాంపుల చట్టంలో నాలుగు సెక్షన్లు, 26 ఆర్టికల్స్లు శాసనసభలో సవరణ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపగా పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది.వాటిపై వివరణలు పంపినా 2023లో ఆ బిల్లును తిరిగి రాష్ట్రానికి పంపింది.

### సమస్యల పరిష్కార వేదికకు

# 284 అర్జీలు


2లో

- పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు మొదటి ప్రాధాన్యతతో ఆలస్యం చేయకుండా పరిష్కారం చూపాలి
- జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

### మత్స్యకారుల సంక్షేమమే

# ప్రభుత్వ లక్ష్యం

- గత ప్రభుత్వంలో చేపల పంపిణీలో అక్రమాలు వెలుగు చూశాయి
- కరీంనగర్లో చేప పిల్లల పెంపకాన్ని పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి


3లో

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ లో చేప పిల్లల పెంపకాన్ని పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి అనంతరం మత్స్యకారుల సంక్షేమం అవగాహన పై సదస్సు లో పాల్గొన్న మంత్రులు..కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్,మేడిపల్లి సత్యం,సాట్ చైర్మన్ శివసేన రెడ్డి , జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు.

## అంతా ఇంతే!




ఆఫీస్ అద్దె కోసం ఇంకో వన్ పర్సెంట్ ఎక్కువ వసూలు చేద్దాం సార్

### ఆగస్టు 7న గోవాలో జాతీయ

# ఓబిసి మహాసభ

- జూలై 21 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లుపై చర్చించాలి
- పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి
- దేశంలో సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలి
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ అధ్యక్షులు కేసన శంకర్రావుల వెల్లడి


7లో

దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి బీసీ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు కార్యచరణను దేశవ్యాప్తంగా రూపొందించడానికి వచ్చేనెల ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు లు వెల్లడించారు నేడు తిరుపతి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ కేసన శంకర్ రావు లు మీడియాతో మాట్లాడారు.

### అక్బరుద్దీన్‌కు హైడ్రా

# మినహాయింపు ఇచ్చిందా?

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- కాంగ్రెస్ పాలనలో చట్టం కేసీఆర్ చుట్టంగా మారిందా?
- రేవంత్ నిన్ను అకారణంగా జైల్లో వేసిన సంగతి మర్చిపోయావా?
- సీఎంగారు... మీలో పౌరుషం చచ్చిపోయిందా?
- బీఆర్ఎస్‌తో కుమ్మక్కైపోయారా?
- నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ఆక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.


3లో

### మా మద్దతు

# ఆర్జేడీకే


6లో

**సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ ప్రకటన**

త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఆర్జేడీ కేనని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో భాజపా సర్కార్ కుంభకోణాలను బయటపెడతామన్నారు.



## 14న ఢిల్లీకి చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. జులై 14న (సోమవారం) సాయంత్రం చంద్రబాబు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన మూడు రోజుల పాటు జరగనున్నట్లు తెలుస్తోంది. మూడు రోజుల ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు నాయుడు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటుగా కేంద్ర జలశక్తి శాఖల మంత్రులను ప్రత్యేకంగా కలవనున్నట్లు తెలిసింది. అలాగే ఇతర శాఖల మంత్రులతోనూ సమావేశమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి నిరాకరించిన సంగతి తెలిసిందే. గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అనేక అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో.. కేంద్ర పర్యావరణ అనుమతి నిపుణుల మదింపు కమిటీ అనుమతులు నిరాకరించిన విషయం తెలిసిందే. అలాగే బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం అనుమతి తీసుకోవాలని సూచించింది.

గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలో కలిసే 200 టీఎంసీల నీటిని వాడుకుని రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. 3000 టీఎంసీల గోదావరి వరద జలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయని.. ఇందులో 200 టీఎంసీల నీటిని వాడుకునే ఉద్దేశంతో రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేకులు వేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది.

చంద్రబాబు తన పర్యటనలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కూడా కలవనుండటంతో ఇరువురి మధ్య ఈ విషయం ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది. బనకచర్ల ప్రాజెక్టు అనుమతులపై చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం వద్ద ప్రస్తావించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు.

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

**● క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ● పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు ● ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ● రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో సీఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమె రాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయ ంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకో వాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాల న్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల విని యోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరిం చారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండే లా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచే యాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫీజియో మీటర్లు, సెన్సార్లు త్వరి తగతిన పునరుద్ధరించాలని అన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత, ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి. సము ద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత లాంటి వివరాలు నమోదు చేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబం దించిన వివరాలను రియల్ టైమ్ లో పర్యవేక్షిస్తే వరద నిర్వ హణ చేయొచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రం లోని అన్ని రిజర్వాయర్లనూ పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్టు సీఎం స్పష్టం చేశారు. మరోవైపు సముద్ర తీరప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాలపై ఇన్ కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీరప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలని స్పష్టం చేశారు.

**ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాల రూపకల్పన**

ప్రతీ ప్రభుత్వ శాఖ తమ దగ్గర ఉన్న లబ్ధిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎస్ తో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వ్యత్యాసం ఉంటే తక్షణం ఆర్టీజీఎస్ కు తెలిపి డేటాను సవరించుకోవాలని స్పష్టం చేశారు. 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందుకు తగినట్టుగా సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి అన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకూ చేయూత అందించటమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబం- మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రపంచంలోనే అత్యుత్తమంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతా

**● నారాయణ కృషితో దేశంలోనే ఉత్తమంగా నెల్లూరు విఆర్ హైస్కూలు! ● రాజకీయ జోక్యంతో విద్యను భ్రష్టుపట్టించిన గతపాలకులు ● కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో సమూల మార్పులు ● నెల్లూరు విఆర్ హైస్కూలు ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేష్**



నెల్లూరు: రాబోయేరోజుల్లో ఎపి విద్యావ్యవస్థను దేశంలోనే ఉత్తమంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. నెల్లూరులో సుమారు 15కోట్లరూపాయలతో అభివృద్ధిచేసిన విఆర్ స్కూలును మంత్రి లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నెల్లూరు విఆర్ హైస్కూల్ దేశంలోనే నంబర్ వన్ మోడల్ స్కూల్ గా అవతరిస్తుంది, ఈ పాఠశాలను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారాయణ రూపకల్పన చేశారు, నెల్లూరు నగరంలోని (వెంకటగిరి రాజా) ఉన్నత పాఠశాల 150 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. 1875 లో స్థాపించబడిన ఈ పాఠశాల నెల్లూరుకు గర్వకారణం. మంత్రి నారాయణ నాయకత్వంలో మున్సిపల్ ఉన్నత పాఠశాల తిరిగి ప్రారంభించడం సంతోషకరమైన విషయం. ఇక్కడ చదువుకున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు. స్వర్గీయ బెజవాడ గోపాల్ రెడ్డి, ఎన్ జనార్దన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి వారు ఈ పాఠశాల పూర్వవిద్యార్థులే. విఆర్ స్కూలు సౌకర్యాలు చూసి నాకు ఆనందం కలుగుతోంది. మంగళగిరి నియోజకవర్గం నిడమర్రులో కూడా ఇదేవిధంగా స్కూలును అభివృద్ధి చేస్తున్నాం. రాబోయే అయిదేళ్లలో విఆర్ హైస్కూలు తరహాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నియోజకవర్గాల్లో లీప్ మోడల్ స్కూళ్లను అభివృద్ధిచేస్తాం.

**నారాయణ చొరవతో ప్రపంచస్థాయి సౌకర్యాలు**

నేడు మన ముందున్న మంత్రి నారాయణ విఆర్ పాఠశాలలో 5 నుండి 10వ తరగతి వరకు చదివారు, చదువు పూర్తయ్యాక అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో ఆధునీకరించిన విఆర్ పాఠశాలలో ఈ ఏడాది 1,050 మంది నిరుపేద విద్యార్థులు డిజిటల్ విద్యను పొందుతారు. మాట నేర్పేది అమ్మ, నడక నేర్పేది అమ్మ, బాధ్యత నేర్పేది అమ్మ. మనకోసం జీవితాన్ని త్యాగం చేసేది అమ్మ, భూమి కంటే ఎక్కువ భారం మోసేది అమ్మ. అటువంటి తల్లుల రుణం తీర్చుకునేందుకే తల్లికి వందనం పథకాన్ని ప్రవేశపెట్టాం. అ,ఆలు నేర్పేది ఉపాధ్యాయులు, పిల్లల జీవితాల్లో సూపర్ హీరో టీచర్. పిల్లల భవిష్యత్తుకి పునాది వేసేది ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులకు ఒక స్వార్థం ఉంటుంది, ఆయన పాఠాలు చెప్పిన అందరికీ ఫస్ట్ ర్యాంకు రావాలని, వారు ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటాడు, అందుకే మనకి ప్రతిరోజు కనిపించే దేవుడు ఉపాధ్యాయుడు.

**పి4 ద్వారా పేద కుటుంబాల దత్తత!**

సంక్షేమంతో పాటు సమాజంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 విధానాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా విఆర్ స్కూల్‌లోని అనేకమంది పేద విద్యార్థుల కుటుంబాలను దాతలు దత్తత తీసుకున్నారు. నారాయణ కుమార్తె శరణి స్వయంగా 20 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఇక్కడి విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ద్వారా 4 సెట్ల యూనిఫాంలు, సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. అడ్మిషన్లు ప్రారంభించిన మొదటి రోజే వెయ్యికి పైగా దరఖాస్తులు వచ్చాయి. అధిక డిమాండ్ కారణంగా అడ్మిషన్లు లేవనే బోర్డును పాఠశాల ఏర్పాటు చేసింది, ఇది సానుకూల మార్పుకు స్పష్టమైన సంకేతం. వచ్చే ఏడాది మరో వెయ్యిమంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇస్తారు, భవిష్యత్తులో ఇంటర్మీడియట్ స్థాయి వరకు ఉచిత విద్యను విస్తరిస్తారు. మంత్రి నారాయణ విద్యార్థులకు ఉచిత రవాణా, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించడానికి కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. పేద చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లు ఇక్కడ అడ్మిషన్ పొందినందుకు నేను వ్యక్తిగతంగా చాలా సంతోషిస్తున్నాను. వారి ఉన్నత విద్యకు నేను పూర్తి బాధ్యత వహించి, అన్నివిధాలా అండగా నిలుస్తాను.

**అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి**

ఎన్నికల సమయంలో విఆర్ హైస్కూల్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరిస్తానని, స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తానని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ప్రజల ఆశీస్సులతో ఆయన ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక పాఠశాలను తిరిగి తెరిపించి, ఆధునీకరించడం ద్వారా తన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. రాత్ర 10గంటల సమయంలో కూడా ఫోన్ చేసి వెంటపడి ఈ స్కూలు అనుమతులు సాధించుకున్నారు. నెల్లూరు విఆర్ స్కూలులో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ సిఎస్ ఆర్ నిధులతో ₹15 కోట్ల విలువైన పనులను చేపట్టడానికి ముందుకు వచ్చింది. ఈ పనులను మంత్రి నారాయణ వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ... వేగంగా పూర్తయ్యేలా చూసుకున్నారు. నారాయణ రెండవ కుమార్తె, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి ఆరునెలలపాటు అహర్నిశలు కష్టపడి అభివృద్ధి చేశారు. పిల్లల్లో విద్యపట్ల ఆసక్తిని రేకెత్తించేలా ఒక శక్తివంతమైన అభ్యాస వాతావరణాన్ని విఆర్ స్కూలులో సృష్టించారు. డిజిటల్ తరగతి గదులను ఏర్పాటుచేశారు. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా పర్యావరణ పరిరక్షణకు హైడ్రోపోనిక్ వ్యవస్థల వంటి సాంకేతికతలను ప్రవేశపెట్టారు. నృత్యం, సంగీతం, డ్రాయింగ్ రూములు, ఆట స్థలం, రోబోటిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు**

దురదృష్టవశాత్తు చారిత్రాత్మక విఆర్ పాఠశాలను గత ప్రభుత్వ హయాంలో మూసివేశారు. మంత్రి నారాయణగారు తాను చదివిన పాఠశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తిరిగి ప్రారంభించారు. నిరుపేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు వీలుగా పాఠశాలలో మౌలిక సదుపాయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అప్‌గ్రేడ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం ఒక సంవత్సరంలోనే విద్యారంగంలో గణనీయమైన మార్పులు తెచ్చాం. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడుతున్నాయి. విఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఆధునిక తరగతి గదులు, రక్షిత తాగునీటి సౌకర్యం, స్మార్ట్ బోర్డులు తదితర సౌకర్యాలన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఉపాధ్యాయ కొరత లేకుండా తగిన సంఖ్యలో టీచర్లను నియమించారు. 2014-19 నడుమ మంత్రి నారాయణ నెల్లూరులో ₹5,250 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేశారు. 2024 ఎన్నికల సమయంలో ఆయన 84,000 ఇళ్లను స్వయంగా సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.

**విద్యాశాఖను సవాలుగా స్వీకరించా**

నాకు సవాళ్లు అంటే ఇష్టం. ఎవరూ కోరుకోని విద్యాశాఖను సవాలుగానే స్వీకరించా. గత 37 సంవత్సరాలుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని మొదటి ప్రయత్నంలో ఓడిపోయా, ఆ తర్వాత పట్టుదలతో పనిచేసి గత ఏడాది ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలుపొందాను. విద్యాశాఖను ప్రక్షాళన చేయడమే నా తదుపరి లక్ష్యం. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ఈశాఖలో విద్యార్థులకు సంబంధించిన సరైన డేటా కూడా లేదు. గుడ్లు, చిక్కీలు, యూనిఫాంలు... ఇలా ప్రతి అంశంలో రాజకీయ జోక్యంతో భ్రష్టు పట్టించారు. మేం అధికారంలోకి వచ్చాక విద్యారంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద విద్యా కిట్‌లు అందించాం, డొక్కా సీతమ్మ పేరు మీద సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా కెజి టు పిజి పాఠ్యాంశాల్లో మార్పులు తెచ్చాం. చిన్నారుల సమగ్ర విద్యాభ్యాసం కోసం లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మోడల్ ను ప్రవేశపెట్టాం. వన్ క్లాస్ వన్ టీచర్ విధానంతో 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటుచేశాం. తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షలమంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లకు రూ.10 వేల కోట్లు జమచేశాం.

**విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యత**

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీని ప్రకటించి, ఇటీవలే విజయవంతంగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించాం, త్వరలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టబోతున్నాం. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా అత్యంత పారదర్శకంగా 67,732 మంది ఉపాధ్యాయుల బదిలీలు, 4,477 మందికి పదోన్నతులు కల్పించాం. రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ విద్యాప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం. ఈనెల 10వతేదీన మెగా పిటిఎం నిర్వహిస్తున్నాం. విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు గారిచే నైతిక విద్యపై పుస్తకాలు, వీడియోలు తయారుచేసి విద్యార్థులకు అందిస్తున్నాం. తరగతి గది నుంచే మహిళలను గౌరవించే పాఠ్యాంశాల బోధనతోపాటు, వారికి పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పిస్తున్నాం. పాఠ్యాంశాల్లో ఇంటిపనులు స్త్రీ,పురుషులకు సమానంగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి, ఆరోజున యోగా, పిట్ నెట్, క్రీడలు వంటి విద్యేతర కార్యక్రమాలపై దృష్టిసారించేలా చర్యల చేపట్టాం. ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలను అమలు చేస్తున్నాం. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. సుమారు లక్ష మంది విద్యార్థులకు నీట్/జెఇఇ పరీక్షలకు మెటీరియల్ తోపాటు శిక్షణ అందిస్తున్నాం. రాష్ట్రంలో రాబోయే నాలుగేళ్లలో నూరుశాతం అక్షరాస్యతను సాధించడానికి ప్రాజెక్టు అక్షర ఆంధ్రను ప్రారంభించాం.



# మామిడి కొనుగోళ్లలో ఫలితాలిస్తున్న ప్రభుత్వ చర్యలు

**● ఇప్పటి వరకూ 3.08 లక్షల మెట్రిక్ టన్నుల పంట కొనుగోళ్లు ● రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో కేజీ రూ.12 లకు కొనుగోలు ● మూడు జిల్లాల కలెక్టరేట్లలో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు, కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు రోజువారీ సమీక్ష**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నుల మేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్థ్యం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగా యనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పం లో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతిని ధులతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమా న్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామ ర్థ్యం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదు కోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే లేఖ రాసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 284 అర్జీలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఆలస్యం చేయకుండా నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ కలసి సంయుక్తంగా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా ఇంచార్జ్ మంత్రి రెవిన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ కలసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే మెడికల్ క్యాంపు, త్రాగునీటి సౌకర్యం, విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల కు వీల్ చైర్స్ ఏర్పాటు వచ్చిన అర్జీదారులకు ఎటువంటి సౌకర్యాలు అందిస్తున్నారో పరిశీలించారు. ప్రతి కౌంటరు దగ్గరకు వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . తరువాత ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో ప్రజల దగ్గర నుండి వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. అందులో బాగంగా శ్రీమతి బారతి వైఫ్ ఆఫ్ ఆనంద్ అనే మహిళ మేము తిరుపతి ఐస్ మహల్ దగ్గర నివాసం ఉంటూన్నామని తెలిపారు. తన భర్త 24 జనవరి 2023 ప్రమాదవశాత్తు మృతిచెందారని మాకు 3 పిల్లలని తెలిపారు. మాకు ఎటువంటి ఆదాయం లేదన్నారు. ఆ సమయములో తన భర్తకు సంబంధించి చిగురువాడ, ఉత్తరపు కండ్రిగ సమీపములో ఉన్నటువంటి ప్లాట్ ను తన భర్త మరణించిన 4 వ రోజున వేరే వాళ్ళపై ప్లాట్ ట్రాన్స్ఫర్ చేసుకున్నారని, మేము ఎవరు ఎవరికీ ఎటువంటి రిజిస్టరు చేయకనే మర్చుకున్నారని ఆవేదనతో తెలియపరిచారు. గతంలో నారా లోకేష్ గారి దృష్టికి తెసుకొని వెళ్ళమని తెలిపారు అప్పుడు సంబందిత శాఖ వారికి ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి న్యాయం చేయాలనీ ఆదేశించారని తెలిపారు. అప్పటి అధికారులు రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లుగా తెలిపారు కానీ మాకు న్యాయం జరగలేదు. కానీ వారి నుండి ఎటువంటి స్పందన లేదని తెలిపారు . ఎదురు చూడడం తప్ప ఏమి జరగలేదని వారి ఆవేదనను తెలియపరిచి తమకు ప్లాట్ వచ్చే విదంగా న్యాయం చేయాలనీ మంత్రి గారిని కోరారు. భారతి అనే మహిళా మాటలు విన్న మంత్రి మరియు కలెక్టర్ సంబందిత రిజిస్ట్రేషన్ అధికారిని పిలిచి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## అమరావతిలో స్టార్ హోటళ్లకు భూముల కేటాయింపు

APCRDA

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో స్టార్ హోటళ్లకు భూముల కేటాయింపుకు్రా అథారిటీ ఆమోదం తెలిపింది. మందడంలో వివాంతా, హిల్టన్ హోటల్స్, తుళ్లూరులో హయత్ రీజెన్సీ, లింగాయపాలెం నోవోటెల్ హోటళ్లు, వాటి సమీపంలో ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి 2.5 ఎకరాల చొప్పున కేటాయిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. క్వాలిటీ బేస్డ్ సెలెక్షన్ ప్రాతిపదికన ఈ కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలియచేసింది.

## నేడు శ్రీశైలంలో గంగాహారతి

**పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**



నంద్యాల, శ్రీశైలం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించ నున్నారు. రేపు ఉదయం పది గంటలకు నిర్వహించనున్న జలహారతి కార్యక్ర మానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన నాగార్జునసాగర్ కు నీళ్లు విడుదల చేసే కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం శ్రీశైలం గేట్లు ఎత్తేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మలరామ నాయుడుకు ఈ మేరకు ఆహ్వానం పంపారు. గంగాహారతి కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొంటారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి భారీ ఎత్తున వరదనీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా జలకళతో తొణికిసలాడుతోంది. నీటి మట్టం గరిష్ఠానికి చేరింది. ఎగువనుంచి వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రేపు శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తాలని అధికారులు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉదయం నిర్వహించనున్న గంగాహారతి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు.

## 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి




అమరావతి: అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. గత నెల 30వ తేదీన విజయవాడలో జరిగిన అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ నిర్వహించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త టెక్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు తీసుకోవాలని తెలిపింది ప్రభుత్వం. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ను జూన్ 30 ప్రకటించింది ప్రభుత్వం. ఈ డిక్లరేషన్‌పై ఇవాళ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు తెలిపింది ప్రభుత్వం. దేశంలోనే అతి పెద్ద క్వాంటమ్ బెడ్‌గా క్వూ-చిప్-ఇన్‌ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధే లక్ష్యమని ఉత్తర్వుల్లో ప్రభుత్వం వెల్లడించింది. 2026లో ప్రారంభమయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ, ఫెలోషిప్‌లు అందజేయాలని నిర్ణయించారు. దేశంలోపే అతి పెద్ద క్వాంటమ్ వ్యాలీ బెడ్‌గా క్వూ -చిప్- ఇన్ ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో తెలిపిం ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి సర్కార్.. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి లక్ష్యంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది ప్రభుత్వం. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ , ఫెలోషిప్ లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం..



## వైద్య సేవల పరంగా ప్రభుత్వం వేగంగా ముందడుగు..

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు.సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త టెక్నాలజీతో కూడిన ఎక్విప్మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా టెస్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్లలో అన్నిరకాల టెస్టులు, స్కానింగ్ సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు.ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటులోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● గత ప్రభుత్వంలో చేపల పంపిణీలో అక్రమాలు వెలుగు చూశాయి

● కరీంనగర్లో చేప పిల్లల పెంపకాన్ని పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి....



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ లో చేప పిల్లల పెంపకాన్ని పరిశీలించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి అనంతరం మత్స్యకారుల సంక్షేమం అవగాహన పై సదస్సు లో పాల్గొన్న మంత్రులు..కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్,మేడిపల్లి సత్యం,సాట్ చైర్మన్ శివసేన రెడ్డి , జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల్లో చేప పిల్లల పంపిణీ ,కొనుగోలు, మత్స్య శాఖ లో అవినీతి జరిగిందనే కారణంతో మొదటి సంవత్సరం చేప పిల్లల పంపిణీ కొంత ఆలస్యం జరిగింది.తెలంగాణ వ్యాప్తంగా మత్స్య సంపద మీద వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయి. నాచురల్ గా పెరిగిన చేపలు మంచి ఆహారాన్ని అందిస్తున్నాయి.. చేపల ఉత్పత్తి కి సంబంధించి ప్రభుత్వం పక్షాన మత్స్య సంపద పెంచడానికి ప్రభుత్వం కరీంనగర్ జిల్లాలో లోయర్ మానేరు డ్యామ్,మిడ్ మానేరు, ఎల్లంపల్లి ,అనేక గొలుసుకట్టు చెరువుల నుండి చేపల పెంపకాన్ని పెద్ద ఎత్తున పెంచుతున్నారు..ఇక్కడ నుండి అనేక ప్రాంతాలకు చేపలు ఎగుమతి జరుగుతుందిచేప పిల్లల పెంపకం కి సంబంధించి గతంలో ఉన్న దానిని మరింత పెంచుతాం..నాలుగు జిల్లాల కేంద్రంగా ఈ చేప పిల్లల పెంపకం కేంద్రంగా ఉంది. ప్రభుత్వ పరంగా పిల్లల పంపిణీకి ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దగ్గరే నిజాయితీ గా మంచి క్వాలిటీ తో సప్లై చేస్తున్నారు.పిల్లల పెంపకం అధికారుల పర్యవేక్షణ జరుగుతుంది. చేప పిల్లల పెంపకం రాష్ట్రంలో కరీంనగర్ ప్రథమ స్థానంలో ఉంది. ప్రభుత్వం నుండి ప్రోత్సాహం అన్ని రకాల సదుపాయాలు మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.చేపల ఎగుమతి చేసుకునే విధంగా చేయాలి.. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి.మత్స్య సంపద కు కరీంనగర్ కేంద్రంగా ఉంది.మత్స్యకారులకు మంత్రులు ,ఎమ్మెల్యేలు అధికారులు మీకు అండగా ఉంటాం.చేప పిల్లల పెంపకం,ఉత్పత్తి కి ప్రభుత్వం తరువున మార్కెట్ లు పెంచడం ,ఎగుమతులకు సహకారం ఇవ్వడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.



# స్టాంప్ డ్యూటీలో మహిళలకు రాయితీ

● పాత అపార్ట్మెంట్లకు సైతం వర్తింపు ● భూముల ధరల సవరణకు త్వరలో కార్యాచరణ

● రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్ : స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించే దిశగా ఆలోచిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళాభ్యుదయం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని, దీనిలో భాగంగానే స్టాంప్ డ్యూటీ తగ్గించాలనే ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2021లో భారతీయ స్టాంపుల చట్టంలో నాలుగు సెక్షన్లు, 26 ఆర్టికల్స్కు శాసనసభలో సవరణ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపగా పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది.వాటిపై వివరణలు పంపినా 2023లో ఆ బిల్లును తిరిగి రాష్ట్రానికి పంపింది. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ల చట్టంలో చేయాల్సిన సవరణలపై సచివాలయంలో శనివారం సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూశాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి తిరుపతి, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్గాంధీ హనుమంతు, సీఎంవో ఓఎస్డీ వేముల శ్రీనివాసతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీన్ని ప్రవేశ పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ చేపట్టాలని, మధ్య తరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా సవరించాలన్నారు. దీనికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కొత్త, పాత అపార్ట్మెంట్లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉంటుందని, పాతవాటి రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకుని స్టాంప్ డ్యూటీ తగ్గించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, పాత అపార్ట్మెంట్ల స్టాంప్ డ్యూటీ తగ్గింపు అంశాన్ని సీఎం రేవంతడ్డితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.వారందరికి అవకాశం : గ్రామ పాలన అధికారుల(జీపీవో) ఎంపికకు పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం కల్పించనున్నట్లు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో రెవెన్యూ సంఘాలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతంకుమార్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తదితర సంఘాల నాయకులు హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఇటీవల నిర్వహించిన పరీక్షతో 3,454 మంది జీపీవోలుగా అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్ఏ, వీఆర్వోలకు మరో అవకాశమిచ్చి అర్హత పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అవసరమైతే వీఆర్ఏల నుంచి జూనియర్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించిన వారిని జీపీవో పోస్టుల వైపు మళ్లించడాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. శాఖలో పదోన్నతులు, ఇతర అంశాలపై సంఘాల నాయకులు మంత్రి పొంగులేటికి వినతిపత్రాలు ఇచ్చారు.సహాయక సంఘాలకు మహిళా స్వయం ఉపాధి అవకాశాలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలు మహిళలకు ఉపాధి కల్పించే దిశగా మెప్మా అడుగులు వేస్తుంది. స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా వృద్ధి చెందేలా టైలరింగ్ హబ్లు ఏర్పాటు చేయనున్నారు. హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో 3 టైలరింగ్ హబ్లు ప్రతిపాదించారు. త్వరలోనే స్థలాలు ఖరారు చేసి పనులు మొదలుపెట్టనున్నారు.

# హైదరాబాద్ బెంగళూరు వందే భారత్లో కోచ్లు పెంపు



హైదరాబాద్: హైదరాబాద్ నుంచి బెంగళూరు ప్రయాణించే రైలు ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. అధిక డిమాండ్ కారణంగా వందే భారత్ ట్రైన్ కోచ్ల సంఖ్యను 16 కి పెంచుతూ ఇండియన్ రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. కాచిగూడ – యశ్వంత్పూర్ – కాచిగూడ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు 16 కోచ్లతో జులై 10 2025 నుంచి హైదరాబాద్ – బెంగళూరు హైదరాబాద్ నుంచి బెంగళూరు ప్రయాణించే రైలు ప్రయాణికులకు సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. అధిక డిమాండ్ కారణంగా వందే భారత్ ట్రైన్ కోచ్ల సంఖ్యను 16 కి పెంచుతూ ఇండియన్ రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. కాచిగూడ యశ్వంత్పూర్ కాచిగూడ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు 16 కోచ్లతో జులై 10 2025 నుంచి ప్రయాణికులకు అందుబాటులో రానుందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ ప్రకటనలో తెలిపారు. 10.07.2025 నుంచి కాచిగూడ యశ్వంత్పూర్ వందే భారత్ ఎక్స్ప్రెస్ సీటింగ్ సామర్థ్యం 530 నుండి 1,128కి పెరగనుంది. రైలు నెం. 20703/20704 కాచిగూడ యశ్వంత్పూర్ కాచిగూడ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ప్రెస్ను మొదట 08 కోచ్ల కూర్పుతో ప్రవేశపెట్టారు.. ఇందులో 01 ఎగ్జిక్యూటివ్ క్లాస్, 07 చైర్ కార్లు ఉన్నాయి. సాధారణ సర్వీసులు ప్రవేశపెట్టినప్పటి నుండి, రైలు 100శాతం కంటే ఎక్కువ ప్రోత్సాహంతో స్థిరంగా నడుస్తోంది.దీంతో ఈ రైలుకు పెరిగిన డిమాండ్ను పరిగణనలోకి తీసుకుని, రైల్వే ఇప్పటికే ఉన్న రైలు బోగిలు 08కి అదనవు కోచ్లను జత చేయాలని నిర్ణయించింది. దీని ప్రకారం, జూలై 10, 2025 నుంచి ప్రస్తుత 08 కోచ్ల సామర్థ్యంతో కాకుండా 16 కోచ్ల సామర్థ్యంతో రైలును నడపడానికి ప్రణాళికలు చేశారు. కొత్త కోచ్లతో 1024 మంది ప్రయాణీకుల సామర్థ్యంతో 14 చైర్ కార్లు, 104 మంది ప్రయాణీకుల సామర్థ్యంతో 02 ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగిలు అందుబాటులోకి రానున్నాయి.. మొత్తం 1128 ప్రయాణికులు సామర్థ్యంతో కాచిగూడ యశ్వంత్పూర్ కాచిగూడ వందే భారత్ ఎక్స్ప్రెస్ పరుగులు తీయనుంది..కాగా.. 2023 సెప్టెంబర్ 24న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాచిగూడ యశ్వంత్పూర్ కాచిగూడ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలును వర్చువల్గా జెండా ఊపి ప్రారంభించిన విషయం తెలిసిందే.. అప్పటినుంచి ఈ రైలు అధిక డిమాండ్ తో పరుగులు తీస్తోంది. పెరిగిన డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని.. కోచ్ లను 16కు పెంచినట్లు అధికారులు తెలిపారు. ఈ కోచ్ల రెట్టింపుతో, ఐటీ నగరాలైన హైదరాబాద్ బెంగళూరు మధ్య ఇప్పుడు ఎక్కువ మంది రైలు ప్రయాణికులు వందే భారత్ రైలు సేవలను పొందగలరని దక్షిణ మధ్య రైల్వే ప్రకటనలో తెలిపింది.

# అక్బరుద్దీన్కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా?

● రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి ● కాంగ్రెస్ పాలనలో చట్టం కేసీఆర్ చుట్టంగా మారిందా? ● రేవంత్ రెడ్డి.... నిన్ను అకారణంగా జైల్లో వేసిన సంగతి మర్చిపోయావా? ● సీఎంగారు... మీలో పౌరుషం చచ్చిపోయిందా? ● బీఆర్ఎస్తో కుమ్మక్కైపోయారా? ● లేకుంటే కాళేశ్వరంసహా అన్ని స్కాంలు చేసిన ఆ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? ● తెలంగాణ కేసీఆర్, కేటీఆర్ జాగీర్ కాదు ● ఖబడ్దార్... ఇష్టమొచ్చినట్లు చేస్తే మిమ్ముల్ని రోడ్లపై తిరగనీయం ● మీడియాపై దాడులు చేస్తే మీ అంతు చూస్తాం ● నిప్పులు చెరిగిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు... ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరు. కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరు? ఇదేం పద్ధతి..అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కథనాలు రాసిందనే కారణంతో ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై ఆ పార్టీ నాయకులు దాడి చేసేందుకు సిద్ధమవడంపైనా కేంద్ర మంత్రి నిప్పులు చెరిగారు.

మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిగారు.. మీకు పౌరుషం లేదా? మిమ్ముల్ని ఆకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా? అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా? కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేసి బొక్కలో వేయడం లేదుఅని నిలదీశారు. మహా టీవీపై దాడి చేసినప్పుడే కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు కదా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు మీకు దమ్ముంటే ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడులు చేసి చూడండి. మీరు దాడి చేసిన రెండే రెండు గంటల్లోనే మీ బీఆర్ఎస్ ఆఫీస్ ను, అందులోని టీవీ ఛానల్ సంగతి మా బీజేవైఎం నాయకులు చూస్తరు. అని స్పష్టం చేశారు.

సోమవారం జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు.

అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు.జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట నుండి కాచారం వయా కల్వకోట, రంగాపూర్ గ్రామాల వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 47 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. ఈ రహదారిలోనే 1 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలో 1 కోటి 58 లక్షల రూపాయల జాతీయ ఉపాధి నిధులతో 9 అంతర్గత రోడ్లను నిర్మించినం.వీటితోపాటు భీమారం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ నిధుల కింద ఒక్క ఏడాదే(2024-25) 55 లక్షల రూపాయల సీసీ రోడ్లను నిర్మించినం. ఒక్క భీమారం మండలంలోనే మొత్తం 2 కోట్ల 29 లక్షల రూపాయలతో 8 సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినం. వీటితోపాటు ఎంపీ లాడ్స్ కింద 36 లక్షల రూపాయల వ్యయంతో మేడిపల్లి, భీమారం మండలాల్లోని 11 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదావు అన్ని గ్రామాల్లో రోడ్లు వేసినం. నేను ఎంపీగా గెలిచినప్పటి నుండి 291 కోట్ల రూపాయల సీఆర్ఐఎఫ్ నిధులతో రోడ్లు నిర్మించినం. కరీంనగర్ జగిత్యాల 2156 కోట్లతో పనులు ప్రారంభం. త్వరలో టెండర్ ప్రాసెస్ పూర్తి చేయబోతున్నాం. అట్లాగే సి ఆర్ ఐ ఎఫ్ నిధుల కింద 291 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రోడ్లను నిర్మించినం. అట్లాగే జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఏటా సగటున 30 కోట్లకు పైగా నిధులు వెచ్చిస్తూ రోడ్లను నిర్మిస్తున్నం. మొత్తంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు దాదావు 650 కోట్ల రూపాయల నిధులను మన పార్లమెంట్ పరిధిలో ఖర్చు చేసినం. ఇగ వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తంగా 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిన. ఎందుకంటే ఎన్నికల వరకే రాజకీయాలు. ఎన్నికల తరువాత అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే మా ధ్యేయం. అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరించేందుకు సిద్దంగా ఉన్నాం. అందులో భాగంగానే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తే ప్రజలకు మరింత మేలు చేయొచ్చనే ఉద్దేశంతోనే పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నా.

పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన కాలేజీ జోలికి పోబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూర్ఖత్వం. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా? సంబంధిత అధికారి నిర్ణయమా? స్పష్టం చేయాలి. అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి? అట్లయితే మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న చిన్న ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల ఇండ్లను కూల్చేశారు కదా? వాళ్లు మనుషులు కాదా? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా? అక్బరుద్దీన్ కాలేజీ భవనంపై యాజమాన్యానికి నోటీసులెందుకు ఇవ్వలేదు.

వెంటనే ఖాళీ చేయాలని నోటీసులిచ్చి విద్యా సంవత్సరం ముగిశాక కూల్చేస్తామంటే సరిపోయేది కదా? ఆ పని ఎందుకు చేయలేదు? ఒక్క అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉందా? పేదలకు విలువ లేదా? కానిస్టేబుళ్లపై దాడి చేసే ఒవైసీ మనుషులకు వాళ్లకు వత్తాసు పలుకుతారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారు. ఇదేం పద్ధతి? ఒవైసీ ఆస్తులకు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా? అరాచకాలు చేయవచ్చా? తక్షణమే సీఎం సమాధానమివ్వాలి. మహా టీవీ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులు ఆంధ్రజ్యోతిలో వాళ్లకు వ్యతిరేకంగా ఎడిటోరియల్ రాస్తే ఆ పేపర్, టీవీపై కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసుల నుండి సమాచారం వచ్చింది.

ఇదేం పద్ధతి? మహా టీవీపై దాడి చేసినప్పుడు వాళ్లను అరెస్ట్ చేసి కఠినంగా వ్యవహరిస్తే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా? మీరు ఏబీఎన్ మీద దాడి చేసి చూపించండి. మా అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు యువ మోర్చా కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులకు చుక్కలు చూపిస్తారు. తెలంగాణలో ఇక బీఆర్ఎస్, కేటీఆర్ జాగీర్ కాదు. వాడు వీడు అని మాట్లాడితే రోడ్ల మీద నీ కాన్వాయ్ కూడా తిరగదు. రాధాకృష్ణ అన్నట్లుగా తెలంగాణకు ముందు మీ బతుకేంది? ఆనాడు రబ్బర్ చెప్పులు, ముడతల చెప్పులు వేసుకున్న బతుకు నీది. ఇయాళ వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి? తెలంగాణ ఉద్యమంలో మీరెన్నడైనా లాఠీదెబ్బలు తిన్నారా? జైలుకు వెళ్లారా? ఇయాళ వేల కోట్లు సంపాదించి దుబాయి, మస్కట్ లో వ్యాపారాలు చేస్తోంది నిజం కాదా? తెలంగాణకు ముందు ఫైనాన్స్ పైసలు కట్టలేకపోతే కేసీఆర్ కారును కూడా గుంజుకు పోయింది నిజం కాదా? నా కొడుకు కొత్త షర్ట్ వేసుకుంటే కేసీఆర్ కొడుకు ఇష్టమొచ్చినట్లు ట్రోలింగ్ చేశారు. నా కొడుకుతో కొట్లాడే స్థాయి కేటీఆర్ ది. నేను మొన్ననే చిన్న పాత ఇల్లు కట్టుకున్నా.

నాకు వేల కోట్ల ఆస్తులున్నయని ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... ఎవరికి ఎన్ని ఆస్తులున్నాయో, ఎవరికి వేల కోట్ల బినామీ ఆస్తులున్నాయో తేల్చుకుందాం. దేవుడి వద్దకు వెళ్లి ప్రమాణం చేద్దాం..

జదమ్ముంటే రావాలి. పేపర్, టీవీ మీరు చేసిన తప్పులను ఎత్తి చూపితే మాత్రం తెలంగాణ వ్యతిరేక టీవీ, పత్రికని దాడులు చేయాలనుకుంటున్నారా? అసలు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నడు? దాడి చేస్తామని అన్న వెంటనే లోపలేసి బొక్కలే వేయకుండా మీనమేషాలు వేస్తోంది. టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో నన్ను, డ్రోన్ ఎగరేశారనే సాకుతో రేవంత్ రెడ్డి జైల్లో వేసి బెయిల్ రాకుండా చేసింది. మరి రేవంత్ కు ఆ పౌరుషం ఎటు పోయింది? వాళ్లను ఎందుకు జైల్లో వేస్తలేవు? వాళ్లతో ఎందుకు కుమ్మక్కైనట్లు? నేనడుగుతున్నా.. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంది నిజం కాదా? ఫోన్ ట్యాపింగ్ పేరుతో అందరి జీవితాలను నాశనం చేసింది వాస్తవం కాదా? ఈ ఫార్ములా కేసులో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? డ్రగ్స్ కేసులో, ఫాంహౌజ్ కేసులో, గొర్రెల స్కాం, విద్యుత్ కొనుగోళ్ల స్కాంలో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉన్నది నిజమా? కాదా? అయినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు?

కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా చట్టం కేసీఆర్ చుట్టంగా మారింది. ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేసిన 2 గంటల్లోపే టీ ఛానల్ పై దాడి తప్పదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఇప్పటికే బీజేవైఎం కార్యకర్తలను ఆదేశించారు. అంతే తప్ప మీ ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు తెలంగాణ ప్రజలు భయపడరు. అసలు ఇట్లాంటి వాటిని సమర్ధించే వాళ్లకు సిగ్గుండాలి. అట్లాంటోళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడటం వారి అసమర్ధతకు నిదర్శనం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, మీడియాకు బాసటగా నిలిచేందుకు బీజేపీ సిద్ధం. తెలంగాణలోని లక్షలాది మంది కార్యకర్తలు అండగా ఉంటారు.

## 10న తెలంగాణ క్యాబినెట్ భేటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ క్యాబినెట్ ఈనెల 10న భేటీ కానుంది. రాష్ట్ర సచివాలయంలోని సీఎం కాన్ఫరెన్స్ హాల్లో మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గం సమావేశం కానుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు, ప్రభుత్వ పథకాలపై చర్చించే అవకాశం ఉంది. అటు సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## పచ్చని భవిష్యత్ కోసం ప్రతిజ్ఞ చేద్దాం

మామిడి మొక్కను నాటి స్వచ్ఛదనం-పచ్చదనం

కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించిన వనమహోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. పచ్చదనం పెరిగితే ప్రాణవాయువు పెరుగుతుంది, గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగవుతాయి, అందుకే ప్రతి ఒక్కరూ ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని మంత్రి పేర్కొన్నారు. పచ్చని భవిష్యత్ కోసం ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా మంగపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ఏడాది 7 కోట్ల మొక్కలను నాటాలని తమ శాఖ టార్గెట్ పెట్టుకుందని తెలిపారు. ఈ టార్గెట్ ను చేరుకునేందుకు ప్రణాళిక బద్దంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మొక్కలు నాటేందుకు ఇప్పటికే రెండున్నర కోట్ల గుంతలు తీసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అయితే ఈ దఫా పచ్చదనం కార్యక్రమంలో ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 22 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటు పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఇప్పటికే 19066 ఎకరాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇందులో 2083 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని..ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమ వివరాలను జిల్లాల వారిగా సమర్పించాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్లో ఇప్పటి వరకు 73.23 లక్షల మొక్కలు నాటినట్టు అధికారులు తెలిపారు. ఇది మొత్తం లక్ష్యంలో 17 శాతం అని పేర్కొన్నారు.

## తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

● సత్తా చాటిన ఆంధ్రా అబ్బాయి

● ఐసెట్ ప్రవేశ పరీక్షకు 64,938 మంది అభ్యర్థులు హాజరు

● మొత్తం 71,746 మంది అభ్యర్థులు దరఖాస్తు

హైదరాబాద్: తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం రాసిన ఐసెట్ పరీక్ష ఫలితాలను ఉన్నత విద్యామండలి సోమవారం విడుదల చేసింది. జూన్ 8, 9 తేదీల్లో జరిగిన ఐసెట్ ప్రవేశ పరీక్షకు 64,938 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 71,746 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా.. పరీక్ష రాసిన వారిలో 58,985 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. ఐసెట్ ఉత్తీర్ణత శాతం 90.83 నమోదైనట్లు హైయర్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. ఐసెట్ లో అమ్మాయిలు 30,986, అబ్బాయిలు 27998 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా.. పరీక్షలో కనీసం 25 శాతం మార్కులు సాధిస్తే వారిని ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు. ఐసెట్ పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ హాల్టికెట్ నంబర్ ను, డేట్ ఆఫ్ బర్త్, రిజిస్ట్రేషన్ నంబర్ ను ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్లను అధికారిక వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చు.

ఐసెట్ ఫలితాల్లో అబ్బాయిలదే హవా..

తెలంగాణ ఐసెట్ ఫలితాల్లో టాప్ 4 అబ్బాయిలే నిలిచారు. ఆంధ్రప్రదేశ్ విజయవాడకు చెందిన క్రాంతి కుమార్ తెలంగాణ ఐసెట్ టాపర్గా నిలిచారు. 179.93 మార్కులతో అగ్రస్థానం కైవసం చేసుకున్నాడు.. కామారెడ్డికి చెందిన సాయికృష్ణకు 155.17 మార్కులతో సెకెండ్ ప్లేస్ దక్కింది. మహబూబాబాద్ కు చెందిన కౌశిక్ 3వ ర్యాంక్, హైదరాబాద్ కు చెందిన కృష్ణ వర్ధన్ కు నాలుగవ ర్యాంక్, జగిత్యాలకు చెందిన వైష్ణవికి టాప్ 5 ర్యాంక్ కైవసం చేసుకుంది.


తెలంగాణ ప్రభుత్వం
గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
టెండరు ప్రకటన
నిట్ నెం.E1/51/NIT/MCG/2025-26, తేది: 04-07-2025
పని పేరు: CPM (03) లో కొన్ని పనులు చేపట్టుట. అంచనా వ్యయం: 15.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 07-07-2025 సా॥ 5.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 15-07-2025 సా॥ 5.00 గం॥లకు. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ఫారం అనగా https://tender.telangana.gov.in లేక గుండ్లపోచంపల్లి మున్సిపల్ ఆఫీస్ నందు సంప్రదించవచ్చును. మెయిల్: gundlapochampally@gmail.com
సం/- కమీషనర్,
గుండ్లపోంపల్లి మునిసిపాలిటీ
DIPR.RO.No.4714-DP/CL/Advt/1/2025-26 , Dt: 07-07-2025

DBS
వేలం ప్రకటన
మా బ్యాంక్ యొక్క క్రింద పేర్కొన్న గోల్డ్ OD కస్టమర్లు మా పదే పదే రిమైండర్లు చేసిన తర్వాత కూడా వారి గడువు ముగిసిన వడ్డీ మొత్తాన్ని చెల్లించడంలో విఫలమయ్యారని మరియు అందువల్ల దీనిని నాన్-పెర్ఫార్మింగ్ ఆస్తి (NPA)గా వర్గీకరించారని తెలియజేయబడింది. రసీదు బకాయి ఉన్న రిజిస్టర్డ్ లెటర్లు ఇప్పటికే బ్యాంకులో వారి నమోదిత చిరునామాకు పంపబడ్డాయి.
పూర్తి రుణ మొత్తం / గడువు ముగిసిన మొత్తాన్ని **17.07.2025**న లేదా అంతకు ముందు పరిష్కరించకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను **17.07.2025న ఉదయం 11.00 గంటల**కు లేదా బ్యాంకుకు అనుకూలమైన ఏదైనా ఇతర తేదీన వేలం ద్వారా విక్రయిస్తారు, తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంకు ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్ఫామ్ https://egold.auctiontiger.net. లో బహిరంగ వేలం అమ్మకం ద్వారా బ్యాంకు పూర్తి సంతృప్తి చెందుతుంది.

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 46627480 | కుర విజయ్ రెడ్డి | MADHAPUR, HYDERABAD | 19.60 | 19.40 |
| 46627648 | పరినిత రాజ్గరియ | MADHAPUR, HYDERABAD | 107.00 | 100.00 |
| 46627417 | సిద్దార్థ్ రాజ్గరయ | MADHAPUR, HYDERABAD | 323.80 | 321.70 |

తేది : 03.07.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

సూర్య
హైదరాబాద్
మంగళవారం
8 జూలై 2025



# సంపాదకీయం

editpage@suryaa.com

## భారతావనిలో అవినీతి తగ్గిందా!

భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. ఇంత పెద్ద దేశాన్ని పరిపాలించటం సులభమైన విషయం కాదు. కోట్లాది జనాభా, వేలాది గ్రామాలు, పట్టణాలు, నగరాలు ఉన్నప్పుడు పాలనలో సమస్యలు రావడం సహజం. అందులో ముఖ్యమైన సమస్య అవినీతి. ఇది దేశ అభివృద్ధికి అడ్డుకట్టలా మారింది. ప్రతి ఒక్కరిని ఇది ప్రభావితం చేస్తోంది. కానీ గత పదేళ్లలో చూస్తే, ఈ అవినీతి క్రమంగా తగ్గుతున్నదని మనం గమనించవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేసిన అవినీతి నివేదిక ప్రకారం, భారత్ 93వ స్థానంలో నిలిచింది. ఇది గతంతో పోలిస్తే మెరుగుదల అని చెప్పొచ్చు. కానీ ఇదే సరిపోదు. ఇంకా ఎంతో మార్పు రావాలి.

అవినీతి అంటే కేవలం లంచం అడగటం మాత్రమే కాదు. అధికారులను ఆశ్రయించి అక్రమ మార్గాల్లో పని సాధించటం, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయటం, ప్రజా సొమ్మును కొంతమంది వాడుకోవడం కూడా అవినీతిలో భాగమే. ఇది కేవలం ప్రభుత్వంలోనే కాదు, ప్రైవేట్ రంగంలో కూడా ఉందని చెప్పాలి. అయితే, ఇటీవలి రోజుల్లో డిజిటల్ టెక్నాలజీ వల్ల ఈ పరిస్థితి కొంతమేర మార్చేందుకు అవకాశం లభించింది.

డిజిటల్ ఇండియా, ఆధార్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ వంటి పథకాలు అమలయ్యాక మధ్యవర్తుల అవసరం తగ్గింది. ఉదాహరణకు, పింఛన్లు, సంక్షేమ పథకాల నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయి. దీని వల్ల కమీషన్లు అడిగే అధికారులు, మధ్యవర్తులకు అవకాశం తగ్గింది. ఇదే విధంగా రేషన్ కార్డులు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఉపాధి హామీ పనులు అన్నీ డిజిటల్ పద్ధతిలో జరుగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు కూడా అవినీతి తగ్గుదలకు దోహదం చేస్తున్నాయి. ఉదాహరణకు, నో క్యాష్ పాలసీ, పెద్ద నోట్ల రద్దు, పాన్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఆధార్ అనుసంధానం, మొత్తం ఆర్థిక వ్యవస్థను డిజిటలైజ్ చేయటం వంటివి తీసుకోవచ్చు. ఇవన్నీ ప్రజలకు గూఢంగా జరిగే లావాదేవీలను తగ్గించాయి.

డిజిటలైజేషన్ అంటే అన్ని సేవలు, వ్యవహారాలు ఆన్‌లైన్ ద్వారా జరగడం. గతంలో ప్రభుత్వ పనులు అన్నీ కాగితాలపై ఆధారపడే విధంగా ఉండేవి. దాంతో అవినీతి చాలా ఎక్కువగా ఉండేది. ఒక పనికి అధికారులు లంచం అడగడం, ప్రజలు వందసార్లు కార్యాలయాలు తిరగడం చాలా సాధారణం. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

డిజిటలైజేషన్ ద్వారా ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజల చేతికి వచ్చాయి. ఉదాహరణకు, రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా లింక్ చేసి, రేషన్ సరుకులు నేరుగా పంపిణీ చేస్తున్నారు. మధ్యవర్తులు ఉండాల్సిన అవసరం లేదు. అంతేకాకుండా, పింఛన్, స్కాలర్‌షిప్‌లు, ఉపాధి హామీ కూలీ లాంటి మొత్తం నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఇది పూర్తిగా డిజిటల్ వ్యవస్థ వల్లే సాధ్యమైంది.

మరోవైపు, టెండర్లు, ప్రభుత్వ కాంట్రాక్టులు అన్నీ ఆన్‌లైన్‌లో ఓపెన్‌గా పెట్టడం వల్ల అవినీతి అవకాశాలు తగ్గాయి. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావడంతో పాటు, లంచం అడిగే పరిస్థితులు తగ్గిపోయాయి. ఎవరైనా అర్హత కలిగి ఉంటేనే ఆ టెండర్ దక్కుతుంది. ఇది పారదర్శకతకు మంచి ఉదాహరణ.

డిజిటల్ పేమెంట్ విధానం వల్ల కూడా చిన్న స్థాయి లావాదేవీల్లో లంచం ఇవ్వడం తగ్గింది. ముందుగా క్యాష్‌లో చెల్లింపులు ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు అన్ని గూగుల్ పే, ఫోన్ పే, బ్యాంకింగ్ యాప్‌ల ద్వారా జరుగుతుండటంతో రికార్డ్ కచ్చితంగా ఉండిపోతుంది. దాంతో అధికారులు అక్రమంగా డబ్బు తీసుకునే అవకాశాలు తగ్గిపోయాయి.

ఆధార్ ఆధారిత వెరిఫికేషన్ వల్ల నకిలీ లబ్ధిదారులను తొలగించగలిగారు. దీనివల్ల నకిలీ రేషన్ కార్డులు, ఫేక్ అకౌంట్ల ద్వారా జరిగే మోసాలు తగ్గిపోయాయి. ప్రభుత్వం నుంచి వెళ్లే ప్రతి రూపాయి సరైన వ్యక్తికి చేరేలా మారింది. ఇదంతా డిజిటలైజేషన్ వల్లే సాధ్యమైంది.

ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థ కూడా ప్రజలకు చాలా ఉపయోగపడుతోంది. ఎవరైనా లంచం అడిగితే లేదా అవినీతి జరిగితే, వెబ్‌సైట్‌లో లేదా మొబైల్ యాప్‌లో వెంటనే ఫిర్యాదు చేయొచ్చు. ఫిర్యాదు వచ్చిన వెంటనే విచారణ జరుగుతుంది. ఈ విధానం వల్ల అధికారులు జాగ్రత్తపడుతున్నారు.

డిజిటలైజేషన్ వల్ల సమయం, ఖర్చు, కష్టపడి తిరిగే అవసరం తగ్గింది. ప్రజలకు అవసరమైన సమాచారం ఇంట్లో నుంచే తెలుసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఫలితంగా అవినీతి దారులకు అవకాశం దాదాపు లేకుండా పోయింది.

మొత్తానికి చెప్పాలంటే, డిజిటలైజేషన్ అవినీతి నిర్మూలనలో చాలా కీలక పాత్ర పోషిస్తోంది. ప్రభుత్వ సేవల సరళీకరణ, మధ్యవర్తుల తొలగింపు, పారదర్శకత పెంపు, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వల్ల అవినీతి తీవ్రత తగ్గుతోంది. ఇది దేశ అభివృద్ధికి మంచి సూచకం.

ఇంకా డిజిటలైజేషన్‌ను మరింత వేగంగా అమలు చేస్తే అవినీతి పూర్తిగా తగ్గించే అవకాశముంది. ప్రతి శాఖలో, ప్రతి సేవలో డిజిటల్ వ్యవస్థ ప్రవేశపెడితే లంచం లేకుండా ప్రజలకు మేలు జరుగుతుంది. దీని వల్ల భారత్‌లో నిజమైన ప్రజాస్వామ్యం, సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతుంది.

అలాగే, చట్టాలను కఠినతరం చేయటం ద్వారా కూడా ప్రభావం చూపింది. అవినీతి నిరోధక చట్టం, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించే విధానం, ఇంటర్నల్ విజిలెన్స్ వ్యవస్థ వంటి చర్యలతో ప్రభుత్వంలో పారదర్శకత పెరిగింది. కొంత మంది అధికారులపై కేసులు నమోదు చేసి శిక్షలు విధించటం వల్ల మిగిలిన వారిలో భయం ఏర్పడింది.

ప్రస్తుతం ప్రజలలో కూడా అవినీతి వ్యతిరేకంగా ఆలోచనలు పెరుగుతున్నాయి. సామాజిక మాధ్యమాలు, వార్తా చానళ్లు, ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థల ద్వారా ప్రజలు తమ గొంతు వినిపిస్తున్నారు. దీనివల్ల అధికారులు, నాయకులు తమ విధుల్లో మరింత బాధ్యతతో వ్యవహరిస్తున్నారు. ప్రజల్లో ఉన్న చైతన్యం వల్ల ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగింది. ఫలితంగా కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి.

అయితే అవినీతి పూర్తిగా తగ్గిపోవాలంటే ఇంకా చాలా దశలు దాటాలి. మొదటిగా విద్యారంగంలో మార్పు అవసరం. చిన్నతనం నుంచే పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి. నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలి. స్కూళ్లల్లో అవినీతి వ్యతిరేక బోధనలు ప్రవేశపెట్టాలి. ఇలా చేస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉన్నవారిలో నిజాయితీ పెరుగుతుంది.

రెండవది, ప్రభుత్వ నియామకాల్లో పారదర్శకత అవసరం. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే నిజమైన అర్హతల ఆధారంగా మాత్రమే ఎంపిక కావాలి. ఎవరి వద్ద నుంచి లంచం తీసుకోకుండా నియామక ప్రక్రియ పూర్తవ్వాలి. అలాగే ప్రభుత్వ టెండర్లు, ప్రాజెక్టుల కేటాయింపుల్లో కూడా పూర్తిగా పారదర్శకత పాటించాలి. ఇందుకోసం టెక్నాలజీని మరింతగా వినియోగించాలి.

మూడవది, అవినీతి చేసిన వారిని తక్షణమే శిక్షించాలి. కోర్టులు విచారణలు వెంటనే పూర్తిచేసి దోషులకు శిక్షలు విధించాలి. రాజకీయ నాయకులు, అధికారులు, ప్రముఖులే అయినా శిక్ష తప్పక అమలవ్వాలి. దాంతో ప్రజల్లో న్యాయవ్యవస్థ మీద విశ్వాసం పెరుగుతుంది. నాలుగవది, ప్రజలు స్వయంగా అవినీతి వ్యతిరేకంగా పోరాడాలి. ఎవరైనా లంచం అడిగితే దాన్ని నిరసించాలి. సంబంధిత శాఖలకు ఫిర్యాదు చేయాలి. అవసరమైతే మీడియా ద్వారా తెలియజేయాలి. ప్రతీ వ్యక్తి తన స్థాయిలో అవినీతి నిలిపివేయటానికి కృషి చేయాలి.

ఇవన్నీ కలిసివస్తేనే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుంది. దేశ అభివృద్ధి వేగవంతం అవుతుంది. సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో, నాణ్యతతో అందుతాయి. ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడుతుంది. ప్రపంచంలో భారతదేశానికి మంచి గుర్తింపు వస్తుంది. ఈ మార్పు సాధ్యమవ్వాలంటే ప్రజలు, ప్రభుత్వాలు, మీడియా, విద్యా సంస్థలు, న్యాయవ్యవస్థ అన్నీ ఒకే దిశగా పనిచేయాలి. అప్పుడే అవినీతి పూర్తిగా తగ్గుతుంది. పారదర్శక పాలన వస్తుంది. ప్రజాస్వామ్యం బలపడుతుంది. దేశ అభివృద్ధి కొనసాగుతుంది.



## శ్వేతసౌధంలో ...త్రిమూర్తులు!

■ అమెరికా రాజకీయాల్లో మూడో శక్తిగా ఎలన్ మస్క్! ■ శ్వేతసౌధంలో ట్రంప్ - బైడెన్ - మస్క్ త్రిమూర్తులు! ■ రిపబ్లికన్లు, డెమోక్రాట్లు మధ్య ఎలన్ మస్క్ కొత్త పోటీ! ■ 'అమెరికా పార్టీ'తో మస్క్ రాజకీయాల్లోకి ధూం దాంతోకి! ■ అవినీతి నిర్మూలన, సమాన అవకాశాలే మా లక్ష్యం: మస్క్

తేజస్వి
హైదరాబాద్

అమెరికాలో ఇప్పటివరకు రెండు ప్రధాన రాజకీయ పార్టీలు ఉన్నాయి. అవి రిపబ్లికన్ పార్టీ, డెమోక్రాటిక్ పార్టీ. ఈ రెండు పార్టీలే దశాబ్దాలుగా అధ్యక్ష ఎన్నికలు, శాసనసభా ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అమెరికా ప్రజలు వీరిలో ఒకరిని ఎంచుకొని ప్రభుత్వాన్ని నడిపించేవారు. ఈ రెండు పార్టీలు వేర్వేరు విధానాలు, ఆలోచనలను పాటిస్తాయి.

రిపబ్లికన్ పార్టీ 1854లో ఏర్పడింది. సాధారణంగా ఈ పార్టీ కన్సర్వేటివ్ విధానాలను అనుసరిస్తుంది. ప్రభుత్వ నియంత్రణ తగ్గాలని, వ్యక్తిగత స్వేచ్ఛలపై ఎక్కువ దృష్టి పెట్టాలని భావిస్తుంది. వ్యాపారాలు అభివృద్ధి చెందాలని, మార్కెట్ స్వేచ్ఛగా ఉండాలని కోరుకుంటుంది. డొనాల్డ్ ట్రంప్ ఈ పార్టీ ప్రముఖ నాయకుల్లో ఒకరు. ఆయన 2017లో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ట్రంప్ రాజకీయాల్లో కొత్త శైలిని తీసుకువచ్చి, "అమెరికా ఫస్ట్" అనే పౌరసత్వ దృష్టాంతం ప్రకటించి ప్రజల మద్దతును పొందారు. ఆయన ఆర్థిక విధానాల్లో పెద్ద మార్పులు చేయడం వల్ల కొన్ని పరిశ్రమలు, ఉద్యోగాలు అభివృద్ధి చెందాయి. కానీ ఆయన శైలీ, కొన్ని నిర్ణయాలు వివాదాలకు దారితీశాయి. మళ్ళీ రెండవసారి 2025 లో కూడా ప్రజా మద్దతుతో రెండవసారి అధికారంలోకి వచ్చారు.

డెమోక్రాటిక్ పార్టీ అమెరికాలో చాలా పాత పార్టీ. ఇది 1828లో స్థాపించబడింది. ఈ పార్టీ లిబరల్ విధానాలను పాటిస్తూ, సామాజిక న్యాయం, ఆరోగ్య సంరక్షణ, విద్య, సమానత్వం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటుంది. జో బైడెన్ డెమోక్రాటిక్ పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు. 2020లో ఆయన ట్రంప్ ను ఓడించి అధ్యక్ష పదవి చేపట్టారు. బైడెన్ ప్రజల సంక్షేమం, సమాజంలో సమానత్వానికి ముఖ్యమైన ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆయన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్. ఆమె అమెరికాలో మొదటి స్త్రీ, ఆఫ్రో-అమెరికన్ మరియు భారతీయ మూలాల కలిగిన వ్యక్తిగా ఈ పదవిని పొందారు. ఆమె మహిళా హక్కులు, జాతి సమానత్వం, న్యాయ పరిరక్షణకు కృషి చేస్తున్నారు.

ట్రంప్, బైడెన్, కమలా హారిస్ అనే నాయకులు తమ రాజకీయ ప్రయాణంలో తమ పార్టీ ఉద్దేశాలను ప్రజలకు తెలియజేసి, దాన్ని అమలు చేయడానికి శ్రమిస్తున్నారు. ట్రంప్ ప్రజల హక్కులను కాపాడేందుకు కొత్త విధానాలు తెచ్చారు కానీ కొన్ని సందర్భాల్లో ఆయన వ్యాఖ్యలు, చర్యలు వివాదాలకు దారితేశాయి. బైడెన్ మాత్రం సహనంతో, ప్రజాస్వామ్య విలువల పట్ల నిబద్ధతతో దేశాన్ని ముందుకు నడిపేందుకు ప్రయత్నిస్తున్నారు. కమలా హారిస్ సామాజిక సమానత్వం కోసం పోరాటం చేస్తూ, ప్రజలకు స్ఫూర్తి అందిస్తున్నారు.

ఈ విధంగా, రిపబ్లికన్ మరియు డెమోక్రాటిక్ పార్టీల చరిత్ర, వారి ప్రధాన నాయకుల పరిచయం, వారి రాజకీయ విధానాలు అమెరికా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. కానీ 2025లో, టెక్నాలజీ దిగ్గజుడు ఎలన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించి అమెరికా రాజకీయాల్లో పెద్ద మార్పు తెచ్చారు. ఆయన 'అమెరికా పార్టీ' అని ఈ కొత్త పార్టీ పేరు పెట్టారు.

ఎలన్ మస్క్ మొదట డొనాల్డ్ ట్రంప్ తో బాగా స్నేహం చేసారు. అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ గెలవడానికి మస్క్ పెద్ద మద్దతు ఇచ్చారు. ఆ తర్వాత ట్రంప్ గెలిచాక మస్క్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఖర్చులను తగ్గించే పనుల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. కానీ కొంతకాలం తర్వాత ఈ స్నేహం కాస్త పాడైంది. ట్రంప్ తో మస్క్ అనేక విషయాల్లో విభేదించారు. ఎలక్ట్రిక్ వాహనాల మాండేట్‌ను ఈ చట్టం తొలగించడం. ఈ మాండేట్ ఉండటం వల్ల మస్క్ టెస్లా కంపెనీకి మంచి లాభం ఉండేది. ట్రంప్ ఈ మాండేట్ రద్దు చేయటంపై మస్క్ అసహనం చూపారు. మరొక విషయం నాసాకి మస్క్ స్నేహితుడిని నియమించాల్సి వుండగా, ట్రంప్ ఆ నియామకాన్ని రద్దు చేశారు. ఇది కూడా మస్క్ %-% ట్రంప్ మధ్య విభేదానికి కారణమైంది.

ఈ కారణాల వల్ల, ఎలన్ మస్క్ తన స్వంత రాజకీయ పార్టీ స్థాపించే నిర్ణయం తీసుకున్నారు. ఆయన అమెరికా రాజకీయాల్లో మూడు ప్రధాన అంశాలపై దృష్టి పెట్టుతున్నారు. అవి అవినీతి నిరోధన, ప్రభుత్వ పారదర్శకత, ప్రజలకు సమాన అవకాశాలు ఇవ్వడం. మొదట హౌస్ ఆఫ్ రెప్రెజెంటేటివ్స్, సెనెట్ ఎన్నికలపై దృష్టి పెట్టి, తర్వాత అధ్యక్ష ఎన్నికల పైన చర్చ చేస్తారని మస్క్ చెప్పారు.

అమెరికాలో రాజకీయ వ్యవస్థలో ఎక్కువ కాలం రెండు పెద్ద పార్టీలే ప్రభావవంతంగా ఉన్నాయి. కానీ ప్రజల్లో ఈ రెండు పార్టీలపై అసంతృప్తి పెరిగిపోతోంది. రాజకీయ నాయకులు ఎక్కువగా తమ వర్గాల ప్రయోజనాలు చూసి, సాధారణ ప్రజల సమస్యలను పట్టించుకోలేకపోతున్నారు. అందువల్ల ప్రజల్లో కొత్త రాజకీయ దిశకు, మార్పుకు ఆకాంక్ష ఉంటుంది.

ఇక్కడ ఎలన్ మస్క్ పార్టీ స్థాపన ఒక నూతన ఆశగా మారింది. ఆయన రాజకీయాలకు కొత్త ఆశ అన్న భావం కూడా వ్యక్తమవుతూ ఉంది. టెక్నాలజీ రంగంలో ప్రపంచంలోనే ప్రముఖులలో ఒకరుగా, భారీ వనరులు, మేధోశక్తి ఉన్న ఆయన రాజకీయాల్లోకి రావడం వల్ల ప్రజలు కొత్త అవకాశాలను ఆశిస్తున్నారు.

ఎలన్ మస్క్ తన పార్టీ ద్వారా అవినీతి నిర్మూలనకు దోహదపడతానని చెప్పారు. అవినీతి అంటే ప్రభుత్వ అధికారులను లేదా ఇతరులను అన్యాయ ప్రయోజనాల కోసం లంచం ఇవ్వడం, అవినీతిపరమైన మార్గాలతో ప్రజలకు హాని చేకూర్చడం. ఇది సమాజ అభివృద్ధికి అడ్డుకట్ట. అందువల్ల అవినీతి తగ్గించడం ఒక అత్యవసర పని. మస్క్ పార్టీ అవినీతి నిర్మూలనకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనుంది. ప్రభుత్వ విధానాలు, సేవలు అన్నీ డిజిటల్ మాధ్యమాల ద్వారా పారదర్శకంగా ఉండేలా చేయాలని యోచిస్తున్నారు. పథకాలు, నిధుల పంపిణీ, ప్రభుత్వ నియామకాలు అందరికీ స్పష్టంగా కనిపించేలా ఉండాలి.

ఇంకా ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడం పార్టీ లక్ష్యం. అమెరికాలో పలు వర్గాలు, సమాజంలోని కొన్ని భాగాలు చరిత్రలో వంచనలకు గురవుతూ వచ్చాయి. మస్క్ పార్టీ ఈ అసమానతలను తొలగించి, ప్రతీ ఒక్కరికి సమాన హక్కులు, అవకాశాలు రావాలనుకుంటుంది. పార్టీ నాయకత్వంలో యువత, స్త్రీ శక్తి, ప్రతిభావంతుల పాత్ర పెంచేందుకు కూడా మస్క్ ప్రోత్సహించబోతున్నానని కూడా స్పష్టం చేసారు. ఇవన్ని నిజమైతే , రాజకీయ వ్యవస్థలో కొత్త ఉత్సాహం, కొత్త ఆలోచనలు ప్రవేశిస్తాయి.

మస్క్ ముందుగా హౌస్ ఆఫ్ రెప్రెజెంటేటివ్స్ మరియు సెనెట్ ఎన్నికలపై దృష్టి పెట్టి, అక్కడ మంచి ప్రగతి సాధించాలని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గ స్థాయిలో మంచి ఫలితాలు సాధించి, తర్వాత మరింత పెరుగుదల సాధిస్తారని ఆయన అంచనా. ఈ పార్టీకి రాజకీయంగా సవాళ్లు చాలా ఉంటాయి. ఎక్కువ మంది అమెరికన్లు ఇప్పటికీ రెండు పెద్ద పార్టీలే సురక్షితమైన ఎంపికలు అని భావిస్తారు. కాబట్టి మూడవ పార్టీకి మంచి మద్దతు రావడానికి పెద్ద కష్టం.

అలాగే, ట్రంప్ వంటి ప్రముఖ రాజకీయ నాయకుడు ఇంకా చాలా ప్రభావవంతుడిగా ఉండడం వల్ల మస్క్ కు ప్రత్యర్థులు ఎదురవుతారు. రాజకీయ పోటీలో అనుభవం కూడా ఒక కీలక అంశం. కానీ మస్క్ దానికి భయపడటం లేదు. ఆయన తమ సామర్థ్యాలతో, ప్రజల నమ్మకంతో ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇది అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది, ప్రజల సంక్షేమానికి దోహదపడుతుంది.

ఇప్పుడు అమెరికాలో మూడో పార్టీకి అవకాశాలున్నాయని చాలా రాజకీయ నిపుణులు అంటున్నారు. ఎందుకంటే, ప్రస్తుతం ఉన్న రెండు పార్టీల మధ్య అనేక సమస్యలు, అవినీతి, ప్రజల అసంతృప్తి ఉంది. కొత్త పార్టీ వల్ల ఈ సమస్యలు కొంతమేర తగ్గవచ్చు.

అయితే, రాజకీయ రంగంలో మొదటిసారి అడుగుపెడుతున్న మస్క్ కు సవాళ్లు ఉంటాయి. ట్రంప్ వంటి బలమైన నేత, పార్టీ మద్దతు, అనుభవం లేకపోవడం మొదలయిన సమస్యలు ఎదురవుతాయి. కానీ మస్క్ కి టెక్నాలజీ రంగంలో ఉన్న అనుభవం, తన బ్రాండ్ పేరు, భారీ ధనశక్తి వలన ఆయనకు ప్రజలను ఆకర్షించే శక్తి ఉంది.

అమెరికా రాజకీయాల్లో ఇప్పుడు కొత్త దశ మొదలవుతోంది. రెండు ప్రధాన పార్టీలు, రిపబ్లికన్ మరియు డెమోక్రాటిక్ పార్టీలు సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్నప్పటికీ, ప్రజల అంచనాలు, అవసరాలు మారిపోతున్నాయి. ప్రజలకు మరింత పారదర్శకత, సమర్థవంతమైన పాలన, అవినీతిలేని వ్యవస్థ కోరుకునే మనస్తత్వం పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఎలన్ మస్క్ స్థాపించిన 'అమెరికా పార్టీ' ఒక కొత్త ఆశగా నిలుస్తోంది. ఇది రాజకీయ రంగంలో నూతన ఆలోచనలు, ప్రజాస్వామ్య విలువలను మరింత బలపర్చే అవకాశాన్ని ఇస్తుంది. భవిష్యత్తులో ఈ పార్టీ ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో, అమెరికా రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. అందువల్ల, అమెరికన్ రాజకీయ వ్యవస్థ మరింత ఆరోగ్యవంతంగా, ప్రజల సంక్షేమానికి సేవ చేయగల రూపంలో అభివృద్ధి చెందుతుందని ఆశించవచ్చు.



## "మరాఠీ"కి అంటుకున్న "హిందీ" భాష మచ్చ

■ అనేక జాతులు, కులాలు, మతాలు, సాంప్రదాయాలు అనేక భాషల మమేకమే భారత్ ■ ఒకే దేశం.. ఒకే కార్డు.. ఒకే నేషన్.. ఒకే పార్టీ... ఒకే పవర్... ఒకే భాష.. ■ హిందీ భాషను రాష్ట్రాల్లో ప్రతిక్షేపించాలనే యోచనలో కేంద్రం ■ శ్వత అధికారం కోసం రాష్ట్రాల ప్రభుత్వాలను ధ్వంసం చేసే పని ■ హిందీపై యుద్ధానికి పరోక్షంగా సన్నద్ధం చేస్తున్న కమల్ హాసన్

పట్ట. హరి ప్రసాద్
8790843009

భాషా యుద్ధం... హిందీపై పోరాటం ముదురుతున్నది అనేది వాస్తవ రూపం కనబడుతోంది. ఇటీవల తమిళనాడులో జరిగిన త్రీభాషా ఫైట్, కర్ణాటకలో కన్నడ భాషపై కమలహాసన్ వ్యాఖ్యలు దుమారం రేగినయి. వీటన్నింటికీ హిందీ భాషపై యుద్ధం చేయాలనే ఆలోచనకు దగ్గర చేసే ప్రయత్నమే. అందులో భాగంగా కొన్ని రాష్ట్రాలు సమాయత్తమవుతున్నాయి. ఒకే దేశం.. ఒకే కార్డు.. ఒకే నేషన్.. ఒకే పార్టీ... ఒకే పవర్... ఒకే భాష.. వీటి కోసం హిందీ భాషను మార్గంగా ఎంచుకొని అయా రాష్ట్రాల్లో ప్రతిక్షేపించాలనే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది.

త్రీభాష సిద్ధాంతం కోసం.. పరోక్షంగా చెప్పాలంటే.. శాశ్వత అధికారం కోసం రాష్ట్రాల ప్రభుత్వాలను ధ్వంసం చేసే పనిలో పడింది ఎన్డిఏ ప్రభుత్వం. మొత్తం దేశాన్ని, అధికారాన్ని అధీనంలోకి తీసుకునేలా ప్రణాళికలను రచిస్తోంది. దీనికి ఒకపక్క ఆర్ఎస్ఎస్... మరోపక్క సమానత్వమనే పేరుతో సర్వనాశనం చేసే దుర్ఘటన చూస్తున్నాం. అన్ని భాషలతో పాటు హిందీకి సమాన ప్రాధాన్యత ఇవ్వాలనేది బిజెపి వాదన. ఇక్కడ అనేక జాతులు, కులాలు, మతాలు, సాంప్రదాయాలతో పాటు అనేక భాషల మమేకమే భారత్ అని గుర్తు చేస్తోంది. రాష్ట్రాల్లో ఐక్యతను విడగొట్టి అధికారం కోసం బిజెపి ఎన్నో ప్రయత్నాలు చేసింది. దాన్ని వాస్తవంగా మనం చూశాం. తమిళనాడులో అన్నడిఎంకెతో పొత్తుపెట్టి రాష్ట్రంలోకి ప్రవేశించి అన్నాడీఎంకేలో పన్నీరు సెల్వం, పలనిస్వామి, శశికళ, దీప్తి వర్గాలు అంటూ ఏ విధంగా విభజించింద్రో చూసినం. ఇదంతా మోడీ పీఎంగా ఉన్నప్పుడే జరిగింది. శశికళను జైలు జీవితానికి దగ్గర చేసి.. మళ్లీ విడిపించి బలమైన పొత్తుకు నిదర్శనం కావడం, రాజకీయంగా బలపడేందుకు చేసిన కుట్రలో భాగమే. అలాంటి పొత్తుతోనే తమిళనాడులో హిందీకి మార్గం సుగమం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కర్ణాటకలో కూడా సంకీర్ణ ప్రభుత్వంలో ఉంటూ చివరికి జెడియు పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి... బిజెపి ఏవిధంగా అధికారాన్ని సొంతం చేసుకుందో చూసినం. అయితే కర్ణాటకలో బీజేపీ బలమైన ప్రతిపక్షంగా ఉంది. ఇంకా హిందీ విషయంలో నిర్ణయానికి రాలేదు. ఎప్పటికైనా హిందీ ఫైట్స్ చేయాల్సిన సమయం వస్తుందని కన్నడ భాష మీద కమల్ చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. హిందీపై యుద్ధానికి సన్నద్ధం చేస్తున్నట్లు పరోక్షంగా కమల్ హాసన్ తెలియజేసింద్రు.

ఇక భాష ప్రాతినిధ్యంలో మరాఠీ (మహారాష్ట్ర)లో కూడా బిజెపి చేసిన విభజన ప్రక్రియ ఫలించింది. కొద్ది కాలంగా అత్యంత బలంగా ఉన్న శివసేనతో ఎన్నోసార్లు బిజెపి అధికారంలో కొనసాగింది. బాల్ థాకరే మరణం తర్వాత పరిణామాలు మారడంతో.. ఉద్ధవ్ ఠాక్రే విషయంలో కొంత దూరాన్ని పాటించింది బిజెపి. ఉద్ధవ్ టక్రే సెక్యులర్ కు ప్రాధాన్యత ఇస్తూ మహావికాస్ అఘాడీలో చేరారు. దాంతో అధికారం చేపట్టిన ఉద్ధవ్ ఠాక్రే.. హిందూ వ్యతిరేకి అంటూ విస్తృత ప్రచారాన్ని రేకెత్తించారు. శివసేనను రెండు వర్గాలుగా విభజించి.. ఒక శివసేన ఏక్ నాథ్ షిండే ద్వారా పొత్తుపెట్టి పార్టీని బలోపేతం చేసింద్రు. చివరకు ఫడ్నవిస్ సీఎం చేసి అధికారాన్ని చేజిక్కించుకొన్నారు. ఇదే మహారాష్ట్రలో ఎన్సీపీ పార్టీని కూడా అదే విభజన సిద్ధాంతంతో శరత్ పవర్ ఎన్‌సిపి , అజిత్ పవర్ ఎన్‌సిపి గా విడిపోవడం చూసినం. మరాఠీలకు హిందీ రుద్దడంపై బీజేపీ పెద్దలు బలంగా దృష్టి పెట్టింద్రు. ఇలా రాష్ట్రాల్లో తమకు బలం చేకూరగానే ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు బిజెపి ముందుకు వస్తోంది.

తాజాగా మహారాష్ట్ర లో కూడా భాషకు సంబంధించి మరాఠీ అంశం తెరపైకి వచ్చింది. థాకరే సోదరులు 20 ఏళ్ళ తర్వాత ఒకే వేదికపై కలవడం రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ పరిణామాలు ఏర్పడ్డాయి. శివసేన చీఫ్ బాలథాకరే అన్న కుమారుడు రాజ్ థాకరే చాలా కాలం శివసేనలో ఉన్నారు. బాల్ థాకరే తన రాజకీయ వారసత్వాన్ని కుమారుడైన ఉద్ధవ్ థాకరేకి ఇచ్చేసరికి శివసేన నుంచి బయటికి వెళ్ళి మహారాష్ట్ర నవ నిర్మాణ సేన అనే కొత్త పార్టీని పెట్టారు. అయితే చాలాకాలంగా శివసేనను బ్రతికించాలని ఉద్ధవ్ థాక్రే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉద్ధవ్ థాకరేకి జనాకర్షణ శక్తి, వాగ్ధాటి లేకపోవడంతో శివసేన (యు) ఇమేజ్ బాగా తగ్గిపోయింది. రాజ్ ఠాక్రేతో చేతులు కలిపి శివసేనకు పూర్వ వైభవం తీసుకుని రావాలని ఉద్ధవ్ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు.

శివసేన విభజనకు కారణం ఏంటి..? ఎందుకు అలా జరిగింది అనేది ప్రజల్లోకి వెళ్లాలంటే ఏదో ఒక సమస్య గట్టిగా ఉండాలి. దానికి కారణమైన బిజెపిని వాస్తవంగా చూపించాలి. అందుకే బిజెపి త్రీ భాషా సిద్ధాంతంపై సన్నద్ధం జేసింద్రు. హిందీని వ్యతిరేకించేందుకు పెట్టిన ఆవాజ్ మరాఠీచా ర్యాలీలో ఇద్దరూ థాక్రేలు ఐక్యమైంద్రు. బలవంతంగా హిందీ రుద్దితే సహించబోమని థాకరే సోద రులు ఎన్‌డిఏ సర్కార్ పై ఫైర్ అయ్యింద్రు. రాజాథాకరే ప్రసంగం చాలా ఘాటుగానే ఉంది. ఒకప్పుడు బాల్ థాకరేని గుర్తు చేసిందని శివసేన కార్యకర్తల ప్రశంసలు ఇచ్చింద్రు. తామిద్దరం కలిశామని, మున్సిపల్, అసెంబ్లీల్లో విజయాన్ని సాధిస్తామని ఉద్ధవ్ ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో శివసేన మళ్లీ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగి, పూర్వ వైభవం వస్తుందని ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. శివసేన సాయంతో అనేక ఏండ్లు అధికారంలో ఉండి మహారాష్ట్రకు బిజెపి చేసింది ఏమీ లేదని ఆగ్రహించారు. ఒకే దేశం- ఒకే అధికారం- ఒకే భాషతో మహారాష్ట్రలో అడుగు పెట్టనీయమని అన్నారు. హిందీ రుద్దడంపై మతలబు ఏంటి అని నిలదీశారు. మహారాష్ట్రలో ఇతర భాష వ్యక్తులు ఉన్నా మరాఠీ మాట్లాడాలని ఏనాడూ వాళ్లపై ఒత్తిడి తీసుకురాలేదు. కానీ బిజెపి హిందీ భాషను కచ్చితం చేయాలని ఒత్తిడి తీసుకురావడం ఏ మాత్రం మంచి పరిణామం కాదు. దీన్ని అడ్డుకోవాల్సిందే అని తాత్రేయ సోదరులు పిలుపునిచ్చింద్రు.

మోడీ సర్కార్ చేస్తున్న హిందీ భాషా విధానం వెనక్కి తీసుకోవడమే మంచిదని నిపుణుల సూచన. రాష్ట్రాల్లో హిందీ ప్రాబల్యం పెరిగితే ఆయా ప్రాంత భాషలకు నష్టం వాటిల్లుతుందని భాషా శాస్త్రవేత్తల మాట. ఇప్పటికైనా ఏకబిప్రాయ ప్రతిక్షేపనను అడ్డుకోవాలి. దీనికోసం మిగతా భాషా ప్రయుక్త రాష్ట్రాలు కూడా సమాయత్తం కావాలి. పక్క రాష్ట్రాల్లోనే జరుగుతున్న ఈ భాషా విధానంపై ఎవరో చెప్పినంత వరకు చూడకుండా ముందుగానే గ్రహించి అడ్డుకోవడమే పరిష్కారం.

## ఉద్యోగ అనుబంధ ప్రోత్సాహక పథకం

భారతదేశ ఆర్థిక ప్రయాణం వేగంగా విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత పెరుగుతున్నది, ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్నవీ నిశ్చయమే. కానీ ఈ అభివృద్ధి కథనాన్ని నిలబెట్టే ఒక ప్రధాన ప్రశ్న ఇంకా ఎదురుగానే ఉంది. దేశంలో ఉద్యోగాలు ఎక్కడ? మరియు అవి ఎంత స్థిరమైనవి? కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన "ఉద్యోగ అనుబంధ ప్రోత్సాహక పథకం" ఈ ప్రశ్నకు సమాధానంగా కొత్త మార్గాన్ని సూచిస్తుంది. జూలై 1, 2025న కేంద్ర కేబినెట్ ఆమోదించిన ఈ పథకం, ఆగస్టు 1, 2025 నుంచి ప్రారంభమవుతుంది. ఈ పథకం ప్రధానంగా రెండు సంవత్సరాల్లోగా 3.5 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మొత్తం ఖర్చు రూ. 99,446 కోట్లు. గతంలో ఉన్న ఉపాధి పథకాల వలె కేవలం జీతాల సహాయానికి మాత్రమే కాకుండా, దీని గమ్యం దీర్ఘకాలిక ఉపాధిని కల్పించడం, ఉద్యోగాల అధికారీకరణను ప్రోత్సహించడం, ఉద్యోగులతో పాటు సంస్థలకూ ప్రత్యక్ష ప్రయోజనాలు కల్పించడం. ఉద్యోగాల కల్పన మాత్రమే కాదు, ఈపీఎఫ్ఓ సంస్థలతో అనుసంధానించడంవల్ల ఈ ఉద్యోగాలకు సామాజిక భద్రతా పదును కూడా ఏర్పడుతుంది. ఈ పథకం రెండు భాగాలుగా నిర్మితమైంది. మొదటిది "భాగం ఎ" ౨ మొట్టమొదటి ఉద్యోగాన్ని సంపాదించే యువతకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తుంది. నెలకు ఒక లక్ష రూపాయల లోపు జీతం పొందే వారు అర్హులు. ఆరు నెలల నిరంతర సేవ చేసిన తర్వాత ఒక నెల ఈపీఎఫ్ జీతానికి సమానంగా (గరిష్టంగా రూ. 15,000) ప్రోత్సాహకంగా డబ్బు వారి ఖాతాలోకి వస్తుంది. ఏడాది పూర్తి చేసాక మరో విడత డబ్బు అందుతుంది. అయితే అది ఆర్థిక విజ్ఞాన శిక్షణ పూర్తి చేసిన తరువాత మాత్రమే. ప్రోత్సాహకం నేరుగా వ్యక్తుల పాన్ ఆధారిత ఖాతాలోకి డీబీటీ ద్వారా జమ అవుతుంది. ఈ విధంగా, పొదుపు అలవాటు, ఆర్థిక స్థిరత్వం రెండింటినీ పెంపొందించే యత్నం ఇది.

"భాగం బి" ద్వారా సంస్థలకు ప్రోత్సాహక భత్యం అందుతుంది. 50 మందికి లోపు సిబ్బంది ఉన్న సంస్థలు కనీసం ఇద్దరిని, 50 మందికి మించిన సంస్థలు కనీసం ఐదుగురిని కొత్తగా నియమించాలి.

ఈ నియామకాలు స్థిరంగా కనీసం ఆరు నెలలపాటు కొనసాగాలి. వారి జీత స్థాయిని బట్టి నెలకు సంస్థలు ఈ క్రింద పేర్కొన్న విధంగా ప్రోత్సాహాన్ని పొందగలవు జీతం రూ. 10,000 లోపు అయితే రూ. 1,000బీ జీతం రూ. 10,000 నుంచి 20,000 మధ్య అయితే రూ. 2,000బీ జీతం రూ. 20,000 నుంచి 1 లక్ష రూపాయల వరకు అయితే రూ. 3,000. ఈ సహాయం సాధారణంగా రెండు సంవత్సరాలపాటు అందుతుంది. కానీ తయారీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యంతో ఇది మూడవ, నాలుగవ సంవత్సరాల వరకు పొడిగించబడుతుంది. తయారీ రంగానికి ఈ ప్రత్యేక దృష్టి అనేది ఊహాజనిత నిర్ణయం కాదు.

ఇది భారతదేశ ఆర్థిక స్వావలంబనకు కీలకంగా భావించే రంగం. దీని ద్వారా స్థిర ఉద్యోగాలు, నైపుణ్యాల పెరుగుదల, ఉత్పాదకత మెరుగవుతాయి. అందుకే నాలుగు సంవత్సరాల ప్రోత్సాహం ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు సరైన విధానం. ఈ పథకం ద్వారా తయారీ రంగం ద్వారా సుమారు 2.6 కోట్ల ఉద్యోగాలు, అలాగే 1.92 కోట్ల మొట్టమొదటి ఉద్యోగులకూ ప్రత్యక్ష ప్రయోజనం అందే అవకాశం ఉంది. మొత్తం 3.5 కోట్ల ఉద్యోగాల లక్ష్యం అందుబాటులో ఉందనిపించడంలో ఆశాభావం ఉంది.

ఇప్పటి వరకు అమలైన పథకాలతో పోలిస్తే, ఈ పథకం వేరియే. ఉదాహరణకు, కరోనా సమయంలో అమలులో ఉన్న "ఆత్మనిర్భర్ భారత్ రోజ్గార్ యోజన" తాత్కాలిక సహాయం మాత్రమే.

ఈ పథకం మాత్రం సంక్షేమాన్ని దాటి దీర్ఘకాలిక భద్రతను లక్ష్యంగా పెట్టుకున్నది. ఆర్థిక విజ్ఞానం, డీబీటీ ఆధారిత పారదర్శక వ్యవస్థ, తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలు దీన్ని కొత్త తరహాలో నిలబెడుతున్నాయి. అయితే, ఈ పథకాన్ని విజయవంతం చేయాలంటే అమలు కీలకం. సంస్థలు నిజంగా కొత్త ఉద్యోగులను నియమించగలవా? ఉద్యోగులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుంటారా? కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో పర్యవేక్షణ, గణాంకాల సేకరణ, మూల్యాంకన విధానాలు సమర్థవంతంగా అమలవుతాయా? ముఖ్యంగా చిన్న పట్టణాల్లో తక్కువ సాంకేతిక వనరులు ఉన్న చోట్లనైనా డీబీటీ ఆలస్యాలు లేకుండా అమలు చేయగలమా అన్నదే అసలైన పరీక్ష. ప్రభుత్వం ఒక శక్తివంతమైన ఐటీ మౌలిక వ్యవస్థను, జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమాలను, సేవా మద్దతు కేంద్రాలను, పబ్లిక్ డాష్‌బోర్డులను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక విజ్ఞాన శిక్షణను అందుబాటులో ఉండే భాషలలో అందించకపోతే అది అవరోధంగా మారే ప్రమాదమూ ఉంది. పథకం భారత యువత ముఖ్యంగా కొత్తగా ఉద్యోగం ప్రారంభించే వారికి ఒక నూతన మార్గాన్ని తెరుస్తోంది. ఉపాధి అనేది కేవలం జీవనాధారం కాదు. అది గౌరవానికీ భద్రతకూ మార్గం. సంక్షేమం గణాంకాల్లో మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో పరిమళించాలన్న లక్ష్యాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, భారతదేశంలో ఉద్యోగాల రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని తెరిచే అవకాశం ఉంది. ఈ విధంగా చూడగా, ఇది కేవలం ప్రణాళిక కాదని, గమనించదగిన మార్పులకు బాట చూపే చర్యగా భావించాలి.

జనక మోహన రావు దుంగ
8247045230

## ఏబీఎస్ఎల్ రూ.700కోట్లు ఫండ్ ఫస్ట్ క్లోజ్

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ తన ప్రైవేట్ ఆపర్చునిటీస్ ఫండ్ %-% సిరీస్ %××% యొక్క మొదటి క్లోజ్‌ను ప్రకటించింది. ఈ ఫండ్ తొలి దశలో రూ. 700 కోట్ల నిబద్ధతను పొందగా, మరో రూ. 1,250 కోట్ల గ్రీన్ షూ ఆప్షన్‌తో మొత్తం లక్ష్యం రూ. 2,500 కోట్లు. ఇది క్యాటగిరీ %××% ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఏఐఎఫ్)గా, క్లోజ్-ఇన్వెస్ట్‌మెంట్‌లను కలిగి ఉంది.
ఈ ఫండ్‌ను అమిత్ కస్సల్ నేతృత్వంలోని ఆల్టర్నేట్ ఇన్వెస్ట్‌మెంట్ ఫిక్స్డ్ ఇన్‌కమ్ విభాగం నిర్వహిస్తోంది. ఇది క్రెడిట్ అవకాశాలను లక్ష్యంగా చేసుకుంటూ, తయారీ, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల వంటి అసెట్ హెవీ రంగాల్లో మధ్యస్థాయి నుంచి పెద్ద కంపెనీలకు బెస్పోక్ క్యాపిటల్ సొల్యూషన్స్‌ను అందించేందుకు సిద్ధంగా ఉంది. మిడ్ టీన్ ఐఆర్ఆర్ (అంతర్గత రాబడి రేటు) లక్ష్యంతో 10–12 పెట్టుబడుల డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోను నిర్మించేందుకు ప్రణాళిక వేసింది.
ఈ ఫండ్ ఇప్పటికే కెమికల్స్, ఆటోమొబైల్, ఫైనాన్షియల్స్ రంగాల్లో నిబద్ధ పెట్టుబడులను ప్రారంభించింది. ఎంపిక చేసిన డీల్స్ బలమైన స్పాన్సర్ గ్రూపుల మద్దతుతో, సురక్షితమైన కొలేటరల్, క్యాష్ ఫ్లోతో కూడినవిగా ఉండటం గమనార్హం. ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ తాత్కాలిక 4సి (క్యారెక్టర్, కెపాసిటీ, కొలేటరల్, క్యాష్‌ఫ్లో) తత్వంపై ఆధారపడి ఉంటుంది.
ఏ. బాలసుబ్రమణియన్ (ఎండీ %ఽ% సీఈఓ) ప్రకారం, ఈ విజయవంతమైన ఫస్ట్ క్లోజ్ ప్రైవేట్ క్రెడిట్ మార్కెట్‌లో అబ్‌స్లామ్ పై పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రతీక. సంస్థాగత పెట్టుబడిదారులు, హెచ్ఎన్ఐలు, కుటుంబ కార్యాలయాలు వంటి విస్తృత పెట్టుబడిదారుల ఆధారంగా మంచి స్పందన వచ్చిందని తెలిపారు. మార్కెట్ అనిశ్చితిలో సమర్థవంతంగా నావిగేట్ చేస్తూ, దీర్ఘకాలిక విలువను సమర్థంగా అందించగలిగే స్థాయిలో సంస్థ నిలబడిందన్నారు.

## ముహూర్తాలు, తీర్థయాత్రలతో బస్సు ప్రయాణాల వృద్ధి

జూన్ 2025లో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ఇంటర్‌సిటీ బస్సు బుకింగ్‌లు 35% పెరిగాయి. ఇది ముఖ్యంగా జూన్ 2%-%9 మధ్య ఉన్న శుభ ముహూర్తాలు, వివాహ వేడుకలు, తీర్థయాత్రల డిమాండ్ కారణంగా సంభవించింది. రెడ్‌బస్ డేటా ప్రకారం, ఇది గత సంవత్సరం 19% పెరుగుదలతో పోలిస్తే చాలా ఎక్కువ. కాకినాడ, రాజమండ్రి, కొత్తగూడెం వంటి మెట్రోయేతర నగరాల నుండి ప్రయాణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. డిజిటల్ చెల్లింపు వినియోగం, ప్రత్యేకించి చిన్న పట్టణాల్లో పెరగడం, ఈ మార్పుకు తోడ్పడింది.
హైదరాబాద్–బెంగళూరు, తిరుపతి–బెంగళూరు, విశాఖపట్నం–హైదరాబాద్ వంటి మార్గాల్లో బుకింగ్‌లు అధికంగా నమోదయ్యాయి. టాప్ బోర్డింగ్ పాయింట్లు హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్, కూకట్‌పల్లి, మియాపూర్ వంటి ప్రాంతాలు కాగా, మొత్తం బుకింగ్‌లలో 78% ప్రైవేట్ బస్సులలో, 61% బుకింగ్‌లు ఏసీ బస్సుల కోసం జరగడం ప్రయాణ సౌకర్యం మీద దృష్టిని తెలియజేస్తుంది. మహిళా ప్రయాణికుల వాటా 36% కాగా, యువత డొమినేట్ చేస్తూ, ఇంటర్‌సిటీ ప్రయాణాల్లో స్థిరమైన మార్పును సూచిస్తోంది.

## డిఫెండర్ ఆక్టా బ్లాక్: శక్తి, స్టైల్, లగ్జరీ కలయిక



డిఫెండర్ ఆక్టా బ్లాక్ ఎ డిఫెండర్ కుటుంబంలో అత్యంత శక్తివంతమైన, అత్యంత స్టైలిష్ మరియు లగ్జరీ వెర్షన్. ఇది నార్విక్ బ్లాక్‌తో పూర్తి బ్లాక్ అవతారంలో వస్తోంది. ముందస్తుగా గ్లోస్ లేదా శాటిన్ బ్లాక్‌లో ముగింపు పొందిన 30 ఎక్స్‌టీరియర్ అంశాలతో పాటు, కస్టమర్ ఎంపికలతో వ్యక్తిగతీకరించగల వీల్, పెయింట్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఇంటీరియర్‌లో ఎబోనీ సెమీ-అనిలిన్ లెదర్ మరియు క్వాడ్రాట్ెఅప్హోల్స్టరీ తో టఫ్ లగ్జరీని కొత్త స్థాయికి తీసుకెళ్లింది. శరీరంలోని అన్ని భాగాలు శాటిన్ బ్లాక్ లేదా గ్లోస్ బ్లాక్ ఫినిషింగ్‌తో రూపొందించబడ్డాయి. 20 లేదా 22 అంగుళాల వీల్స్, గ్లోస్ బ్లాక్ ఎగ్జాస్ట్, డార్క్ గ్రిల్అన్నీ కలిసి దానికి ఒక రహస్యమైన మరియు ప్రీమియం ఆకర్షణను ఇస్తాయి.
డిఫెండర్ ఆక్టా బ్లాక్ 635 పిఎస్ పవర్ కలిగిన 4.4 లీటర్ ట్విన్ టర్బో వి8 మైల్డ్ హైబ్రిడ్ ఇంజన్, 6 డి డైనమిక్స్ సస్పెన్షన్, ఆక్టా మోడ్, బాస్ సీటింగ్ టెక్నాలజీ వంటి అత్యాధునిక ఫీచర్లతో వస్తుంది. 700వా మెరిడియన్ సౌండ్ సిస్టమ్‌తో అనుభవాన్ని మరింత భిన్నంగా చేస్తుంది. సరికొత్త హెడ్లైట్ల డిజైన్, 13.1 అంగుళాల టచ్‌స్క్రీన్ వంటి లేటెస్ట్ అప్‌డేట్స్‌తో, ఆక్టా బ్లాక్ ఫ్యూచరిస్టిక్ లగ్జరీ ఎస్‌యూవీ గా నిలుస్తోంది. డిఫెండర్ ఒయాసిస్ లైవ్ ’25 గ్లోబల్ టూర్‌కు అధికారిక ఆటోమోటివ్ భాగస్వామిగా డిఫెండర్ ఆక్టా బ్లాక్ తన అంతర్జాతీయ ప్రాముఖ్యతను చాటుతోంది.

## ప్రైమ్ డే 2025: ఫ్యాషన్, బ్యూటీ, స్మార్ట్ డీల్స్

అమెజాన్ ఇండియా జూలై 12%–%14, 2025 వరకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రైమ్ డేని తిరిగి తీసుకువస్తోంది, ఫ్యాషన్ పై 80% వరకు మరియు బ్యూటీ ఉత్పత్తులపై 70% వరకు తగ్గింపును అందిస్తోంది. కస్టమర్లు క్యారట్‌లేన్, టైటాన్ రాగా, జీఏపి, అర్బన్ జంగిల్, సింబల్ ప్రీమియం మరియు మరిన్ని వంటి ప్రముఖ బ్రాండ్‌ల నుండి తాజా స్టైల్స్, ప్రత్యేకమైన ఉపకరణాలు, ట్రెండింగ్ లుక్‌లు మరియు కొత్త ఉత్పత్తి డ్రాప్‌లను షాపింగ్ చేయవచ్చు. ప్రత్యేక ముఖ్యాంశాలలో టెక్–ఎనేబుల్డ్ సఫారీ %ఇ% బోట్ ట్రాకర్ లగేజ్, సీజనల్ పిక్స్‌తో క్యూరేటెడ్ మాన్‌సూన్ స్టోర్ మరియు ప్రైమ్ సభ్యుల కోసం ప్రత్యేకమైన రాత్రి 8 గంటలకు%–%మిడ్‌నైట్ డీల్స్ ఉన్నాయి. మీరు అవసరమైన వస్తువులను రీస్టాక్ చేస్తున్నా లేదా మీ వార్డ్‌రోబ్‌ను పునరుద్ధరిస్తున్నా, స్మార్ట్‌గా షాపింగ్ చేయడానికి ఇది సరైన అవకాశం.
సామ్సోనైట్ యొక్క హార్డ్‌సైడ్ లగేజ్, సింబల్ ప్రీమియం కాటన్ షర్టుల నుండి క్యారట్‌లేన్ యొక్క సొగసైన రత్నపు పెండెంట్ మరియు రెడ్‌కెన్ యొక్క హెయిర్ రెస్క్యూ కండిషనర్ వరకు అగ్ర సిఫార్సులు ఉన్నాయి. అందం ప్రేమికులు మొరాకోనాయిల్, సెరావ్ మరియు ఓజోన్ సిగ్నేచర్ సన్‌స్క్రీన్ నుండి చర్మ మరియు జుట్టు సంరక్షణను అన్వేషించవచ్చు. ప్రైమ్ సభ్యులు అమెజాన్ పే ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ ద్వారా తక్షణ 5% తగ్గింపు, ₹3,000 విలువైన స్వాగత గూడీస్ మరియు అపరిమిత క్యాష్‌బ్యాక్ కూడా పొందుతారు. సభ్యులు కాదా? ₹399 నుండి ప్రారంభమయ్యే సౌకర్యవంతమైన ప్లాన్‌లతో ఈరోజే ప్రైమ్‌లో చేరండి మరియు ఉచిత డెలివరీ, ప్రైమ్ వీడియో, అమెజాన్ మ్యూజిక్, ప్రైమ్ రీడింగ్ మరియు గేమింగ్ ప్రయోజనాలకు యాక్సెస్‌ను అన్‌లాక్ చేయండి.

## ట్రూఫ్లో ₹170 కోట్ల రూర్కీ ప్లాంట్‌ను ప్రారంభిం




హిండ్‌వేర్ ద్వారా ట్రూఫ్లో ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో తన కొత్త అత్యాధునిక తయారీ ప్లాంట్‌ను అధికారికంగా ప్రారంభించింది, దీని ట్రయల్ ప్రొడక్షన్ ఇప్పుడు జరుగుతోంది. ఈ మూడవ ప్లాంట్ ప్రారంభంలో ఉత్పత్తి సామర్థ్యాన్ని సంవత్సరానికి 12,500 టన్నులపెంచే లక్ష్యంతో ₹170 కోట్ల పెట్టుబడితో కూడిన వ్యూహాత్మక ప్లాంట్. సోమానీ ఇంప్రెసా గ్రూప్‌కు చెందిన శ్రీ సందీప్ సోమానీ మరియు శ్రీ శాశ్వత్ సోమానీ ప్రారంభించిన ఈ ప్లాంట్, ఉత్తర మరియు పశ్చిమ భారతదేశంలో ట్రూఫ్లో యొక్క పాదముద్రను పెంచుతుంది, దీని ద్వారా దాని అధిక–నాణ్యత సీపీవీసీ, యూపీవీసీ, ఎస్‌డబ్ల్యూఆర్, మరియు పీవీసీ పైపులు, ఫిట్టింగ్‌లు మరియు వాటర్ ట్యాంకులను మరింత అందుబాటులోకి తెస్తుంది. ఈ సౌకర్యం దాదాపు 200 ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాలను కూడా సృష్టిస్తుంది. ఈ అదనంగా, సంగారెడ్డి ప్లాంట్‌తో సహా దాని సౌకర్యాలలో ట్రూఫ్లో యొక్క మొత్తం సామర్థ్యం 80,500 టిపిఎకి పెరుగుతుంది, ప్లాస్టిక్ పైపులు మరియు ఫిట్టింగ్ విభాగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌గా దాని స్థానాన్ని పటిష్టం చేస్తుంది. రూర్కీ ప్లాంట్ పంపిణీ మరియు మార్కెట్ పరిధిని గణనీయంగా బలోపేతం చేస్తుందని సిఇఒ శ్రీ రాజేష్ పజ్నూ నొక్కిచెప్పారు. ట్రూఫ్లో యొక్క 320 కంటే ఎక్కువ పంపిణీదారులు మరియు 30,000 మంది డీలర్ల బలమైన నెట్‌వర్క్, బలమైన ప్లంబింగ్ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ మరియు 100,000ం ప్లంబర్ల డేటాబేస్ ద్వారా మద్దతు ఇవ్వబడుతుంది, ఇది జాతీయ స్థాయి లభ్యత మరియు బ్రాండ్ రీకాల్‌ను మరింత నిర్ధారిస్తుంది. ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడంతో పాటు, రూర్కీ ప్లాంట్ ట్రూఫ్లోను హిండ్‌వేర్ యొక్క స్మార్ట్, స్కేలబుల్ మరియు స్థిరమైన తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మించాలనే విస్తృత దృక్పథంలో ప్రతిబింబిస్తుంది. విశ్వసనీయ పైపింగ్ పరిష్కారాలకు సకాలంలో ప్రాప్యతను నిర్ధారించడం ద్వారా పెరుగుతున్న మౌలిక సదుపాయాలు మరియు గృహ డిమాండ్లను తీర్చడం కంపెనీ లక్ష్యం. సాంకేతిక ఆవిష్కరణ, కఠినమైన నాణ్యత నియంత్రణ మరియు కస్టమర్–కేంద్రీకృత పంపిణీ ద్వారా, ట్రూఫ్లో ప్లంబింగ్ మరియు పారిశుద్ధ్య పరిశ్రమలో స్థాయిని పెంచుతూనే ఉంది. ఈ విస్తరణ ఈ రంగంలో దాని నాయకత్వాన్ని నొక్కి చెప్పడమే కాకుండా పారిశ్రామిక వృద్ధి మరియు ఉపాధి కల్పన ద్వారా దేశ నిర్మాణానికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్ సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో మన మార్కెట్లు కూడా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడాయి. రిలయన్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు రాణించగా.. మీడియా, డిఫెన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.
సెన్సెక్స్ ఉదయం 83,398.08 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,432.89) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,262.23- 83,516.82 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 9 పాయింట్ల లాభంతో 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 25,461 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.88గా ఉంది.
సెన్సెక్స్ 30 సూచీలో హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, మారుతీ సుజుకీ, ఎటర్నల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,318 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# జూలై 10న ₹407కి స్మార్ట్‌వర్క్స్ ఐపిఓ




స్మార్ట్‌వర్క్స్ కోవర్కింగ్ స్పేసెస్ లిమిటెడ్ జూలై 10 నుండి జూలై 14, 2025 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం దాని ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ను ప్రారంభించనుంది. ధరల శ్రేణి ఈక్విటీ షేరుకు ₹387 నుండి ₹407 మధ్య నిర్ణయించబడింది మరియు అర్హత కలిగిన ఉద్యోగులు ఒక్కో షేరుకు ₹37 తగ్గింపును పొందుతారు. కనీసం 36 షేర్లకు మరియు ఆ తర్వాత గుణిజాలలో బిడ్‌లు వేయవచ్చు. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ విండో జూలై 9, 2025న తెరిచి ముగుస్తుంది.
ఐపిఓలో ఎన్.ఎస్ నికేతన్ ఎల్‌ఎల్‌పి, ఎస్ఎన్ఎస్ ఇన్‌ఫ్రారియాల్టీ ఎల్ఎల్ పి మరియు స్పేస్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో సహా ప్రస్తుత వాటాదారుల నుండి ₹4,450 మిలియన్ల విలువైన కొత్త ఇష్యూ మరియు 3,379,740 ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (%ాఖీ%) ఉంటాయి. తాజా ఇష్యూ నుండి వచ్చే ఆదాయాన్ని రుణాల చెల్లింపు, కొత్త కేంద్రాలలో అమరికల కోసం మూలధన వ్యయం, భద్రతా డిపాజిట్లు మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు.
ఈక్విటీ షేర్లను ఎన్ఎస్ఇ మరియు బిఎస్ఇ రెండింటిలోనూ లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు, %చీూజు% నియమించబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌గా ఉంటుంది. జెఎం ఫైనాన్షియల్, బాబ్ క్యాపిటల్ మార్కెట్స్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ మరియు కోటక్ మహీంద్రా క్యాపిటల్ ఈ ఐపిఓ కోసం బుక్–రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.
ఈ ఆఫర్ బుక్–బిల్డింగ్ ప్రక్రియను అనుసరిస్తుంది, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు 50% వరకు, సంస్థేతర పెట్టుబడిదారులకు 15% కంటే తక్కువ కాకుండా మరియు రిటైల్ వ్యక్తిగత పెట్టుబడిదారులకు 35% వరకు రిజర్వ్ చేస్తుంది. యాంకర్ పెట్టుబడిదారులు మరియు మ్యూచువల్ ఫండ్‌లకు కూడా ప్రత్యేక కోటాలు మరియు నియమాలు వర్తిస్తాయి, తక్కువ సబ్‌స్క్రిప్షన్ విషయంలో అనుపాత కేటాయింపులు మరియు వశ్యత ఉంటుంది.
పెట్టుబడిదారులు దరఖాస్తు కోసం యూపీఐ ఐడీతో ఎఎస్ బిఎ (అప్లికేషన్ సపోర్ట్ బై బ్లాక్డ్ అమౌంట్) పద్ధతిని ఉపయోగించాలి. రిజర్వ్ కేటగిరీ కింద దరఖాస్తు చేసుకునే ఉద్యోగులకు వర్తించే డిస్కౌంట్‌కు నికరంగా అనుపాత ప్రాతిపదికన షేర్లు కేటాయించబడతాయి. ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టే ముందు రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి)లోని రిస్క్ ఫ్యాక్టర్స్ మరియు ఇతర ఆఫర్ వివరాలను చదవమని సూచించారు.

# 89,000 రక్త యూనిట్లను సేకరించిన ఎస్ బిఐ

భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బిఐ), నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా రక్తదాన కార్యక్రమంతో తన 70వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది. జూన్ 10న ప్రారంభమై జూలై 1, 2025న ముగిసిన ఈ ప్రచారంలో ఎస్ బిఐ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు, ఫలితంగా 89,680 యూనిట్ల రక్తదానం జరిగింది. ఆసుపత్రులు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం యొక్క కీలకమైన అవసరాన్ని పరిష్కరించే లక్ష్యంతో ఎస్ బిఐ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత (%జూ=%) ప్రయత్నాలలో ఈ చొరవ కీలకమైన భాగం. భారతదేశం అంతటా భారీ భాగస్వామ్యం ఎస్ బిఐ కుటుంబం యొక్క లోతైన సామాజిక నిబద్ధతను హైలైట్ చేస్తుంది మరియు ఆర్థిక సేవలకు మించి దేశ నిర్మాణంలో బ్యాంకు పాత్రను బలోపేతం చేస్తుంది. ఎస్ బిఐ చైర్మన్ శ్రీ %జ.ూ%. సెట్టి ఈ సహకారం పట్ల గర్వం వ్యక్తం చేశారు, ఇది ప్రజా సంక్షేమం మరియు సమాజ స్థితిస్థాపకత పట్ల బ్యాంకు యొక్క అంకితభావానికి చిహ్నంగా పేర్కొన్నారు. ఈ చర్య ఆర్థిక వృద్ధితో పాటు ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించాలనే ఎస్ బిఐ యొక్క దీర్ఘకాలిక దృష్టిని ప్రతిబింబిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ డ్రైవ్ ద్వారా, ఎస్ బిఐ తన ప్లాటినం జూబ్లీని అర్థవంతమైన రీతిలో జరుపుకోవడమే కాకుండా, ఒక సాధారణ మానవతావాద ప్రయోజనం కోసం తన ఉద్యోగులు, కస్టమర్లు మరియు ఆరోగ్య సంరక్షణ భాగస్వాముల యొక్క విస్తారమైన నెట్‌వర్క్‌ను సమీకరించడం ద్వారా సామాజిక బాధ్యతలో నాయకత్వాన్ని ప్రదర్శించింది.

# కొనికా మినోల్టా మెట్రో బ్రాండింగ్ ప్రారంభం ఆరు నగరాల్లో




డిజిటల్ ప్రొడక్షన్ ప్రింటింగ్ రంగంలో ముందుండే కొనికా మినోల్టా బిజినెస్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, కలకత్తా నగరాల్లో మెట్రో రైళ్ల ద్వారా తన బ్రాండ్ క్యాంపెయిన్ ప్రారంభించింది. ఇప్పటికే దిల్లీ, ముంబయిలో విజయవంతమైన ప్రచారంతో ప్రేరణ పొందిన ఈ సంస్థ, జూన్ 23 నుండి 7 మెట్రో రైళ్లలో “ఇండియా ప్రింట్స్ ఆన్ కొనికా మినోల్టా” అనే థీమ్‌తో లోపల, వెలుపల బ్రాండింగ్ చేపట్టింది. ఈ ప్రచారంతో బ్రాండ్‌కు మరింత పరిచయం కల్పిస్తూ, భారత మార్కెట్‌లో తమ విస్తరణ సంకేతాన్ని వినియోగదారులకు తెలియజేస్తోంది.

# అమేజాన్ ప్రైమ్ డే: వేగం, డీల్స్, వినూత్న అనుభవం




అమేజాన్ ఇండియా, జూలై 12 నుండి 14 వరకు జరగనున్న ప్రైమ్ డే 2025ను ప్రకటించింది. ప్రత్యేకంగా ప్రైమ్ సభ్యుల కోసం రూపొందించిన ఈ 72 గంటల షాపింగ్ ఉత్సవంలో, స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, హోమ్ %ఽ% కిచెన్, కిరాణా తదితర విభాగాల్లో అద్భుతమైన డీల్స్ మరియు కొత్త ఉత్పత్తుల విడుదలలతో వినియోగదారులను ఆకట్టుకోనుంది. ఖాతాదారులు ఏఐ ఆధారిత షాపింగ్ అసిస్టెంట్ ‘రూఫస్’ ద్వారా సరైన ఉత్పత్తులను గుర్తించి, కొనుగోలు అనుభవాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చు.
దేశవ్యాప్తంగా వేగవంతమైన డెలివరీలను అందించడానికి, అమేజాన్ రూ.2000 కోట్ల పెట్టుబడి పెట్టింది. 30కి పైగా కొత్త డెలివరీ స్టేషన్లు పంచ్‌కుల, మొహాలి, హుబ్లీ వంటి టియర్ %×× ఽ ×××% పట్టణాల్లో ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కొత్త కేంద్రాలతోపాటు, 2000ం ఇప్పటికే ఉన్న డెలివరీ స్టేషన్లు మరియు 28,000 ‘ఐ హావ్ స్పేస్’ స్టోర్ల ద్వారా, ప్రైమ్ డే సమయంలో సమయానికి, నమ్మదగిన సేవను వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా ఉంది.
ప్రైమ్ సభ్యత్వం ఎంపికలుగా, వినియోగదారులు రూ.1,499తో పూర్తి ప్రైమ్, రూ.799తో ప్రైమ్ లైట్ మరియు రూ.399తో షాపింగ్ ఎడిషన్ లకు చేరవచ్చు. ప్రైమ్ డే 2025 ద్వారా అమేజాన్ తన వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్, సేవల అనుభవాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.

# అదానీ ఎంటర్‌ప్రైజెస్ రూ.1000 కోట్ల ఎన్‌సిడి ఇష్యూ

అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (ఏఈఎల్) రూ.1,000 కోట్ల విలువైన రెండో పబ్లిక్ నాన్–కన్వర్టబుల్ డిబెంచర్ (ఎన్‌సిడి) ఇష్యూను ప్రకటించింది. ఈ ఇష్యూ జూలై 9, 2025న ప్రారంభమై జూలై 22న ముగుస్తుంది. ఎన్‌సీడీలు ఫస్ట్–కమ్–ఫస్ట్–సర్వ్డ్ ప్రాతిపదికన లభిస్తాయి. ఒక్కో ఎన్‌సీడీ ధర రూ.1,000గా ఉండగా, కనీస పెట్టుబడి రూ.10,000 (10 ఎన్‌సిడి) అవసరం. గత ఏడాది %ూజుూ% మొదటి ఎన్‌సిడి ఇష్యూ తొలి రోజే పూర్తిగా సబ్‌స్క్రయిఁబ్ అయింది.
ఈ ఇష్యూలో ఏడాది వరకు గరిష్ఠంగా 9.30% వరకు వార్షిక ఆదాయం పొందే అవకాశముంది. ఎన్‌సీడీలకు ‘ఐసిఆర్ఎ ఎఎ– (స్టేబుల్)’ మరియు ‘కేర్ ఎఎ– (స్టేబుల్)’ రేటింగ్ లభించింది. ఇది పెట్టుబడిదారులకు తక్కువ రిస్కుతో మంచి రాబడి ఇచ్చే అవకాశం కల్పిస్తుంది. మార్కెట్‌లో ఉన్న ఫిక్స్డ్ డిపాజిట్లతో దీటుగా ఉన్న ఈ ఎన్‌సీడీలు ప్రత్యేక ఆకర్షణగా మారాయి.
ఇష్యూ ద్వారా సమీకరించే నిధుల్లో కనీసం 75% రుణాల చెల్లింపుకు వినియోగించనున్నారు. మిగతా 25%ను ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్టు కంపెనీ పేర్కొంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ చేయనున్న ఈ ఎన్‌సీడీలు టాప్ ఎన్.బి.ఎఫ్.సిల కాకుండా కార్పొరేట్ ఇష్యువర్స్ నుంచి వచ్చే అరుదైన అవకాశాల్లో ఒకటిగా నిలుస్తున్నాయి.
ఈ ఎన్‌సిడిలు ఎనిమిది వేర్వేరు సిరీస్‌లలో లభ్యమవుతాయి.
వీటి కాలపరిమితి 24 నెలలు, 36 నెలలు, 60 నెలలుగా ఉండగా, త్రైమాసిక, వార్షిక, లేదా సంచిత వడ్డీ చెల్లింపు ఎంపికలు ఉన్నాయి. పెట్టుబడిదారులు తమ అవసరాలకు అనుగుణంగా వడ్డీ చెల్లింపు ఎంపికను ఎంచుకోవచ్చు
అదానీ గ్రూప్ సీఎఫ్‌వో జుగేశిందర్ సింగ్ ప్రకారం, ఈ ఇష్యూ రిటైల్ ఇన్వెస్టర్లకు దేశ మౌలిక వృద్ధిలో భాగస్వామ్యం కావడానికి అవకాశాన్ని కల్పిస్తోంది. రేటింగ్ అప్‌గ్రేడ్‌లతో గ్రూప్ విశ్వసనీయతను మరింత పెంచుకున్న నేపథ్యంలో, ఈ కొత్త ఇష్యూ సకాలంలో, అధిక ఆదాయ లక్ష్యాల కోసం ఆశించే పెట్టుబడిదారులకు సరైన ఎంపికగా నిలుస్తుంది.

## వడ్డీ రేట్లను సవరించిన ప్రకటించింది ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్

ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ జూలై 1, 2025 నుండి అమలులోకి వచ్చే దాని ఫిక్స్డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించింది. కొత్త రేట్లు సాధారణ ప్రజలకు సంచిత మరియు నాన్–క్యుములేటివ్ డిపాజిట్ పథకాలకు వర్తిస్తాయి.
39 నెలలు మరియు 45 నెలల కాల వ్యవధి కలిగిన ఫిక్స్డ్ డిపాజిట్ల కోసం సవరించిన రేట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:
39 నెలల కాల వ్యవధికి, సంచిత డిపాజిట్లకు వడ్డీ రేటు 7.20%, అయితే నాన్–క్యుములేటివ్ డిపాజిట్ ఎంపికలు 7.80% వరకు అందిస్తాయి.
45 నెలల కాల వ్యవధికి, సంచిత డిపాజిట్ రేట్లు 7.30% వద్ద ఉన్నాయి, నాన్–క్యుములేటివ్ డిపాజిట్ ఎంపికలు 8.06% అందిస్తున్నాయి.
అదనంగా, సీనియర్ సిటిజన్లకు పబ్లిక్ మరియు పబ్లిక్ డిపాజిట్లు కాకుండా ఇతర డిపాజిట్లపై 0.35% అధిక వడ్డీ రేటును అందిస్తారు.
కొత్త వడ్డీ రేట్లు, స్థిర డిపాజిట్లపై పోటీతత్వ మరియు ఆకర్షణీయమైన రాబడిని అందించడంలో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయి, తద్వారా వినియోగదారులు తమ పొదుపుపై మెరుగైన రాబడి నుండి ప్రయోజనం పొందేలా చూస్తాయి.

## ఏఐ ఛాలెంజ్‌లో ఉచిత జనరేటివ్ ఏఐ కోర్సులు




ఏఐ ఛాలెంజ్‌లో భాగంగా విద్యార్థులు మరియు ప్రొఫెషనల్స్ కోసం ఉచిత జనరేటివ్ ఏఐ కోర్సులను గ్రేట్ లెర్నింగ్ ప్రారంభించింది
భారతీయ యువతలో జనరేటివ్ ఏఐ నైపుణ్యాలను పెంపొందించే ముఖ్యమైన చర్యలో, గ్రేట్ లెర్నింగ్ ది గ్రేట్ లెర్నింగ్ ఏఐ ఛాలెంజ్‌ను ప్రారంభించింది, ఇది ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం (జూలై 15) సందర్భంగా దేశవ్యాప్తంగా ఒక చొరవ. జూలై 13%–%15 నుండి షెడ్యూల్ చేయబడిన ఈ వర్చువల్ ఛాలెంజ్ గ్రేట్ లెర్నింగ్ అకాడమీ ద్వారా ₹40,000 విలువైన 30కి పైగా జనరేటివ్ ఏఐ%×% కోర్సులకు ఉచిత ప్రాప్యతను అందిస్తుంది. విద్యార్థులు మరియు పని చేసే నిపుణులను లక్ష్యంగా చేసుకుని, ఈ ప్రచారం జనరేటివ్ ఏఐ యుగంలో నైపుణ్యం–మొదటి అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. విద్యార్థులు మార్కెటింగ్ కోసం %జష్టఫ్‌ఙూ%, బిగినర్స్ కోసం జనరేటివ్ ఏఐ మరియు బిల్డింగ్ ఇంటెలిజెంట్ ఏఐ ఏజెంట్లు వంటి కోర్సులను పూర్తి చేయవచ్చు మరియు జాతీయ లీడర్‌బోర్డ్‌లో వారి కళాశాల ర్యాంకింగ్‌కు దోహదపడే సర్టిఫికెట్‌లను పొందవచ్చు.
ఈ పోటీలో రెండు అవార్డు విభాగాలు ఉన్నాయి – జనరేటివ్ ఏఐ సూపర్ స్క్వాడ్ (గరిష్ట ప్రత్యేక పాల్గొనేవారు) మరియు జనరేటివ్ ఏఐ మాస్టర్‌మైండ్స్ (గరిష్ట మొత్తం పూర్తిలు). అత్యుత్తమ పనితీరు కనబరిచిన కళాశాలలు ట్రోఫీలు, సర్టిఫికెట్లు మరియు డిజిటల్ బ్యాడ్జ్‌లను అందుకుంటాయి, అయితే అత్యుత్తమ విద్యార్థులు గ్రేట్ లెర్నింగ్‌తో ఇంటర్న్‌షిప్ అవకాశాలను పొందుతారు. సిఎంఓ అపర్ణ మహేష్ ప్రకారం, ఈ ప్రచారం “ఏఐ నైపుణ్యాలను ప్రజాస్వామ్యీకరించడానికి మరియు ప్రపంచ ఏఐ పరివర్తనకు చోదకులుగా భారతీయ యువతను నిలబెట్టడానికి దేశవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని” సూచిస్తుంది. రోజువారీ లీడర్‌బోర్డ్ నవీకరణలు, సంస్థాగత ప్రమోషన్లు మరియు పీర్ నామినేషన్లు అన్నీ ఈ ఆకర్షణీయమైన అభ్యాస స్ప్రింట్‌లో భాగం.

## డిఆర్ హెచ్ పి సమర్పించిన షాడోఫాక్స్ టెక్నాలజీస్ లిమిటెడ్

భారతదేశంలో ప్రముఖ లాజిస్టిక్స్ సేవా ప్రదాత అయిన షాడోఫాక్స్ టెక్నాలజీస్ లిమిటెడ్, తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ కోసం సెబీ వద్ద గోప్యమైన రీతిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్(డిఆర్ హెచ్ పి) ను దాఖలు చేసింది.
విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ ఐపిఒ పరిమాణం రూ. 2,000 – రూ. 2,500 కోట్ల పరిధిలో ఉండనుంది, ఇందులో ప్రస్తుత వాటాదారుల తాజా ఇష్యూ మరియు ఆఫర్ ఫర్ సేల్ కలిపి వుంటాయి . కంపెనీ విలువ దాదాపు రూ. 8,500 కోట్లు ఉంటుందని అంచనా.
ఫిబ్రవరి 2025లో జరిగిన చివరి నిధుల సేకరణలో, కంపెనీ ప్రాథమిక మరియు ద్వితీయ మూలధనాన్ని సుమారు రూ. 6,000 కోట్ల విలువతో సేకరించింది.
తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయాన్ని సామర్థ్యాన్ని పెంచడం, వృద్ధి మరియు కంపెనీ నెట్‌వర్క్ వ్యాపారంలో మరిన్ని పెట్టుబడులకు ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోందని ఆ వర్గాలు తెలిపాయి.
ఇ–కామర్స్ విభాగం సంస్థకు ప్రధాన ఆదాయ సహకారి, వ్యాపారంలో దాదాపు 75% వాటాను ఇది కలిగి ఉంది. మిగిలినవి త్వరిత వాణిజ్యం మరియు హైపర్‌లోకల్ డెలివరీల నుండి వస్తాయి.
షాడోఫాక్స్‌కు ఫ్లిప్‌కార్ట్, టిపిజి, ఎయిట్ రోడ్స్ వెంచర్స్, మిరే అసెట్ వెంచర్స్ మరియు నోకియా గ్రోత్ ఫండ్స్ వంటి మార్క్యూ పెట్టుబడిదారులు మద్దతు ఇస్తున్నారు.
ఈ–కామర్స్ ఎక్స్‌ప్రెస్ పార్శిల్ మరియు విలువ ఆధారిత సేవలకు భారతదేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ సర్వీస్ ప్రొవైడర్‌గా షాడోఫాక్స్ నిలుస్తోంది. 2,200ం నగరాలు మరియు 14,300 కంటే ఎక్కువ పిన్ కోడ్‌లను కవర్ చేసే బలమైన పంపిణీ నెట్‌వర్క్‌తో, షాడోఫాక్స్ లాజిస్టిక్స్ పరిశ్రమలో మార్కెట్ లీడర్‌గా స్థిరపడింది.

## భారతదేశపు అత్యంత సరసమైన మినీ ట్రక్ ఏస్ ప్రో




టాటా మోటార్స్ ‘ఏస్ ప్రో’ పేరుతో భారతదేశపు అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్‌ను విడుదల చేసింది, ప్రారంభ ధర కేవలం ₹3.99 లక్షలు. పెట్రోల్, బై–ఫ్యూయల్ (%జచీ+%ంపెట్రోల్), మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభ్యమయ్యే ఈ వాహనం, కొత్త తరం వ్యవస్థాపకుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడింది. బహుళ ఇంధన ఎంపికలు, అధిక పేలోడ్ సామర్థ్యం (750 కిలోలు), మెరుగైన డ్రైవింగ్ సౌలభ్యం, సురక్షితమైన క్యాబిన్, ఫ్యాక్టరీ ఫిట్‌మెంట్ బాడీ ఆప్షన్లు మరియు స్మార్ట్ కనెక్టివిటీ వంటి ఆధునిక ఫీచర్లతో ‘ఏస్ ప్రో’ విభిన్న వ్యాపార అవసరాలకు సరిపడేలా రూపొందించబడింది.
ఈ వాహనం తక్కువ నిర్వహణ ఖర్చులతో అధిక ఆదాయ సామర్థ్యం కలిగి ఉండేలా ఉంది. ఫ్లీట్ ఎడ్జ్ కనెక్ట్ ప్లాట్‌ఫాం, డిజిటల్ క్లస్టర్, గేర్ షిఫ్ట్ అడ్వైజర్, రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ వంటి ఫీచర్లు వినియోగదారులకు ఆధునిక అనుభవాన్ని అందిస్తాయి. ఏస్ ప్రోతో టాటా మోటార్స్ ఎంఎస్ఎంఈ, రైతులు, డెలివరీ సర్వీసులు, పట్టణాల మధ్య లోజిస్టిక్స్ వంటి రంగాల్లో కార్యకలాపాలను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. టాటా మోటార్స్ సేవా మద్దతుతో పాటు వేగవంతమైన రుణ సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

## గ్రీన్, సేవింగ్స్ డిపాజిట్లపై బిఓఐ రేట్లను తగ్గించింది

ముంబై, జూలై 07, 2025: భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా, 07.07.2025 నుండి అమలులోకి వచ్చే దాని గ్రీన్ డిపాజిట్ %ఽ% సేవింగ్స్ డిపాజిట్‌పై వడ్డీ రేట్లను హేతుబద్ధీకరించింది.
పాలసీ రేట్ల ప్రసారాన్ని అభినందించడానికి మరియు డిపాజిట్ రేట్లు %ఽ% అడ్వాన్స్ రేట్ల మధ్య సమతుల్యతను నిర్ధారించడానికి బ్యాంక్ తన డిపాజిట్ రేట్లను మార్కెట్ డైనమిక్స్‌తో సమలేఖనం చేయడానికి చేస్తున్న చురుకైన ప్రయత్నాలలో ఈ చర్య భాగం. ఇటీవలి రెపో రేటు సవరణ దృష్ట్యా, బ్యాంక్ తన గ్రీన్ డిపాజిట్‌పై వడ్డీ రేటును సంవత్సరానికి 6.70%కి సర్దుబాటు చేసింది. రూ.1.00 లక్షల నుండి రూ.10.00 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ మొత్తాలపై 999 రోజుల కాలపరిమితికి ఇది సంవత్సరానికి 7.00%. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా రూ.1.00 లక్షల వరకు ఉన్న దాని సేవింగ్స్ డిపాజిట్ రేటును సంవత్సరానికి 2.75% నుండి 2.50%కి హేతుబద్ధీకరించింది. సేవింగ్స్ డిపాజిట్‌లోని అన్ని ఇతర రేట్లు మారవు.



# మా మద్దతు ఆర్జేడీకే

**సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ ప్రకటన**

లఖ్నవూ: త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ఆర్జేడీ కేనని సమాజ్వాదీ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఉత్తర్రప్రదేశ్లో భాజపా సర్కార్ కుంభకోణాలను బయటపెడతామన్నారు. సోమవారం లఖ్నవూలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "మా సంపూర్ణ మద్దతు లాలూప్రసాద్ యాదవ్, తేజస్వీ యాదవ్లకే. యూపీలో భాజపా చేసిన కుంభకోణాలను బిహార్ ఎన్నికల ప్రచారంలో బయటపెడతాం. ప్రజలకు వాస్తవాలను చెబుతాం" అన్నారు.నీతీశ్ కుమార్ ని మరోసారి సీఎంని చేసే ఉద్దేశం భాజపాకు లేదని అఖిలేశ్ విమర్శించారు. ఆయన్ను బలవంతంగా రిటైర్ అయ్యేలా చేస్తుందన్నారు. భాజపా నీతీశ్ను ఉపయోగించుకుంటోందనీ.. కానీ మళ్లీ ఆయన్ను సీఎంని చేయరన్నారు. నీతీశ్ సీఎం పదవి నుంచి కూడా రిటైర్ అవుతారు" అన్నారు. దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల నుంచి భాజపా ప్రజల దృష్టిని మళ్లిస్తోందని మండిపడ్డారు. మౌలిక సమస్యలపై చర్చను భాజపా ఇష్టపడటం లేదన్న అఖిలేశ్.. యూపీ ప్రజలు మాత్రం ఎన్నికల కోసం వేచి చూస్తున్నారన్నారు. 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికలు మాత్రం ఇంతకుముందెన్నడూ చూడని మాదిరిగా ఉంటాయని వ్యాఖ్యానించారు.

# భారత్ ఉగ్రవాద బాధిత దేశం



**● పాకిస్థాన్ వారికి పెద్ద మద్దతుదారు ● బాధితులు మద్దతుదారులు ఏనాటికీ ఒకటి కాదు ● ఇద్దరినీ ఒకే త్రాసులో తూకం వేయలేం ● బ్రిక్స్ వేదికగా పాకిస్థాన్‌పై నిప్పులు చెరిగిన మోడీ ● బ్రిక్స్‌లో కొత్త భాగస్వాములను చేర్చుకుందాం ● గ్లోబల్ సౌత్ తరచుగా ద్వంద్వ ప్రమాణాలను ఎదుర్కొంది ● ఇప్పటికీ ప్రపంచ సంస్థలలో మూడింట రెండు వంతుల మందికి దక్కని ప్రాతినిధ్యం ● ప్రపంచ సంస్థలలో సమగ్ర సంస్కరణలతో సమ్మిళిత విశ్వం**




న్యూఢిల్లీః బ్రిక్స్ వేదికగా ప్రధాని మోడీ పాకిస్థాన్పై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దాయాది దేశం తీవ్ర విమర్శలు గుప్పించారు. భారతదేశం ఉగ్రవాద బాధిత దేశమని.. పాకిస్థాన్ మాత్రం మద్దతుదారు అని తెలిపారు. బాధితులను మద్దతుదారులను ఒకే త్రాసులో తూకం వేయలేమని చెప్పారు. బ్రెజిల్లోని రియో డి జనీరోలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో మోడీ ప్రసంగించారు. పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండించిన దేశాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ధన్యవాదాలు చెప్పారు. ఉగ్రవాదులకు నిశ్శబ్దంగా అనుమతి ఇవ్వడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ సందర్భంగా వ్యక్తిగతంగా లేదా రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాద వ్యాప్తికి వ్యతిరేకంగా మాట్లాడని.. ఏమీ చేయని వారిని కూడా పరోక్షంగా మోడీ ప్రస్తావించారు. ఇక పాకిస్థాన్ గడ్డపై ఉగ్రవాదులకు ఎలా ఆశ్రయం కల్పిస్తుందో భారత్ స్పష్టమైన ఆధారాలను చూపించింది.పహల్గామ్ ఉగ్రదాడి మొత్తం మానవాళిపై జరిగిన దాడిగా మోడీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ప్రపంచ వ్యాప్తంగా ఐక్యంగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అమానుషం, పిరికితనంతో కూడిన ఉగ్రదాడిగా పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, గౌతమ బుద్ధుని బోధనల నుంచి ప్రేరణ పొంది.. భారతదేశం శాంతి మార్గాన్ని కొనసాగిస్తుందన్నారు. ఎంత క్లిష్ట పరిస్థితులు ఎదురైనా మానవాళి సంక్షేమానికి శాంతి ఉత్తమ మార్గంగా మిగిలిపోయిందని చెప్పారు.

2026లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ గ్రూప్ నాయకులంతా ఖండించారు. నేరపూరితమైనది, అన్యాయమైనదిగా రియో డి జనీరో డిక్లరేషన్ ఉమ్మడి ప్రకటనలో పేర్కొంది. "2025 ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈ దాడిలో 26 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలిక, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడం, సురక్షిత స్వర్గధామాలు వంటి అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మా నిబద్ధతను మేము పునరుద్ఘాటిస్తున్నాము." అని పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ఉమ్మడి ప్రకటనలో పేర్కొంది.17వ బ్రిక్స్ సమ్మిట్ను అద్భుతంగా నిర్వహించినందుకు అధ్యక్షుడు లూలాకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రెజిల్ డైనమిక్ అధ్యక్షతన, మా బ్రిక్స్ సహకారం కొత్త ఊపును మరియు ఉత్సాహాన్ని పొందింది. మరియు నేను చెప్పనివ్వండి – మనకు లభించిన శక్తి కేవలం ఎస్ప్రెస్సో కాదుబీ ఇది డబుల్ ఎస్ప్రెస్సో షాట్! దీని కోసం, అధ్యక్షుడు లూలా దృష్టిని మరియు అతని అచంచలమైన నిబద్ధతను నేను అభినందిస్తున్నాను. బ్రిక్స్ కుటుంబంలో ఇండోనేషియా చేరికపై నా స్నేహితుడు అధ్యక్షుడు ప్రబోవోకు భారతదేశం తరపున నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అన్నారు.గ్లోబల్ సౌత్ తరచుగా ద్వంద్వ ప్రమాణాలను ఎదుర్కొంది. అభివృద్ధి, వనరుల పంపిణీ లేదా భద్రతా సంబంధిత విషయాల గురించి అయినా, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలకు తగిన ప్రాముఖ్యత ఇవ్వబడలేదు. గ్లోబల్ సౌత్ తరచుగా వాతావరణ ఆర్థికం, స్థిరమైన అభివృద్ధి మరియు సాంకేతిక ప్రాప్యత వంటి అంశాలపై టోకెన్ సంజ్ఞల కంటే ఎక్కువ ఏమీ పొందలేదు.

20వ శతాబ్దంలో నిర్మించిన ప్రపంచ సంస్థలలో మానవాళిలో మూడింట రెండు వంతుల మందికి ఇప్పటికీ సరైన ప్రాతినిధ్యం లేదు. నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న అనేక దేశాలకు ఇంకా నిర్ణయం తీసుకునే పట్టికలో స్థానం కల్పించబడలేదు. ఇది ప్రాతినిధ్యం గురించి మాత్రమే కాదు, విశ్వసనీయత మరియు ప్రభావం గురించి కూడా. గ్లోబల్ సౌత్ లేకుండా, ఈ సంస్థలు సిమ్ కార్డ్ ఉన్న మొబైల్ ఫోన్ లాంటివి కానీ నెట్వర్క్ లేదు. అవి సరిగ్గా పనిచేయలేవు లేదా 21వ శతాబ్దపు సవాళ్లను ఎదుర్కోలేవు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సంఘర్షణలు, మహమ్మారి, ఆర్థిక సంక్షోభాలు లేదా సైబర్ లేదా అంతరిక్షంలో ఉద్భవిస్తున్న సవాళు అయినా, ఈ సంస్థలు పరిష్కారాలను అందించడంలో విఫలమయ్యాయి.

నేడు ప్రపంచానికి కొత్త బహుళ ధ్రువ మరియు సమ్మిళిత ప్రపంచ క్రమం అవసరం. ఇది ప్రపంచ సంస్థలలో సమగ్ర సంస్కరణలతో ప్రారంభం కావాలి. ఈ సంస్కరణలు కేవలం ప్రతీకాత్మకంగా ఉండకూడదు, కానీ వాటి నిజమైన ప్రభావం కూడా కనిపించాలి. పాలన నిర్మాణాలు, ఓటింగ్ హక్కులు మరియు నాయకత్వ స్థానాల్లో మార్పులు ఉండాలి. గ్లోబల్ సౌత్లోని దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లకు విధాన రూపకల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలి.బ్రిక్స్ విస్తరణ మరియు కొత్త భాగస్వాములను చేర్చుకోవడం కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందే దాని సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. ఇప్పుడు, మనం యుఎన్ భద్రతా మండలి, డబ్ల్యూటిఓ మరియు బహుళపక్ష అభివృద్ధి బ్యాంకుల వంటి సంస్థలను సంస్కరించడానికి అదే దృఢ సంకల్పాన్ని ప్రదర్శించాలి. ప్రతి వారం సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ఏఐ యుగంలో, ప్రపంచ సంస్థలు సంస్కరణలు లేకుండా ఎనభై సంవత్సరాలు గడపడం ఆమోదయోగ్యం కాదు. 20వ శతాబ్దపు టైప్రైటర్లపై 21వ శతాబ్దపు సాఫ్ట్వేర్ను అమలు చేయలేరు!స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా మానవాళి ప్రయోజనాల కోసం పనిచేయడం భారతదేశం ఎల్లప్పుడూ ఒక విధిగా భావించింది. అన్ని విషయాలలో బ్రిక్స్ దేశాలతో కలిసి పనిచేయడానికి మరియు మా నిర్మాణాత్మక సహకారాలను అందించడానికి మేము పూర్తిగా కట్టుబడి ఉన్నామన్నారు.




## బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం సుంకాలు

**వసూలు చేసి తీరతామంటూ ట్రంప్ వార్నింగ్**



వాషింగ్టన్ః అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. బ్రిక్స్తో సంబంధాలు పెట్టుకున్న దేశాలకు 10 శాతం అదనంగా సుంకాలు విధించబోతున్నట్లు ప్రకటించారు. ఏప్రిల్ 2న ట్రంప్.. దేశాలపై సుంకాలు విధించారు. ఈ చర్యను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా పాలసీలు వ్యతిరేకిస్తున్న బ్రిక్స్ దేశాలకు అదనంగా మరో 10 శాతం సుంకాలు విధించబోతున్నట్లు తన సోషల్ మీడియా ఖాతాలో స్పష్టం చేశారు. బ్రిక్స్తో సంబంధాలు పెట్టుకున్న ఏ దేశానికైనా ఇదే వర్తిస్తుందని.. మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు. ఈ విషయంలో మీరు చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు." అంటూ పోస్టులో తెలిపారు.

2009లో జరిగిన తొలి శిఖరాగ్ర సమావేశంలో బ్రిక్స్ గ్రూప్లో బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా చేరాయి. అనంతరం దక్షిణాఫ్రికాను కలుపుకున్నారు. ఇక గత సంవత్సరం ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇండోనేషియా కూడా సభ్యులుగా చేరాయి.

ఏప్రిల్ 2న ఆయా దేశాలపై ట్రంప్ సుంకాలు ప్రకటించారు. అనంతరం వ్యతిరేకత రావడంతో మూడు నెలల పాటు వాయిదా వేశారు. ఆ గడువు జూలై 9తో ముగుస్తుంది. ప్రస్తుతం యూకే, వియత్నాం, చైనా మాత్రమే అమెరితో ఒప్పందాలు చేసుకున్నాయి. మిగతా దేశాలు చేసుకోలేదు. ట్రంప్ విధించిన డెడ్లైన్ దగ్గర పడుతోంది. అయితే భారత్లో వ్యవసాయం. పాడి పరిశ్రమలపై అమెరికా రాయితీలు కోరుతోంది. అయిదే ఇవే మన దేశానికి సెంటిమెంట్. ఈ నేపథ్యంలోనే భారత్ వెనక్కి తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. నేడు ఏదొక ప్రకటన వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి.

## దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు!

**● ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ధి ఉత్సవాలు ● ఆర్ఎస్ఎస్ ప్రాంతీయ ప్రచారక్ బైఠక్‌లో సంఘం శతాబ్ది ఉత్సవాల ప్రణాళికలు ● సామాజిక సామరస్యం, పంచ పరివర్తన వంటి అంశాలపై చర్చ ● గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సామాజిక సమ్మేళనాలు, సామాజిక సద్భావ్ బైఠక్‌లు ● గృహ సంపర్క్ ద్వారా సభ్యులను పెంచుకోవటమే లక్ష్యం**



న్యూఢిల్లీః ఇటీవల జూలై 4, 5, 6 తేదీల్లో ఢిల్లీలోని ఝుండేవాలన్లోని కేశవ్ కుంజ్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్కు చెందిన ప్రాంత్ ప్రచారక్ బైఠక్ జరిగింది. కేశవ్కుంజ్లో జరిగిన విలేకరుల సమావేశంలో అఖిల భారతీయ ప్రచారక్ ప్రముఖ్ సునీల్ అంబేకర్ బైఠక్కు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు. సునీల్ అంబేకర్ జీ శతాబ్ది సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాంత్ ప్రచారక్ బైఠక్లో చర్చించినట్లు తెలిపారు. శతజయంతి సంవత్సరంలో గ్రామ, మండల, పట్టణ ప్రాంతాల్లో, బస్తీ స్థాయిలో సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో హిందూ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సమ్మేళనాల్లో సామాజిక పండుగలు, సామాజిక ఐక్యత, సామరస్యం, పంచ పరివర్తనపై చర్చ జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా సమాజంలో సామాజిక సామరస్యాన్ని పెంపొందించడానికి 11360 బ్లాక్లు/పట్టణాల్లో సామాజిక సద్భావ్ బైఠక్లు (సామాజిక సామరస్య సమావేశాలు) నిర్వహించున్నారు. సంఘ నిర్మాణం ప్రకారం మొత్తం 924 జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాల్లో ప్రముఖ్ నాగరిక్ సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. భారత్ ఆలోచనలు, గర్వం మొదలైన అంశాలు సెమినార్లలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. గృహ సంపర్క్ ద్వారా ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహిస్తామని సునీల్ అంబేకర్ జీ అన్నారు.

ఆయన మాట్లాడుతూ.. "ప్రతి గ్రామంలో, ప్రతి బస్తీలో గరిష్ట ఇళ్లను చేరుకోవడానికి ప్రయత్నిస్తాం. ఈ శతాబ్ది సంవత్సరం ప్రధాన లక్ష్యం వృత్తులు, భౌగోళిక ప్రాంతాలు, సమాజాలలో సమగ్ర సామాజిక సమైక్యతను పెంపొందించడం. సంఘ శతాబ్ది సంవత్సరం విజయదశమి ఉత్సవం నుండి ప్రారంభమవుతుంది. విజయదశమి నాడు, అందరు స్వయంసేవకులు విజయదశమి ఉత్సవంలో పాల్గొంటారు. దేశం అన్ని రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చెందుతోంది, ముఖ్యంగా సాంకేతికత, జీవితంలోని వివిధ కోణాలలో, పురోగతి వైపు సమిష్టి కృషి జరుగుతోంది. ఈ పురోగతి ప్రభుత్వ స్థాయిలో, వ్యక్తుల మధ్య జరుగుతోంది. కానీ దేశం ముందుకు సాగుతున్నప్పుడు, ఆర్థిక వ్యవస్థ లేదా సాంకేతికత పరంగా మాత్రమే పురోగతి సాధించడం సరిపోదు. దీనితో పాటు, మన సమాజం, దేశపు ప్రత్యేక లక్షణాలను, వ్యక్తిగత సంక్షేమం, సామరస్యంగా కలిసి జీవించడం, పర్యావరణాన్ని గుర్తుంచుకోవడం వంటివి కూడా అంతే ముఖ్యం. పంచ పరివర్తన (ఐదు పరివర్తన) ఈ ప్రధాన విలువలు మన పురోగతికి తోడుగా ఉండాలి, మన దృక్పథంలో ముఖ్యమైన అంశం. శతాబ్ది సంవత్సరంలో అన్ని కార్యక్రమాల ద్వారా ఈ సందేశం సమాజానికి చేరుతుంది. సమాజం దాని గురించి ఆలోచించి, దానిలో పాల్గొంటే, మన పురోగతి ఏకపక్షంగా ఉండదు, కానీ అందరినీ కలిపి ముందుకు సాగుతుంది." అని అన్నారు.శతాబ్ది సంవత్సర కార్యక్రమాలతో పాటు వివిధ సమకాలీన అంశాలపై చర్చలు కూడా జరిగాయని అంబేద్కర్ జీ తెలిపారు. బైఠక్లో మణిపూర్లో ప్రస్తుత పరిస్థితి, స్వయంసేవకులు చేస్తున్న పని, సామాజిక సామరస్యం కోసం చేస్తున్న ప్రయత్నాల గురించి సమాచారాన్ని పంచుకున్నారు. దీని ఫలితంగా క్షేత్రస్థాయిలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకురావడానికి స్వయంసేవకులు ఇరువర్గాలతో చర్చలు జరుపుతున్నారు. సరిహద్దు ప్రాంట్స్ నుండి వచ్చే కార్యకర్తలు తమ అనుభవాన్ని, వారి ప్రాంతం ప్రస్తుత పరిస్థితిని పంచుకున్నారు. ప్రజల సహాయంతో సంఘ్ కార్యకర్తలు వారిని నిర్వహించడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని సునీల్ అంబేకర్ అన్నారు.

**ప్రశిక్షణ్ వర్గ్..**

ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ వరకు దేశవ్యాప్తంగా మొత్తం 100 ప్రశిక్షణ్ వర్గాలను నిర్వహించినట్లు సునీల్ అంబేకర్ జీ తెలియజేశారు. 40 ఏళ్లలోపు స్వయంసేవకుల కోసం నిర్వహించిన 75 వర్గాల్లో 17,609 మంది కార్యకర్తలకు శిక్షణ ఉంటుంది. అదేవిధంగా 40 నుండి 60 సంవత్సరాల వయస్సు గల వారి కోసం నిర్వహించిన 25 వర్గాల్లో 4,270 మంది శిక్షార్థులు పాల్గొన్నారు. దేశంలోని 8,812 ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలు సంఘ శిక్షా వర్గాల్లో పాల్గొన్నారు.



# ఎన్నికల హామీలు అమలులో బీజేపి విఫలం

**● ప్రజలు ప్రశ్నిస్తే భయపెడుతున్న కమలనాధులు ● ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ మల్లికార్జున ఖర్గే ● బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు**

రాయ్ పూర్ : బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వదిలేసిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ప్రజలను, కాంగ్రెస్ నాయకులను భయపెట్టడానికే బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజలు తమ భూమి, అడవి, నీరును కాపాడుకోవాలంటే ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్గఢ్లోని రాయ్పుర్లో నిర్వహించిన 'జై జవాన్– జై కిసాన్ జై సంవిధాన్' సభలో మాట్లాడిన ఖర్గే బీజేపీపై విమర్శలు వర్షం కురిపించారు.

'మోదీ ప్రభుత్వంలో పేదలు దోపిడీకి గురవుతున్నారు. ప్రధాని మోదీకి విదేశాలు చుట్టేసే సమయం ఉంది. కానీ, 2023 నుంచి మణిపుర్ను సందర్శించే సమయం లేదు. ఈడీ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోంది. వాటి ద్వారానే ప్రతిపక్ష నేతలను భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. కానీ, మేం ఎప్పటికీ భయపడం. మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ సహా చత్తీస్గఢ్లోని కాంగ్రెస్ నాయకులను దర్యాప్తు సంస్థలను ఉపయోగించి వేధింపులకు గురి చేస్తున్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులను కూడా నేషనల్ హెరాల్డ్ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్ను బీజేపీ అప్రతిష్టపాలు చేయడానికే ప్రయత్నిస్తోంది' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.

**ఎన్నికల హామీలు గెలిచాక మర్చిపోతారు : ఖర్గే**

బీజేపీ ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇస్తుందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా మరిచిపోతుందని మల్లికార్జున ఖర్గే అన్నారు. 'అందరినీ బెదిరించడం బీజేపీ నాయకులకు అలవాటు. భయపడకుండా ఉండగలిగితేనే మీరు బతుకుతారు. మనం జలం, జంగల్, జమీన్ను కాపాడుకోవాలంటే మనం ఐక్యంగా పోరాడాలి. అదానీ, అంబానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తలు ఛత్తీస్గఢ్కు వచ్చి భూములు ఆక్రమించుకుంటున్నారు. గనుల కోసం అడవుల్లోని లక్షలాది చెట్లను నరికివేస్తున్నారు. ప్రధాని మోదీ మన గిరిజన సోదరుల జీవితాలను నాశనం చేస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఛత్తీస్గఢ్కు ఎందుకు మళ్లీ మళ్లీ వస్తున్నారు? ఇది మీ అత్తమామల ఊరా? అంటూ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. 'ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా మోదీ, అమిత్ షానే అనుసరిస్తారు. వాళ్లు లేవమంటే లేస్తారు. కూర్చోమంటే కూర్చుంటారు ఇది ఛత్తీస్గఢ్ ఆత్మ గౌరవానికే పెద్ద అవమానం. రాష్ట్రంలోని బొగ్గు, ఇతర ఖనిజ నిక్షేపాలను దోచుకోవడానికి చాలా మంది పారిశ్రామికవేత్తలు వస్తున్నారు. వాళ్లకు ఇక్కడి ప్రజల మీద ఎలాంటి శ్రద్ధ లేదు. ప్రజల గురించి ఆందోళన చెందడం లేదు. మోదీ, అమిత్ షా ఈ పారిశ్రామిక వేత్తలకు మద్దతు ఇస్తున్నారు. ఖనిజాలను తనిఖీ చేయడం కోసమే అమిత్ షా ఇక్కడుకు వచ్చేది' అని అమిత్ షా పేర్కొన్నారు.

# ముంబయి ఉగ్రదాడుల్లో నా ప్రమేయం నిజమే

**పాకిస్థాన్కు నమ్మకమైన ఏజెంట్‌ని నేను దర్యాప్తులో రాణా సంచలన విషయాలు వెల్లడి!**

ముంబై : 2008 ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి తహవ్వుర్ రాణా దర్యాప్తు అధికారులకు కీలక విషయాలు చెప్పినట్లు తెలిసింది. ఉగ్రదాడిలో తన ప్రమేయం ఉన్నట్లు అతడు అంగీకరించాడని అధికారిక వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని పాకిస్థాన్ ఆర్మీకి నమ్మకమైన ఏజెంట్గా వ్యవహరించానని పేర్కొన్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ యుద్ధం సమయంలోనూ సీక్రెట్ మిషన్లో భాగంగా పాక్ సైన్యం తనను సౌదీ అరేబియాకు పంపిందని తహవ్వుర్ రాణా చెప్పినట్లు సమాచారం. తాను, తన స్నేహితుడు హెడ్లీ పాకిస్థాన్లోని ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో అనేక శిక్షణ సెషన్లలో పాల్గొన్నట్లు వెల్లడించాడు. ఈ ఉగ్ర సంస్థ పాక్ గూఢచార నెట్వర్క్గానూ పనిచేస్తుందని రాణా తెలిపాడు. ఉగ్రవాదుల ప్రణాళికలో భాగంగా తన సంస్థకు చెందిన ఇమిగ్రేషన్ సెంటర్ను ముంబయిలో ప్రారంభించడానికి తాను వచ్చానని గుర్తు చేశాడు. అందులో భాగంగానే పలు ఆర్థిక లావాదేవీలు సైతం చేశానని అతడు చెప్పాడు. ఆ సమయంలో ముంబయిలోని ప్రఖ్యాత రైల్వేస్టేషన్ ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ సహా పలు ప్రదేశాలను సందర్శించినట్లు అతడు తెలిపాడు. ముంబయి దాడుల్లో ఐఎస్ ఐ సహకారం కూడా ఉందని రాణా చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో వీలైనంత త్వరగా ఆయనను అదుపులోకి తీసుకోవడానికి ముంబయి పోలీసులు సైతం చర్యలు చేపట్టారు.

పాకిస్థాన్కు చెందిన కెనడా జాతీయుడైన తహవ్వుర్ రాణా 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ముంబయి దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్మైండ్గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించగా, అతడికి తహవూర్ రాణా సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్నపుడు అతడికి హెడ్లీ పరిచయం అయ్యాడు. ముంబయిలో ఉగ్ర దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉన్నట్లు తెలింది. దీంతో రాణా, హెడ్లీపై ఉగ్రదాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు.అయితే, 26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత అమెరికాలోని షికాగో ఎఫ్బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. లష్కర్-ఏ-తొయిబా తోపాటు డెన్మార్క్ వార్తా పత్రిక కార్యాలయాలపై దాడికి కుట్ర పన్నాడనే ఆరోపణల నేపథ్యంలో షికాగోలో అతడిని అరెస్టు చేశారు. అనంతరం లాస్ఏంజెలెస్లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్లో నిర్బంధంలో పెట్టగా, దాదాపు 14 ఏళ్ల పాటు అందులోనే ఉన్నాడు.మరోవైపు రాణాను తీసుకువచ్చేందుకు దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టిన భారత్, అతడిని తమకు అప్పగించాలంటూ పలుమార్లు కోరింది. దీంతో తనను



భారత్కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక న్యాయస్థానాల్లో రాణా అనేక పిటిషన్లు దాఖలు చేశాడు. ఒకేవిధమైన ఆరోపణలపై రెండుసార్లు ఎలా విచారిస్తారంటూ రాణా తరపు న్యాయవాదులు వాదించినా, కోర్టు తోసిపుచ్చింది. అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ కూడా భారత్కు రాణాను అప్పగించేందుకు అంగీకారం తెలపడంతో ఈ ఏడాది ఏప్రిల్లో అమెరికా అతడిని భారత్కు అప్పగించింది. ప్రస్తుతం అతడు జాతీయ దర్యాప్తు సంస్థ కస్టడీలో ఉన్నాడు. ఈ క్రమంలోనే ముంబయి సహా భారత్లోని వివిధ ఉగ్రదాడుల విషయంలో ఆయన పాత్రపై ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.




# ఆపరేషన్ సిందూర్ తర్వాత మన రక్షణ ఉత్పత్తులకు డిమాండ్

**డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కంట్రోలర్స్ కాన్ఫరెన్స్ లో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్**

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతీయ రక్షణ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. 2024లో ప్రపంచ సైనిక వ్యయం 2.7ట్రిలియన్ డాలర్లకు పైగా పెరిగిందన్నారు. భారత్ కోసం ఓ పెద్ద మార్కెట్ ఎదురుచూస్తోందని తెలిపారు. సోమవారం డీఆర్డీఓ భవనంలో డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ నిర్వహించిన కంట్రోలర్స్ కాన్ఫరెన్స్లో రాజ్నాథ్ సింగ్ మాట్లాడారు.

'ప్రపంచం ఇప్పుడు మన రక్షణ రంగం వైపు చూస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికులు చూపిన పరాక్రమం, అలాగే మన దేశీయ పరికరాల సామర్థ్యాన్ని ప్రదర్శించిన తీరు వల్ల ఇక్కడి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ప్రపంచంలోని కొన్ని దేశాల జీడీపీ కంటే భారత రక్షణ బడ్జెట్ ఎక్కువ. ప్రజలు కష్టపడి సంపాదించిన ఆదాయంలో గణనీయమైన భాగాన్ని రక్షణ మంత్రిత్వ శాఖకు కేటాయించినప్పుడు దానిని సమర్థవంతంగా వినియోగించే బాధ్యత కూడా పెరుగుతుంది. రక్షణ వ్యయం పెరగడం ఒక్కటే కాదు. దాన్ని సరైన లక్ష్యాల కోసం, సరైన సమయంలో, సమర్థంగా వినియోగించాల్సిన అవసరం ఉంది' అని రాజనాథ్ సింగ్ చెప్పారు.

2016లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన గవర్నమెంట్ ఈ–మార్కెట్ప్లేస్ పోర్టల్ నుంచి రక్షణ ఉత్పత్తుల కొనగోళ్లకు అనుమతి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని రాజ్నాథ్ సింగ్ ప్రశంసించారు. 'ఈ నిర్ణయం వల్ల పారదర్శకత, సమర్థత పెరుగుతుంది. అంతేకాదు సమగ్ర వేతన వ్యవస్థ, డేటాబేస్ నిర్వహణపై కూడా ఈ విభాగం పని చేస్తోందని తెలిసింది. ఇక శాంతంగా ఉన్నామంటే అది కేవలం ఒక భ్రమ మాత్రమే అని రాజ్నాథ్ సింగ్ అన్నారు. మనం ప్రశాంతంగా ఉన్న సమయాల్లో కూడా అనిశ్చితికి సిద్ధంగా ఉండాలి. ఆకస్మిక మార్పులు మన ఆర్థిక, కార్యచరణ పరిస్థితులను మారుస్తాయి. పరికరాల ఉత్పత్తిని పెంచడమే కాదు. ఆర్థిక విధానాల్లోనూ మార్పులు తీసుకురావాలి. నూతన సాంకేతికతకలతో ఎప్పటికప్పుడు వినూత్న పద్ధతుల్లో స్పందించగలిగేలా సిద్ధంగా ఉండాలి' అని రాజ్నాథ్ సింగ్ తెలిపారు.జులై 7 నుంచి 9 వరకు జరగనున్న ఈ కంట్రోలర్స్ కాన్ఫరెన్ను డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తోంది. సోమవారం ఈ సమావేశాన్ని రాజ్నాథ్ సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు, రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, ఫైనాన్షియల్ అడ్వైజర్ ఎస్జీ. దస్తీదార్, డిఫెన్స్ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్ మయాంక్ శర్మ పాల్గొన్నారు.

## బ్రిక్స్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లను తప్పుబట్టిన రష్యా




మాస్కో : బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని, వీటిని కొనసాగించే దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్లు విధిస్తానని యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. సరిగ్గా బ్రిక్స్ సమావేశం జరిగే సమయంలో వచ్చిన ఈ వార్నింగులను రష్యా కూడా తప్పుబట్టింది. ప్రపంచాన్ని ఒకేలా చూసే కొన్ని దేశాలు కలిసి, ఆయా దేశాల ప్రయోజనాల కోసం సహకరించుకునే ప్రత్యేకమైన గ్రూప్ బ్రిక్స్ అని రష్యా ప్రతినిధి డిమిత్రీ పెస్కోవ్ వివరించారు.

ఈ సహకారం ఎవరికీ వ్యతిరేకంగా కాదని, ఎప్పటికీ వేరే దేశాలకు వ్యతిరేకంగా బ్రిక్స్ పనిచేయదని చెప్పారు. అయితే బ్రిక్స్ దేశాలు కొన్ని 'అమెరికా వ్యతిరేక' విధానాలను తీసుకొస్తున్నాయని, వీటిని అమలుచేసే దేశాలపై 10 శాతం అదనపు టారిఫ్లు వేస్తానని ట్రంప్ హెచ్చరించారు. ఈ విషయంలో ఏ దేశానికీ మినహాయింపు ఉండదంటూ తన ట్రూత్ సోషల్లో ట్రంప్ పోస్టు చేశారు.

# హౌతీ రెబల్స్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు

**● హైజాక్కు గురైన నౌక ధ్వంసం ● హౌతీ స్థావరాలు పూర్తిగా ధ్వంసం**

హెూమెన్ః యెమెన్లోని హౌతీ తిరుగుబాటు దారులే లక్ష్యంగా ఇజ్రాయెల్ సోమవారం తెల్లవారుజామున భీకరదాడులు చేసింది. రెబల్స్ ఆధీనంలో ఉన్న ఓడరేవులు, వారి సౌకర్యాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది.

ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం జరుగుతున్న సమయంలో ఎర్ర సముద్రం కారిడార్లో 2023, నవంబర్లో వాహన రవాణా నౌక గెలాక్సీ లీడర్ను హౌతీలు స్వాధీనం చేసుకున్నారు. హైజాక్ చేసి తమకు అనుకూలంగా మలుచుకున్నారు. అంతేకాకుండా పెద్ద విజయంగా కూడా పేర్కొన్నారు. తాజాగా గెలాక్సీ లీడర్ను ఇజ్రాయెల్ ధ్వంసం చేసేసింది. హౌతీల ఆధీనంలో ఉన్న హెూదీడా, రాస్ ఇసా, సలీఫ్లోని హౌతీల ఆధీనంలో ఉన్న ఓడరేవులతో పాటు రాస్ కనాటిబ్ విద్యుత్ ప్లాంట్పై కూడా దాడి చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఈ ఓడరేవులను హౌతీ ఉగ్రవాదులు.. ఇరాన్ నుంచి ఆయుధాలను సరఫరా చేసుకోవడానికి ఉపయోగిస్తోంది. ఇజ్రాయెల్, దాని మిత్ర దేశాలపై ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించేందుకు రెబల్స్ ఉపయోగిస్తున్నట్లుగా ఐడీఎఫ్ తెలిపింది.

గెలాక్సీ లీడర్ నౌక ఇజ్రాయెల్ చెందినదిగా హౌతీ రెబల్స్ భావించి హైజాక్ చేశారు. రెండేళ్ల నుంచి రెబల్స్ ఆధీనంలోనే ఉంటుంది. ఈ నౌకను ఆధారంగా చేసుకుని ఉగ్రవాదులు.. ఇతర ఓడలపై దాడులు చేస్తున్నారు. దీనిపై రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎర్రసముద్రం పైనుంచి వెళ్తున్న నౌకలను ట్రాక్ చేసి దాడులు చేయడం మొదలు పెట్టారు. అయితే ఉగ్రవాదులకు అస్త్రంగా మారిన గెలాక్సీ లీడర్



నౌకను తాజాగా ఇజ్రాయెల్ పేల్చేసింది. దాడులు ప్రారంభం కాగానే అందులోంచి తిరుగుబాటుదారులు పారిపోయినట్లు సమాచారం. ఇక ఇజ్రాయెల్పై కూడా హౌతీ రెబల్స్ క్షిపణులు ప్రయోగించినట్లు తెలుస్తోంది.



# తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ఏర్పాటుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అధికారిక నివాసంలో అజయ్ దేవగణ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సినీ నిర్మాణంలో కీలకమైన యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియో, ఏఐ, ఇతర సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టూడియో నిర్మాణాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయి స్టూడియో నిర్మాణంతో పాటు సినీ పరిశ్రమలో వివిధ విభాగాలకు అవసరమైన నిపుణులను అందుబాటులోకి తెచ్చేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అజయ్ దేవగణ్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలను, వివిధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ రెడ్డి అజయ్ దేవగణ్కు వివరించారు. తెలంగాణ రైజింగ్కు సంబంధించి మీడియా, సినిమా రంగాలకు ప్రచారకర్తగా ఉంటానని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# జనమహోత్సవంగా... వనమహోత్సవం చేపట్టాలి

- ప్రకృతిని సంరక్షిస్తేనే అందరికీ అర్థవంతమైన జీవితం
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు
- రాజేంద్రనగర్ అగ్రి వర్సిటీలో రుద్రాక్ష మొక్క నాటి వనమహోత్సవం ప్రారంభించిన సీఎం రేవంత్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జనమహోత్సవంలా వనమహోత్సవం చేపట్టాలని, ఈ ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని లిరాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. రుద్రాక్ష మొక్క నాటి కార్యక్రమాన్ని అధికారికంగా లిసీఎం రేవంత్ రెడ్డిలి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడంలోనే అర్థవంతమైన జీవితం ఉందన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా మహత్తరమైన ఈ వనమహోత్సవం ప్రొగ్రాంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటడం, చెట్లను పెంచడం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయంలోనే ఉందని ఆమె గుర్తు చేశారు. అందుకే, మన పెద్దలు వృక్షో రక్షతి రక్షితః అని చెప్పేవారన్నారు. మొక్కలు నాటి, చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయన్నారు. మొక్కల పెంపకం, వాటి పరిరక్షణ ఆవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ప్రజల్లో మరింత చైతన్యం రావాలని సంకల్పంతో వనమహోత్సవం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, జీవజాలం మనుగడకు చెట్లు, మొక్కలే కీలక ఆధారం అన్నారు మంత్రి కొండా సురేఖ. జీవజాలానికి, వనాలకు విడదీయరాని అనుబంధం ఎంతో ఉందని చెప్పారు. కొంతమంది మొక్కలను, చెట్లను తమ స్వలాభం కోసం నాశనం చేస్తూ మనిషి ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నారని, ఇది ఎంతమాత్రం సహేతుకం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా ఉద్యమించాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

పర్యావరణ ప్రాముఖ్యత, పర్యావరణంతో మనిషికి ఉన్న అనుబంధం, పర్యావరణ సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణను అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. చెట్లను సంరక్షించుకోకపోతే తలెత్తే విపత్కర పరిస్థితులను ఈ వనమహోత్సవం సందర్భంగా మనమంతా మననం చేసుకోవాలని కోరారు. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో చెట్లు నానాటికీ అంతరించి పోతున్నాయన్నది భయంకరమైన సత్యమని గుర్తు చేశారు. భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో ఇప్పటికే చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. పర్యావణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతామన్నారు మంత్రి కొండా సురేఖ. మానవ మనుగడకు జీవనాధారాలైన గాలి, ఆహారానికి ఆలవాలమైన చెట్లను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మరోసారి గుర్తు చేశారు. మానవాళి మనుగడకు, భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా జీవించడానికి అడవులను సంరక్షించుకోవాల్సిన అత్యయిక పరిస్థితి నెలకొందన్నారు. చెట్లను కాపాడుకుంటేనే వన్య ప్రాణులు బాగుంటాయని, జీవవైవిధ్యం కూడా వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు కూడా తమవంతు సహకారం అందిస్తేనే మొక్కల పెంపకం, చెట్ల పరిరక్షణలో మరింత వృద్ధి నమోదవుతుందన్నారు. ఇందుకోసం ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు మంత్రి కొండా సురేఖ. వనమహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములైన అటవీశాఖ ఉద్యోగులు, మున్సిపల్, పంచాయతీరాజ్ ఎంప్లాయిస్, స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్నీ జిల్లాల్లో స్థాయి పర్యవేక్షణ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించి ఈసారి కూడా వనమహోత్సవం పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. వన మహోత్సవం సమయంలో మొక్కలు నాటినవి, రోజువారీ సమాచారాన్ని పొందేందుకు జిల్లా అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకొని %+ఖీవీ×ూ% వెబ్సైట్ లో అప్ లోడ్ చేయాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చేద్దామన్నారు. ఇందుకోసం అందరి సహకారం తప్పక అవసరమని చెప్పారు. నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో అన్ని విభాగాల అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ముందుకు వెళ్ళాలన్నారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా 19.04 కోట్లు నాటామన్నారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయ్యామని, అయితే, ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలన్నారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. పతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని, ప్రజలు అడిగిన మొక్కలను అందజేయాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలు ఇవ్వాలని చెప్పారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటాలన్నారు. ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం ప్రతీ సంవత్సరం ఘనంగా జరుపుకునే పండగ అన్నారు. ప్రకృతి విధ్వంసం నుంచి పర్యావరణాన్ని కాపాడేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమం అని చెప్పారు. గత ఏడాది ఇదే మాసంలో హన్మకొండలో ముఖ్యమంత్రి, తాను అటవీ శాఖ మంత్రి హోదాలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించామని గుర్తు చేశారు. ఈ ఏడాది మొక్కల పెంపకం టార్గెట్ 18.02 కోట్లుగా నిర్ణయించామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ ఏడాది వనమహోత్సవం విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 14,355 నర్సరీలలో 20 కోట్ల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈసారి గౌడ సోదరులకు లబ్ధి చేకూరే విధంగా... ఈత, తాటి తోటలకు తగిన ప్రదేశాలలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందులో పంచాయతీరాజ్, ఎక్సైజ్ విభాగాలు సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు టీ. ప్రకాశ్ గౌడ్, కాలే యాదయ్య, ఎంపీ మల్లు రవి, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, వ్యవసాయ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, అటవీ అధికారులు, వర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూపుల్లో భారీ అవినీతి

- ఒక్కొక్క గ్రూపు సభ్యురాల నుంచి రూ. 1 లక్ష రుణానికి దాదాపు రూ.5,000 వసూళ్లు
- పలనాడు జిల్లాలో 36వేల గ్రూపు లు 3,60,000 మంది సభ్యులు
- లంచాల రూపంలో దాదాపు రూ. 180 కోట్లు వసూళ్లు
- ఏసీబీ విచారణ జరపాల్సిన అవసరం ఉంది



ఏపి బ్యూరో : పల్నాడు జిల్లాలో డ్వాక్రా (స్వయం సహాయక సంఘాలు) గ్రూపుల పేరిట భారీ అవినీతి జరుగుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మహిళల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం ఏర్పాటైన ఈ సంఘాలు అధికారులు, బ్యాంకర్లు, సమైక్య నాయకులు, యానిమేటర్ల చేతుల్లో అవినీతి కేంద్రాలుగా మారాయని పిర్యాదులు వస్తున్నాయి. ఒక్కో సభ్యురాలి నుంచి అత్యధికంగా రూ.5,000 వరకు లంచంగా వసూలు చేస్తూ, ఒక్కో గ్రూపు నుంచి రూ.50,000 వరకు సేకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో మొత్తం 36,000 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ఒక్కో గ్రూపులో సగటున 10 మంది సభ్యులు ఉన్నట్లు భావిస్తే, మొత్తం సభ్యుల సంఖ్య సుమారు 3,60,000గా అంచనా వేయవచ్చు. వీటిల్లో సుమారు 10 శాతం నకిలీ గ్రూపులు (అంటే 3,600గ్రూప్ లు), 19శాతం పనిచేయని గ్రూపులు 6,840 ఉండవచ్చని అంచనా ఉంది. డ్వాక్రా గ్రూపులకు సాధారణంగా బ్యాంకులు రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తున్నాయి. పల్నాడు జిల్లాలో 36,000 గ్రూపులకు సగటున రూ.7 లక్షల రుణం మంజూరైనట్లు భావిస్తే, మొత్తం రుణాల విలువ దాదాపుగా రూ.25,200 కోట్లు. ఈ రుణాలు సక్రమంగా చెల్లించే గ్రూపులకు 7శాతం వడ్డీ రాయితీలు అందుతున్నాయి. అయితే నకిలీ మరియు పనిచేయని గ్రూపుల ద్వారా ఈ రుణాలు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

**అవినీతి వసూళ్ళు**

ఒక్కో సభ్యురాలి నుంచి రూ.5,000 లంచం వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఒక గ్రూపులో సగటున 10 మంది సభ్యులు ఉంటే, ఒక్కో గ్రూపు నుంచి రూ.50,000 వసూలవుతుంది. పల్నాడు జిల్లాలో 36,000 గ్రూపులు ఉన్నాయి కాబట్టి దాదాపు రూ.180 కోట్లు యానిమేటర్లు, సమైక్య నాయకులు, మెప్మా అధికారులు, బ్యాంకర్ల మధ్య పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ నాయకుల సమక్షంలో ఈ వసూళ్ళు బలవంతంగా జరుగుతున్నాయనే అభియోగాలు ఉన్నాయి. ఫిర్యాదు చేయటానికి సభ్యులు భయపడుతున్నారని సమాచారం ఉంది.

**నకిలీ, పనిచేయని గ్రూపుల సమస్య**

ఒక అంచనా ప్రకారం 3,600 నకిలీ గ్రూపులు (10శాతం) మరియు 6,840 వినియోగంలో లేని గ్రూపులు (19శాతం) ఉండవచ్చు. ఈ గ్రూపుల పేరిట తీసుకున్న రుణాలు సొంత ప్రయోజనాలకు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. నకిలీ గ్రూపుల ద్వారా సుమారు రూ.2,520 కోట్లు, పనిచేయని గ్రూపుల ద్వారా రూ.4,788 కోట్లు రుణాలు దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది.

**చర్యలు**

మెప్మా (మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్) డిపార్ట్మెంట్లో ఈ అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం ఇంతవరకు కఠిన చర్యలు తీసుకోలేదు. గతంలో ఆంధ్రప్రదేశ్లో యాంటీ-కరప్షన్ బ్యూరో కొన్ని దాడులు నిర్వహించినప్పటికీ, ఫలితాలు సంతృప్తికరంగా లేవు. పల్నాడు జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఇన్చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్గా కె.హీరాలాల్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఈ సమస్యపై ఆయన దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. డ్వాక్రా గ్రూపులు మహిళల సాధికారతకు సాధనంగా ఉండాల్సినవి, అవినీతి కేంద్రాలుగా మారడం బాధాకరం. పల్నాడు జిల్లాలో 36,000 గ్రూపుల్లో అంచనా ప్రకారం 3,600 నకిలీ గ్రూపులు, 6,840 పని చేయని గ్రూపులు ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఆడిట్ నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది. నకిలీ గ్రూపులను రద్దు చేసి, రుణాల దుర్వినియోగాన్ని అరికట్టడం ద్వారా సభ్యులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సొంత చెల్లెలికి రక్షణ ఇయ్యలేని కేటీఆర్

- ఆదివాసి ఆడకూతురుతో నీకెందుకు
- మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి సీతక్క ఫైర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సొంత చెల్లెలికి రక్షణ ఇయ్యలేని నువ్వు ఆదివాసి ఆడబిడ్డతో నీకెందుకు అంటూ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కేటీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా వాజేడు మండలం నాగారం గ్రామంలోని ఐటీడీఏ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొనే ముందు మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క సొంత చెల్లికి రక్షణ ఇయ్యలేని కేటీఆర్.. ఆదివాసీ ఆడ కూతురుతో నీకెందుకు.. నాశనం అయిపోతావు ములుగు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తట్టుకోలేక బీఆర్ఎస్ కుట్రలు చేస్తోంది కేటీఆర్ ప్రొద్బలంతోనే ములుగు నియెజకవర్గంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఎన్నికల ముందు నన్ను ఓడించేందుకు కోట్లు ఖర్చు పెట్టారు కానీ ములుగు నియోజకవర్గ ప్రజలు నన్ను నమ్మి గెలిపిస్తే అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నాను అట్టడుగు వర్గాల బిడ్డల నాయకత్వాన్ని దొరలు సహించలేకపోతున్నారు.

దురంకారంతో, దొరంకారంతో నాలాంటి అట్టడుగు వర్గాల బిడ్డను టార్గెట్ చేస్తూ రాజకీయాలు చేస్తున్నారు పక్క నియోజకవర్గాల నుంచి లీడర్లను దింపి ధర్నాలు చేయిస్తున్నారు నా మీద తప్పుడు ఆరోపణ చేసిన వాళ్ళు ఎవరూ బాగుపడలేదు నా మీద అలిగేషన్ చేస్తే మీ బిడ్డ జైలుకు వెళ్లింది నేను ఎవరి జోలికి వెళ్ళను నా జోలికొస్తే ఆ తల్లి సమ్మక్క దయతో రాజకీయంగా సర్వ నాశనం అవుతారు తన ఫోన్ ట్యాప్ చేశారని నీ సొంత చెల్లెలే బాధపడుతుంది కేటీఆర్.

**సొంత చెల్లి ఫోనును ట్యాప్ చేసిన నీకు నీతి ఉందా?**

సొంత చెల్లిని వేధించిన కేటీఆర్ కు ఆదివాసి అటవిబిడ్డ ఒక్క లెక్కనా అందుకే నా మీద దొంగ లేఖలు రాయిస్తు నా ఇమేజ్ ను దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారు సొంత చెల్లికి రక్షణ ఇయ్యలేని వాడివి.. ఆడ కూతురుతో నీకెందుకు నాశనం అయిపోతావ్. చావులపై రాజకీయాలు చేయడమే బీఆర్ఎస్ పని తెలంగాణ ఉద్యమ సమయంలో రెచ్చగొట్టి పేదలను చావులపాలు చేశారు.. వీళ్ళు మాత్రం దర్జాగా బతికారు తెలంగాణ ఉద్యమ సమయంలో అదే చేశారు..ఇప్పుడు అదే చేస్తున్నారుబీఆర్ఎస్ తీరును ప్రజలు గమనిస్తున్నారు టిఆర్ఎస్ ప్రేరేపించడం వల్లే గతంలో నాగయ్య అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు బీఆర్ఎస్ హయాంలో పేదలకు ఇండ్లివ్వకలేదు మేం ఇస్తే ఓర్వలేకపోతున్నారు అన్ని నియోజకవర్గారల్యలో 3500 ఇండ్లు ఇస్తే....నా నియోజకవర్గంలో 5 వేల ఇండ్లను మంజూరు చేయించాను బీఆర్ఎస్ నాయకులు దర్జాగా ఇల్లు నిర్మించుకున్నారు కానీ పేదలకు ఇండ్లు ఇవ్వలేదు. మీ హయాంలో వేల మంది మా కార్యకర్తలపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు పెట్టి వేధించారు మేము అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ కార్యకర్తల మీద కేసులు నమోదు చేయలేదు పదేళ్లలో రైతులు నష్టపోతే నయా పైసా పరిహారం ఇవ్వలేదు మా ప్రభుత్వం విత్తన కంపెనీల మెడలు వంచి రూ. ఐదు కోట్ల నష్టపరిహారాన్ని రైతులకు అందిస్తున్నాం. రైతులను ఆదుకునే కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు డ్రామాలు చేస్తున్నారు మాలాంటి బిడ్డలు ఎదగొద్దు అని దొరలు కుట్రలు పన్నుతున్నారు దోరల కుట్రలను తిప్పికొడుతాం. ఎస్ హెచ్ జి సభ్యుల ప్రమాద బీమా 2029 వరకు పొడిగింపు. మహిళా స్వయం సహాయక బృందాల సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడగిస్తూ జీవో జారీ స్త్రీ నిధి ద్వారా బీమా అమలు కొనసాగించాలని ఆదేశాలు జారి చేసిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అమల్లోకి వచ్చిన ప్రమాద బీమా ప్రమాద వశాత్తు మరణించిన సభ్యులకు రూ.10 లక్షల బీమా కష్టకాలంలో ఎస్ హెచ్ జి కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఇప్పటికి 409 మందికి ప్రమాద బీమా మంజూరు ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో చేరుతున్న మహిళలు ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యుల చేరిక ఈ నేపథ్యంలో ప్రమాద బీమా ను మరో నాలుగేళ్ల పాటు పొడగిస్తూ జీవో జారీ ప్రమాద బీమాను ను మరో నాలుగేళ్ల పాటు పొడగిస్తూ జీవో ములుగు జిల్లా వాజేడు మండలం నాగారం గ్రామంలోని ఐటీడీఏ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో విత్తన రైతులకు పరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి సీతక్క.

# ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

- క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి
- ఒలింపిక్స్లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి..
- క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి
- కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్నగర్లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# ఆగస్టు 7న గోవాలో జాతీయ ఓబిసి మహాసభ

- ఈనెల జూలై 21 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లుపై చర్చించాలి
- పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి
- దేశంలో సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలి
- రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచుకునే అధికారం రాష్ట్రాలకే కల్పించాలి
- మహిళా బిల్లులు బిసి మహిళలకు సబ్ కోట కల్పించాల్సిందే
- దేశవ్యాప్తంగా జరిగే కులగణనపై వెంటనే మార్గదర్శకాలు రూపొందించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ అధ్యక్షులు కేసన శంకర్రావుల వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి బీసీ డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తు కార్యచరణను దేశవ్యాప్తంగా రూపొందించడానికి వచ్చేనెల ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలో జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు లు వెల్లడించారు నేడు తిరుపతి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా జాజుల శ్రీనివాస్ గౌడ్ కేసన శంకర్ రావు లు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల జూలై 21 నుండి ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుందన్న ఈ సమావేశలలోనే బీసీ బిల్లు పై చర్చించి చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టాలని వారు డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా బీసీ సంఘాలుగా తాము చేసిన మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం జనగణన తో పాటు కులగనన చేయడానికి ముందుకు రావడానికి స్వాగతిస్తున్నామని ఇదే సమయంలో కులగన్నకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించి కులగన్న 2026 లోనే పూర్తి చేసి మహిళా బిల్లులు బీసీ మహిళలకు సబ్ కోట జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, కులగనన ఆధారంగా జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వలన విద్యా, ఉద్యోగాల లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని దీనిని సరిదిద్దే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని వారు కోరారుదేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను చర్చించి బీసీ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 7న గోవా రాష్ట్రంలోని డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో జాతీయ ఓబీసీ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ మహాసభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారితో సహా కేంద్ర మంత్రులను వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్ష పార్టీల అధ్యక్షులను అలాగే జాతీయస్థాయి నేతలను ఆహ్వానించనున్నట్లు వారు తెలిపారు. ఆగస్టు 7న జరిగే జాతీయ ఓబీసీ మహాసభలు జాతీయ స్థాయి ఓ బి సి ఉద్యమాన్ని పటిష్ట పరచడానికి మండల తరహాలో మరో ఉద్యమాన్ని దేశంలో తీసుకురావడానికి బీసీలంతా సిద్ధం కావాలని క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బినేని రఘుపతి, సోమశేఖర చారి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్స్ వస్తున్నాయి... డోంట్ వర్రీ..!

- సస్యరక్షణలో డ్రోన్లు
- పంట పొలాలపై పిచికారి డ్రోన్లు. మేలు
- ఖరీఫ్ లోనే విస్తృత పరిశోధనలు
- 6 గంటల్లో 30 ఎకరాల్లో పిచికారి



ఏపి బ్యూరో : ఇంట్రో........ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయి. పంటల సాగులో కూలీల ఖర్చులు తగ్గించి రైతుకు అదనపు ఆదాయం దక్కేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా సస్యరక్షణలో డ్రోన్లు ఉపయోగించబోతున్నారు. మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా పంట పొలాలపై మందులు పిచికారిలో డ్రోన్లు భాగస్వామ్యం కాబోతున్నాయి. 6 గంటల్లో 30 ఎకరాల పంటపై సస్యరక్షణ మందులు పిచికారి చేయబోతున్నారు. సస్యరక్షణకు భారీగా ఖర్చులు చేసి పెట్టుబడుల భారంతో నలిగిపోతున్న రైతాంగానికి భవిష్యత్తులో డ్రోన్ తో పిచికారి మేలు కలిగించబోతోంది. కీటక శాస్త్ర విభాగంలోని సీనియర్ శాస్త్రవేత్తలు డ్రోన్ పరికరం తయారీలో పాత్ర పోషిస్తున్నారు. ఒక కూలీ కి రోజుకు రూ. 400 ఖర్చు అవుతుండగా ఒక కూల్ చేసే పని పది నిమిషాల్లోనే డ్రోన్ పూర్తి చేస్తుంది. తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయాన్ని బయటపడేయాలి. రైతులు సేద్యం చేసి ఉరేసుకొనే స్థితి మారాలి. దీనికి ఆ?ధునిక వ్యవసాయం ఒక్కటే పరిష్కారం. దీని కోసం సాంకేతిక పరిజ్ఞానంతో శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో (ఆర్ఏఆర్ఎస్) ఈ రంగంలో గణనీయమైన విజయాలు సాధించింది. ఇందులో అతి ముఖ్యమైనది డ్రోన్లతో సస్యరక్షణ. దీని వల్ల భవిష్యత్తులో ఉమ్మడి గుంటూరు జిల్లా రైతులకు ప్రయోజనం కలుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

వ్యవసాయంలో పాత పద్ధతులు మారాలి. అప్పుడే రైతులు కొత్త సవాళ్లను అధిగమించగలరు. ఈ దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేస్తున్నారు. వ్యవసాయంలో సస్యరక్షణ ఒక ముఖ్యమైన విషయం. ఇందులో కూలీల ఖర్చు భారీగా ఉంటుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక ప్రత్యేకతల వల్ల రైతులు వ్యవసాయంలో ఇబ్బందుల్లో ఉన్నారు. సస్యరక్షణకు భారీగా ఖర్చు చేసి పెట్టుబడుల భారం కింద నలిగిపోతున్నారు. దీనికి పరిష్కారంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డ్రోన్లను వినియోగించడానికి పరిశోధనలు చేస్తున్నారు. కొత్త వంగడాల రూపకల్పనలో, కొత్త వ్యవసాయ పనిముట్ల తయారీలో రాష్ట్రంలో కొన్ని వ్యవసాయ పరిశోధన ప్రాంతాలకు (ఆర్ఏఆర్ఎస్కు) దేశవ్యాప్త గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుసంధానంగా రాష్ట్రీయ కృషి విజ్ఞాన యోజన పథకం కింద తక్కువ ఖర్చుతో డ్రోన్లను ఉపయోగించి, తక్కువ సమయంలోనే ఎక్కువ విస్తీర్ణంలోని పంటకు క్రిమిసంహారక మందులు స్ప్రే చేసేందుకు కొన్ని జిల్లాల్లో ప్రయోగాలు జరుగుతున్నాయి. ఆర్ఏఆర్ఎస్ అధికారుల నేతృత్వంలో కీటక విభాగం సీనియర్ శాస్త్రవేత్త ల ఆధ్వర్యంలో డ్రోన్ల వినియోగంపై విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి.

**6గంటల్లో 30 ఎకరాలకు పురుగుమందులను**

డ్రోన్ వినియోగంతో ఏ సమయంలోనైనా, ఏ పంటకైనా సులభంగా స్ప్రే చేయవచ్చు. తక్కువ ఖర్చుతో.. అంటే ఒక కూలీకి ఇచ్చే రూ.400తో ఒక ఎకరానికి కేవలం 10నిమిషాల్లో స్ప్రే పూర్తి చేయవచ్చు. డ్రోన్లతో అన్ని రకాల పురుగు, కలుపు మందులు, ఆర్గానిక్ ద్రవణాలు, నీటిలో కరిగే ఎరువులను కూడ స్ప్రే చేయవచ్చు. కేవలం 6గంటల్లో 30ఎకరాల పంటకు స్ప్రే చేయవచ్చని శాస్త్రవేత్తల పరిశోధనల్లో వెల్లడైంది. సాధారణంగా ఎకరా పొలానికి పురుగు మందులు పిచికారి చేయాలంటే 200 లీటర్లు నీరు అవసరం. అయితే డ్రోన్ ద్వారా కేవలం 10నుంచి 14లీటర్ల నీరు మాత్రం సరిపోతుంది. ఏ పంట మీద అయినా సరే 2-3 అడుగుల ఎత్తులో పొలమంతా సమానంగా స్ప్రే చేయడం డ్రోన్లతోనే సాధ్యమని వెల్లడైంది. పిచికారిలో 95శాతం నీటిని, 95శాతం సమయాన్ని, 25-40శాతం మందు ద్రావకాన్ని ఆదా చేస్తూ, తద్వారా పెట్టుబడి ఖర్చును కూడ తగ్గించుకోవచ్చని రుజువైంది. మందు మోతాదు 4వంతు తగ్గడం వల్ల పర్యావరణానికి కలిగే కాలుష్యాన్ని కూడ నివారించవచ్చు. వరిలాంటి పంటల్లో కూడ సుడిదోమలాంటి మొండి పురుగులను డ్రోన్ పిచికారి ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చు. పురుగుల మందుల వాడకం ద్వారా రైతుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు, దుష్ప్రభావాల నుంచి తప్పించవచ్చు. విస్తృత పరిశోధనలు జరుగుతున్న నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో సాగయ్యే వివిధ పంటలపై ఆశించే క్రిమి కీటకాల నివారణకు తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, తక్కువ నీటితో పురుగు మందుల పిచికారి చేసి రైతుల్లో అవగాహన పెంచేందుకు శాస్త్రవేత్తలు కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. డ్రోన్ పనిచేసే విధానాన్ని కూడా శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. జీపీఎస్, ఆటో పైలెట్ సహాయంతో రిమోట్ ద్వారా లేదా ఎల్సీడీ మొబైల్లో అగ్రిమీట్ అగ్రి అసిస్టెంట్ యాప్ ద్వారా ముందుగా పొలంపైన సెట్ చేసిన ఎత్తులో నిర్దిష్టమైన వేగంతో, నిర్దిష్టమైన దిశలో పిచికారి చేసేందుకు డ్రోన్కు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తారు. ప్రస్తుత మార్కెట్లో స్థాయిని బట్టి ఒక డ్రోన్ ధర రూ.3 నుంచి రూ.12 లక్షల వరకు అందుబాటులో ఉన్నాయి. 12-16వేల ఎంఎహెచ్ లిథియం పాలిమార్ బ్యాటరీతో 10లీటర్ల డ్రమ్ము, ఒక జత బ్యాటరీతో డ్రోన్ బరువు 13 కేజీల వరకు ఉంటుంది. ఒకసారి ఒక జత బ్యాటరీతో ఒక ఎకరానికి కేవలం 10 నిమిషాల్లో పిచికారి పూర్తి చేయవచ్చు. సిగ్నల్ పోయిన, మందు అయిపోయాన, బ్యాటరీ తగ్గిపోయిన, పిచికారి పూర్తయినా డ్రోన్ మొదట ఉన్న చోటకే తిరిగి వస్తుంది. డ్రోన్ ద్వారా పిచికారి పూర్తి చేసినది, ఇంకా చేయాల్సింది, చేస్తున్న ప్రదేశాన్ని మొబైల్ యాప్లో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో చూడవచ్చు. దీన్ని సులభంగా వినియోగించడానికి వీలుగా ఒక పైలెట్ (ఆపరేట్ చేయడానికి, ల్యాండింగ్, డ్రోన్ తప్పిపోకుండా శాస్త్రీయ శిక్షణ పొందిన వ్యక్తి) రీచార్జ్ చేస్తూ, బ్యాటరీలు మార్చడానికి ఒక వ్యక్తి, మ్యాపింగ్ చేయడానికి ఒక వ్యక్తి అవసరం. దీన్ని వినియోగించే వ్యక్తికి ప్రభుత్వ క్లియరెన్స్తో పాటు డీజీసీఏ వారి నుంచి అనుమతి తప్పనిసరి.

**రైతులకు ఎంతో ఉపయోగకరం**

డ్రోన్ స్ప్రే రైతులకు ఎంతో మేలు చేస్తుంది. రైతులకు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాం. డ్రోన్ వినియోగం ద్వారా పురుగు, తెగుళ్లు కనిపించిన వెంటనే పిచికారి చేసి వ్యాప్తిని అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మొక్కలకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా, పొలంలో దిగకుండా దూరం నుంచే సమర్థవంతంగా పిచికారి చేయవచ్చు. డ్రోన్తో పిచికారి వల్ల యువతకు కూడ ఉపాధి దొరుకుతుంది. పరిశోధనల ఫలితాలను విశ్వ విద్యాలయానికి నివేదించిన అనంతరం స్థానికంగా రైతులకు డ్రోన్ స్ప్రే సేవలను బాడుగ రూపంలో అందించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



# బౌద్ధమత అధిపతి

# దలైలామా




ఆధ్యాత్మికతపై, రాజకీయాలపై అణచివేతపై వినిపించే గళం
శాంతి ప్రవచనాలతో శాంతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటింపు

**ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, టిబెటన్ బౌద్ధమత అధిపతి, 14 వ దలైలామా టెన్జిన్ గయాట్సో పుట్టిన రోజు ఇటీవల జరుపుకున్నారు. ఆయన గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యావత్ ప్రపంచానికి దలై లామా సుపరిచితులే అని చెప్పొచ్చు. ఆధ్యాత్మికతపై, రాజకీయాలపై, ప్రంపచంలో వెలుగుచూస్తున్న అణచివేతపై గళం విప్పిన గొప్ప వ్యక్తి దలైలామా. తన పూర్వీకుల మాదిరిగా కాకుండా.. తెలిసిన విషయాన్ని ప్రపంచ సంక్షేమం కోసం వినియోగించాలని తపించిన మహానుభావుడు. శాంతి సందేశాన్ని విశ్వ వ్యాప్తం చేయాలని కంకణం కట్టుకున్నారు దలై లామా. ఈ నేపథ్యంలోనే అనేక పుస్తకాలు రచించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక సభలు, సమావేశాల్లో పాల్గొని శాంతి ప్రవచనాలు పలికారు. శాంతి యొక్క గొప్పదనాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. దలైలామా ఇచ్చే ప్రసంగాన్ని ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది వింటారు. దలైలామా గురించి మరిన్ని వివరాలు ఓ సారి పరికిస్తే....**

మెక్లియోడ్ గంజ్లో నివాసం ఉంటుంన్న దలైలామా.. టిబెటన్ బౌద్ధమత ఆధ్యాత్మిక అధిపతిగా, 14వ దలైలామాగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ ఆధ్యాత్మిక గురువు కు సంబంధించిన ఆసక్తికరమైన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. బుద్ధుడి బోధలనే జీవన విధానంగా ఏర్పరుచుకుని ఓ మతం ఏర్పడింది. ఇతర మతాలలాగానే అది కూడా రకరకాల మార్పుచేర్పులను ఇముడ్చు కుంది. ఎంతగా విస్తరించిందో అన్ని శాఖలుగా విడిపోయింది. హీనయానం, మహాయానం, వజ్రయానం లాంటి శాఖలు ఏర్పడ్డాయి. ఇక ప్రాంతాలు, గురువులను బట్టి జెన్, టిబెటన్ లాంటి విభాగాలు మొదలయ్యాయి. ఆ టిబెటన్ బౌద్ధానికి గురువే దలైలామా. అది కేవలం టిబెట్కు మాత్రమే పరిమితం కాదు! భూటాన్, మంగోలియా, నేపాల్తో పాటుగా హిమాలయ పరిసర ప్రాంతాలైన అరుణాచల్ప్రదేశ్, లద్ధాఖ్ ప్రజలలో ఈ టిబెటన్ బౌద్ధం పట్ల విశ్వాసం ఎక్కువే. బౌద్ధంలో ఉన్న హీనయాన, వజ్రయాన తత్వాలతో పాటుగా స్థానిక ఆచారాలను అన్వయించుకోవడం టిబెటన్ బౌద్ధానికి ఉన్న ప్రత్యేకత. అదే దాని బలం కూడా!

**నాయకుడుగా దలైలామా!**



టిబెటన్ బౌద్ధానికి రెండువేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఎన్నో ప్రభావాలను తట్టుకుంటూ, కొన్నిటిని తనలో ఇముడ్చుకుంటూ శతాబ్దాల తరబడి మార్పు చెందిన నేపథ్యం ఉంది. సిల్క్రూట్ ప్రయాణాలు, భారతీయ గురువులు, మంగోల్ దండయాత్రలు%ూ% ఇలా ఎన్నో సందర్భాల తర్వాత 14వ శతాబ్దానికి అది నిర్దిష్టమైన మతంగా స్థిరపడింది. వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న టిబెటన్ బౌద్ధులను ఒకటి చేసేందుకు, వారికి దిశానిర్దేశం చేసేందుకు%ూ% ఒక పీఠాధిపతిని కనుగొనే ప్రయత్నం మొదలైంది. ఇది కేవలం ఓ ఆలోచన మాత్రమే కాదు. నిర్వాణం అందుకున్న బౌద్ధులు మనుషుల మీద కరుణతో తిరిగి వస్తారని నమ్మకం. బుద్ధుని ఆ కరుణా రూపాన్ని అవలోకితేశ్వరుడిగా కొలుస్తారు. ఆ అవలోకితేశ్వరులను గుర్తించి తమకు నాయకులుగా ఎంచుకునే ప్రయత్నమే దలైలామా ఎంపిక. దలై అంటే సంద్రం, లామా అంటే గురువు. చాలా చిత్రమైన పేరే. సముద్రం అంత విజ్ఞానం ఉన్న గురువు అనో, సంద్రంలా అన్నిటినీ తనలో ఇముడ్చుకుంటారనో, దానంత గంభీరమైన వ్యక్తి అనో%ూ% రకరకాల అన్వయాలు చేసుకోవచ్చు. 14వ శతాబ్దంలో మొదలైన ఈ ఆచారం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఆ పరంపరలో 14వ గురువే నేటి దలైలామా!

**ఎంపికే అనూహ్యం!**

ఒక దలైలామా చనిపోయిన తర్వాత తిరిగి ఎక్కడ జన్మించాడో తెలుసుకోవడానికి చాలా సుదీర్ఘమైన ప్రక్రియ ఉంటుంది. ప్రకృతి అందించే ఎన్నో శకునాలు, సూచనల ఆధారంగా బౌద్ధ ప్రతినిధులు సుదూరతీరాల వర కూ వెళ్లి, లామా కోసం వెతుకుతారు. అలా వెతుకుతూ వెళ్లిన ప్రతినిధులకు ఓ మారుమూల ప్రాంతంలో ఉన్న రైతు కుటుంబం ఆసక్తి కలిగించింది. ఆ రైతుకు పుట్టిన 16 మంది పిల్లలలో తొమ్మిదిమంది చనిపోయారు. చావును జయించిన మిగతా పిల్లల్లో ఒకరు అనూహ్యంగా కనిపించాడు. మారువేషంలో వెళ్లిన ప్రతినిధులను గుర్తుపట్టడం, 13వ లామాకు సంబంధించిన వస్తువులను పోల్చుకోవడం లాంటి చర్యలతో అతనే లామా అనే నమ్మకం కలిగింది. నిజానికి ఇది తనకో విజయం. కానీ పీఠాధిపత్యం కంటే ముందే తనను కష్టాలు పలకరించాయి. ఓ స్థానిక నాయకుడి కన్ను ఈ ఎంపిక మీదపడింది. తను పాలించే చోట పుట్టినవాడు లోకానికి అవసరమయ్యాడు అనే ఆలోచన ఆత్యాశ కలిగించింది. భారీగా డబ్బులు ముట్టచెబితే కానీ అతణ్ని వదలనని కూర్చున్నాడు. చివరికి టిబెట్ ప్రభుత్వం నుంచి అనుకున్నంత డబ్బు రాబట్టుకున్నాడు.

**పంచన్లామా రహస్యం**

టిబెటన్ బౌద్ధంలో దలైలామా తర్వాతి స్థానంలో ఉండే వ్యక్తి పంచన్ లామా. పంచన్ అంటే గొప్ప పండితుడు అని అర్థం. 17వ శతాబ్దం నుంచి ఈ పరంపర మొదలైంది. మత గురువుగానే కాకుండా తదుపరి దలైలామాలను ఎంచుకోవడంలో వీరిది ముఖ్యపాత్ర. పంచన్ లామా ఎంపికలో కూడా చైనా జోక్యం ఉంటుంది. బంగారుపాత్రలో లాటరీ ద్వారానే వారిని ఎంచుకోవాలని పట్టుబడుతున్నది. ఇంత జరిగినా పంచన్ లామాల ఉనికి కూడా వివాదాస్పదంగా మారుతున్నది. పదో పంచన్లామా నేపాల్ మీద జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా ఓ ఉపన్యాసం ఇచ్చిన రోజే అనుమానాస్పదంగా చనిపోయారు. ఆయన తర్వాత 11వ పంచన్ లామాను ఎన్నుకున్నారు. చైనాను సంప్రదించకుండానే ఈ ప్రక్రియ ముగించడంతో%ూ% ఎంపిక జరిగిన మూడు రోజులకే ప్రభుత్వం ఆయనను కిడ్నాప్ చేసింది. ఎవరు ఎంతగా మొత్తుకున్నా, తను ఎక్కడ ఉన్నారో చెప్పలేదు. 2020లో అంతర్జాతీయ ఒత్తిడికి తలొగ్గి ఓ ప్రకటన చేసింది. పంచన్ లామా బతికే ఉన్నాడు, ఓ కాలేజిలో చదువుకుంటున్నాడు%ూ% అన్నది ఆ ప్రకటన సారాంశం. అంతేకాదు! ఇతనే అసలైన పంచన్ లామా అంటూ చైనా అధికారులు మరో వ్యక్తిని ప్రకటించారు. సహజంగానే ఆయనను చాలామంది బౌద్ధులు గురువుగా గుర్తించలేదు. అసలైన పంచన్ లామా ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు!

**అడుగడుగునా పోరాటమే!**

దలైలామా ఎంపిక ప్రక్రియ, పీఠాధిపత్యం, స్థానిక నాయకుల చెర%ూ%ఇవన్నీ దాటేసరికి 1940 సంవత్సరం వచ్చేసింది. చరిత్రలో టిబెట్ను మంగోలుల వంటి శక్తిమంతులు పాలించినా కూడా%ూ% దలైలామాకు గౌరవం ఇచ్చే వారు. ఓ సామంతుడికి ఇచ్చినంత స్వేచ్ఛ ఆయనకు ఉండేది. కానీ 14వ దలైలామా నాటికి పరిస్థితులు మారిపోయాయి. ఇక చైనాలో కొత్త ప్రభుత్వం ఏర్పడి, అది టిబెట్ను పూర్తిగా కబళించాలనే ఆలోచనతో ఉన్నప్పుడు దలైలా మా ఓ కంటగింపుగా తోచాడు. దలైలామా వారితో సయోధ్య కోసం ఎంతగా నో ప్రయత్నించాడు. మావోను సైతం కలిశాడు. ఎప్పటికప్పుడు తన అనుయ ాయులను పంపి వారితో సంప్రదింపులు జరిపాడు. కానీ టిబెట్, చైనాలో సంపూర్ణ భాగంగా ఉండాలని నాటి ప్రభుత్వం భావించింది. పరిస్థితులు తన చేయి జారిపోతున్నాయని గ్రహించిన దలైలామా, భారత్ వైపు చూడటం మొద లుపెట్టాడు. బౌద్ధానికి పుట్టిల్లుగాను, శాంతిని కోరే దేశంగానూ ఇండియానే తనకు సరైన ఆశ్రయం ఇవ్వగలదని ఆశించాడు. కానీ తన అభ్యర్థనను భారత్ తోసిపుచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఓ విప్లవం మొదలైంది!





చైనా ప్రకారం, జిజాంగ్ (టిబెట్), సిచువాన్, యునాన్, గన్సు, క్వింగ్హాయ్ వంటి ప్రాంతాల్లో ఇప్పటికే వేలాది "లివింగ్ బుద్ధ" పునర్జన్మ పద్ధతులు అమలులో ఉన్నాయి. ఇది చైనాలో కొనసాగుతున్న చారిత్రక సంప్రదాయమని చైనా పేర్కొంది. చైనా అధికారిక ప్రకటన వచ్చిన కొద్ది రోజులకే భారత ప్రభుత్వం దీనిపై స్పందించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.



దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది?
దలైలామా పునర్జన్మ ప్రక్రియ చాలా విశిష్టమైనది, బౌద్ధ సంప్రదాయాల ప్రకారం జరుగుతుంది. ప్రస్తుత దలైలామా మరణించిన తర్వాత టిబెట్ లోని బౌద్ధ సన్యాసులు లామో లాత్సో సరస్సు వద్ద తపస్సు చేస్తారు. వారికి కలల్లో కొత్త అవతారం కనిపిస్తాడని నమ్మకం ఉంది. దలైలామా మృతదేహం యొక్క దిశ, లేదా అంత్య క్రియల పొగ దిశ ఆధారంగా పరిశోధన మొదలవుతుంది. ఒక బాలుడు దలైలామా పోలికలతో కనిపిస్తే, ఆయనకు దలైలామా వాడిన వస్తువులు చూపించి గుర్తింపు పరీక్ష చేస్తారు. దలైలామా స్థానాన్ని అధికారికంగా గుర్తించే అధికారం పంచెన్ లామాకు ఉంటుంది. అయితే ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న పంచెన్ లామాపై వివాదం ఉంది.

1959లో దలైలామా భారతదేశానికి వచ్చి ఆశ్రయం పొందిన తర్వాత చైనా ఆయన్ని తమకు వ్యతిరేకిగా చూస్తోంది. దలైలామా వారసత్వంపై అధికారం తమకే ఉందని చైనా పదేపదే చెబుతూ వస్తోంది. చైనా ఒక పెంపుడు దలైలామాను నియమించి, టిబెట్ ప్రజలపై తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. దలైలామా వారసత్వ వివాదం కేవలం మతపరమైన అంశం మాత్రమే కాదు, ఇది మానవ హక్కులు, ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం వంటి విస్తృత పరిప్రేక్ష్యాలతో ముడిపడి ఉంది. ఈ విషయంలో చైనా లేదా దలైలామా మాత్రమే నిర్ణయించాల్సిన విషయం కాదని, ప్రపంచం మొత్తం టిబెట్ మత సంస్కృతిని గౌరవిస్తూ, రాజకీయాల ప్రమేయం లేకుండా ఈ వ్యవహారాన్ని చూడాలని అనేక అంతర్జాతీయ సంస్థలు, దేశాలు వాదిస్తున్నాయి

చైనా కు దలైలామా ఓ కొరకరాని కొయ్యగా మారినట్టే కనిపిస్తోంది. . టిబెట్ ప్రజల్లో స్వేచ్ఛా కాంక్షకు తను కేంద్రకంగా మారారన్న ఆందోళన చైనాలో ఉన్న దలైలామాను అపహరించబోతున్నారనే ప్రచారంలో ఆతని చుట్టూ ఉన్న చైనా అధికారుల తీరు అనుమానాలకు తావివ్వడంతో అప్రమ త్తమైన దలైలామా అనుయాయులు రక్షగా నిలిచి అక్కడినుంచి తప్పించా రనే చెప్పాలి. ఆయనకు సైనికుడి వేషం వేసి సరిహద్దులు దాటించి భారత్కు పంపించారని ఈ సమయంలో వేలమంది టిబెటన్లు ఊచకోతకు బలయ్యా రన్న వాదనలూ లేక పోయాదు. . వీరిలో బౌద్ధసన్యాసుల ఎంతోమంది ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని భారత్కు వచ్చి శరణార్థులు గా మారటంతో అప్పటి భారత ప్రభుత్వం పలు చోట్ల పునరావాసం ఏర్పాటుచేసింది.

**అంతర్జాతీయ పురస్కారాలు.**

దలైలామా భారతదేశానికి వచ్చి సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న టిబెటన్ల బాగోగులు, టిబెట్ నుంచి వచ్చిన కాందిశీకులు, టిబెట్ స్వేచ్ఛ కోసం పాటుపడుతుందీ , టిబెటన్ బౌద్ధ ప్రచారం, తమ సంస్కృతికి అనుగుణమైన విద్యావవస్థ, గ్రంథాలను సేకరించడం లాంటి ఎన్నో లక్ష్యాలతో దలైలామా తలమునకలై ఉంటూ వచ్చారు. 1970ల నుంచి ప్రపంచ దేశాలను పర్యటిస్తూ శాంతి సందేశాలను వినిపించడం మొదలుపెట్టారు. ఫలితంగా నోబెల్, రామన్ మెగసెసె, టెంపుల్టన్ లాంటి అంతర్జాతీయ పురస్కారాలనూ అందుకున్నారు.

ఒకవైపు శాంతిని ప్రకటిస్తూనే మరోవైపు చైనా ఆగడాలను నిరసించేందుకు ఏమాత్రం వెనకాడలేదు. ఫలితంగా చైనా ఆయన మీద విరుచుకుపడుతూనే వచ్చింది. ఈ 14వ దలైలామా తర్వాత ఆ కోరిక, పోరాటం, శాంతి కాముకత్వం, విజ్ఞానం తన వారసుడిలో కనిపిస్తాయా అన్నది సందేహమే. అసలు ఇప్పుడు వారసత్వమే వివాదంగా మారనుంది.

**దలైలామా వారసుడిా ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుంది?**

దలైలామా పునర్జన్మ ప్రక్రియ చాలా విశిష్టమైనది, బౌద్ధ సంప్రదాయాల ప్రకారం జరుగుతుంది. ప్రస్తుత దలైలామా మరణించిన తర్వాత టిబెట్ లోని బౌద్ధ సన్యాసులు లామో లాత్సో సరస్సు వద్ద తపస్సు చేస్తారు. వారికి కలల్లో కొత్త అవతారం కనిపిస్తాడని నమ్మకం ఉంది. దలైలామా మృతదేహం యొక్క దిశ, లేదా అంత్యక్రియల పొగ దిశ ఆధారంగా పరిశోధన మొదలవుతుంది. ఒక బాలుడు దలైలామా పోలికలతో కనిపిస్తే, ఆయనకు దలైలామా వాడిన వస్తువులు చూపించి గుర్తింపు పరీక్ష చేస్తారు. దలైలామా స్థానాన్ని అధికారికంగా గుర్తించే అధికారం పంచెన్ లామాకు ఉంటుంది. అయితే

1. ప్రస్తుత దలైలామా ఆయన పూర్వీకులందరి కంటే కూడా ఎక్కువ కాలం ఆ పదవిలో ఉన్నారు. ఏదో మార్పు జరిగితే తప్ప.. తానే చివరి దలైలామా అవ్వొచ్చని అనేక సార్లు దలైలామా ప్రకటించారు. తాను 90 సంవత్సరాల వయస్సుల్లో 'పదవీ విరమణ' చేయొచ్చు అని 2011లో ప్రకటించారు.
2. 14వ దలైలామా కుటుంబ సభ్యులెవరు కూడా టిబెటన్ భాష మాట్లాడరు. వాస్తవానికి వీరు చైనా పశ్చిమ ప్రావిన్సులో మాట్లాడే చైనీస్ మాండలికంలో మాట్లాడుతారు.
3. 1989లో 14 వ దలైలామాను శాంతి నోబెల్ బహుమతితో సత్కరించారు. 2007లో యుఎస్ కాంగ్రెస్.. అత్యున్నత పౌర సత్కారమైన 'కాంగ్రెస్ గోల్డ్ మెడల్'ను ప్రకటించి ఆయనను గౌరవించింది. దలైలామా అణ్వాయుధాలకు బద్ధ వ్యతిరేకి. ఈ నేపథ్యంలో ఆయన.. న్యూక్లియర్ ఏజ్ పీస్ ఫౌండేషన్లో సలహాదారుగా పనిచేస్తున్నారు.
4. దలైలామాకు చిన్నప్పటి నుంచీ సైన్స్ పట్ల ఎంతో ఆసక్తి ఉంది. తాను ఆధ్యాత్మిక గురువు కాకున్నట్లయితే.. ఇంజనీర్ అవ్వాలని నిర్ణయించుకున్నారు. దలైలామా తన యవ్వనంలో గడియారాలను మరమ్మతులు చేయడం వంటి చిన్న పరిశోధనా పనులు చేసేవారంట. దలైలామాకు కార్లంటే చాలా ఇష్టమట.
5. 2009లో టేనస్సీలో మాట్లాడిన దలైలామా తనను తాను స్త్రీవాదిగా ప్రకటించుకున్నారు. మహిళల హక్కుల కోసం తాను పోరాడుతానని చెప్పారు. బౌద్ధ విశ్వాసం ప్రకారం.. ఆడపిల్ల అనే నెపంతో అబార్షన్ చేయించడం చేయడం తప్పు అన్నారు. అంతేకాదు.. అనేక ఆధ్యాత్మిక, నైతిక, శాంతికి సంబంధించి ఎన్నో ప్రసంగాలు దలైలామా చేశారు.

ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న పంచెన్ లామాపై వివాదం ఉంది.



**వివాదాలూ**

అబార్షన్, స్వలింగ సంపర్కం లాంటి విషయాల్లో పరిస్థితులకు అనుగుణంగా ఆమోదం తెలిపినప్పటికీ మరణశిక్ష, మాంసాహారం లాంటి అంశాల మీద తన వ్యతిరేకత తేల్చి చెప్పేశారు. టిబెట్ బౌద్ధంలో డార్జే షూజ్డెన్ అనే శాఖ లోని బోధలను విస్మరిస్తూ, ఆ శాఖ అనుయాయులను దలైలామా నిరుత్సాహ పరిచారు. ఈ పక్షపాతం బౌద్ధ సమాజాన్ని విడదీసిందనీ, డార్జె అనుచరులకు ఉపాధిరంగంలో అన్యాయం జరిగిందని అంటారు. 2015లో బీబీసీతో జరిగిన ఒక ముఖాముఖిలో తదుపరి దలైలామా ఒక అందమైన అమ్మాయి అయితే మంచిది అని చెప్పారు. ఈ అభిప్రాయం మీద తీవ్ర వ్యతిరేకత రావడంతో క్షమాపణ అడిగారు. చైనా–అమెరికా దేశాల మధ్య సత్సంబంధాలు లేని సమయంలో దలైలామాకు అమెరికన్ గూఢచర్య సంస్థ సీఐఏ కోట్లు కుమ్మరించింది. దాన్ని ఎవరూ ఖండించలేదు కూడా. దలైలామా మీద ఉన్న ఇతర ఆరోపణలన్నీ ఖండించడానికీ, తనవైపు వాదన సమర్థించుకోవడానికీ వీలైనవే. ఆ స్థాయి వ్యక్తి చేసే ప్రతి పనీ, అనే ప్రతి మాటా శల్యపరీక్షకు లోనవడం సహజమే.



## తదుపరి లామా ఎవరు?



సాధారణంగా దలైలామా చనిపోయిన తర్వాతే ఆయన వారసుడిని ఎంచుకుంటారు. దలైలామా అంత్యక్రియల తర్వాత అక్కడి పొగ కదిలే దిశ, చిన్నారి లామా తల్లిదండ్రులకు వచ్చే కలలు, ప్రకృతిలో వస్తున్న మార్పులు లాంటి ఎన్నో సూచనల ద్వారా తనను గుర్తిస్తారు. కానీ ఇప్పుడైతే పరిస్థితులు కాస్త భిన్నంగా ఉన్నాయి. దలైలామా, పంచన్ లామాలను తనే ఎంచుకోవాలని చైనా పట్టుదలతో ఉంది. తన కీలుబొమ్మలనే లామాలుగా నిర్ణయించాలనుకుంటున్నది. దాన్ని అడ్డుకోవాలనే తపన దలైలామాలో కనిపిస్తున్నది.

# ధోని క్రేజ్.. తెలుగు రాష్ట్రాల్లో 50 అడుగుల కటౌట్స్..



ప్రతి సంవత్సరం భారతదేశంలోని చాలామంది క్రికెట్ అభిమానులకు జులై 7 చాలా ముఖ్యమైన తేదీ. ఎందుకంటే భారత క్రికెట్ దిగ్గజం, టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని ఇదే రోజున జన్మించాడు. ఈ నేపథ్యంలో నేటితో మహేంద్ర సింగ్ ధోని 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. తన 16 ఏళ్ల జర్నీలో ఈ మిస్టర్ కూల్.. భారత్ కి ఎన్నో అద్భుతమైన విజయాలను అందించి అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు.తన పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నాడు ధోని. తన సహచర ఆటగాళ్లు, సన్నిహితులు, అభిమానుల ఆశీస్సుల మధ్య ధోని తన పుట్టినరోజు వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించుకున్నాడు. ఈ వేడుకల్లో భాగంగా ధోని తన ఏడుగురు ఆప్త మిత్రులతో కలిసి పుట్టినరోజు కేక్ కట్ చేశాడు. దీంతో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ క్రమంలో అభిమానులు తమ ప్రియమైన "తలా" కు శుభాకాంక్షలు చెబుతున్నారు.

మరోవైపు ప్రముఖ క్రికెటర్లు, సెలబ్రిటీలు కూడా ధోనీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అతడు భారత క్రికెట్ కి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా ధోనికి పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో విజయవాడలో ఫ్యాన్స్ తమ అభిమానాన్ని భారీ స్థాయిలో చాటుకున్నారు. ధోని భారీ కటౌట్ ని ఏర్పాటు చేసి.. చెన్నై సూపర్ కింగ్స్ జండాలు పట్టుకొని పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.

ఒక్క విజయవాడలో మాత్రమే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో ఏకంగా 12 కటౌట్స్ ఏర్పాటు చేశారు. ఈ కటౌట్లు 20, 30 అడుగులు కాదు.. ఒక్కో కటౌట్ ఏకంగా 50 అడుగుల ఎత్తు ఉంది. ఈ కటౌట్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. క్రికెట్ లో ఎన్నో విన్నింగ్ షాట్స్ కొట్టి నిశ్శబ్దంగా ఉండిపోతాడు ధోని. వాస్తవానికి అతడి స్థానంలో మరో ఆటగాడు గనుక ఉండి ఉంటే ఇంకో విధంగా ఉండేది. కానీ అక్కడ ఉండి ధోనీ కాబట్టి కూల్ గా ఉండిపోతాడు. ఈ ఒక్క ఉదాహరణ చాలు ధోనీ వ్యక్తిత్వం గురించి చెప్పడానికి.

ఎంత ఎదిగి ఉన్నా సరే.. ఒదిగి ఉండాలని అనుకుంటాడు. అందువల్లే ధోని అంటే యావత్ దేశం మొత్తం అభిమానిస్తుంది. అతడు ఆడుతుంటే ఊగిపోతుంది.

అతడు మైదానంలోకి అడుగుపెట్టగానే కేరింతలు, కేకలతో హొరెత్తిస్తారు. 2020లో అంతర్జాతీయ క్రికెట్ కి వీడ్కోలు పలికిన ధోని క్రేజ్ ఇప్పటికీ ఏమాత్రం తగ్గలేదు. ఇక ఐపీఎల్ ప్రారంభమైనప్పటినుండి చెన్నై జట్టుతో ధోని కి ఉన్న విడదీయరాని బంధానికి, దక్షిణాదిలో ఆయనకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టఐపీఎల్ఊ 2025 సీజన్ లో కూడా ఆయన చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడాడు. అయితే వచ్చే ఏడాది ఐపీఎల్ లో ధోని ఆడతాడా..? లేదా..? అనే విషయంపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది

దీనిపై స్పందించిన ధోని తన నిర్ణయం చెప్పడానికి మరో ఆరు నెలల సమయం పడుతుంది అని తెలిపాడు. ధోని కెప్టెన్సీ లో 2007 టీ-20 ప్రపంచ కప్ గెలిచిన భారత్.. మొదటి ఐసీసీ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తరువాత భారత్ కు వన్డే ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్స్ ని అందించాడు. ఇక టెస్ట్ క్రికెట్ లో ధోని కెప్టెన్సీలో 60 మ్యాచ్ లు జరగగా.. అందులో 27 గెలుపొందిన భారత్.. మరో 18 మ్యాచ్ లు ఓడిపోయింది. ఇక ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ కి ఐదుసార్లు టైటిల్ అందించాడు..

# జిమ్ క్విన్ 2025 ఫైనల్స్

హైదరాబాద్ : యువ జిమ్నాస్ట్‌లు వివిధ విభాగాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు స్థాయిలు మరియు వయస్సు వర్గాలలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన వారికి పతకాలు ప్రదానం చేయడంతో ప్రేక్షకులు, కోచ్‌లు మరియు కుటుంబాలు ఉత్సాహంగా నినాదాలు చేశారు.

ఈ ముగింపు వేడుక లో విజేతలను సత్కరించారు మరియు పాల్గొనేవారు వారి ప్రశంసనీయ ప్రయత్నాలకు ప్రశంసలు అందుకున్నారు. కళాత్మక ఫ్లోర్ రొటీన్‌ల నుండి సమకాలీకరించబడిన జట్టు విన్యాసాల వరకు, ప్రతి ఈవెంట్ గంటల తరబడి అంకితభావం మరియు శిక్షణను ప్రతిబింబిస్తుంది.

జిమ్‌క్విన్ 2025 విజయంపై వ్యవస్థాపకురాలు మరియు డైరెక్టర్ శ్రీమతి కె కీర్తి రెడ్డి మాట్లాడుతూ... "గత రెండు రోజులుగా జిమ్‌క్విన్ 2025లో ప్రదర్శించబడిన అద్భుతమైన ప్రతిభ, క్రమశిక్షణ మరియు స్ఫూర్తిని చూడటం నిజంగా హృదయపూర్వకంగా ఉంది. సమగ్ర అభివృద్ధిని సాధించే పాఠశాలగా, ప్రతి ప్రదర్శనలోనూ రాణించిన దేశవ్యాప్తంగా ఉన్న యువ జిమ్నాస్ట్‌లకు ఆతిథ్యం ఇచ్చినందుకు ది గౌడియం గర్వంగా ఉంది. ఈ కార్యక్రమం ఒక పోటీ కంటే ఎక్కువ - ఇది అభిరుచి, పట్టుదల మరియు క్రీడా స్ఫూర్తికి ఒక వేడుక. దీన్ని చిరస్మరణీయ విజయంగా మార్చినందుకు పాల్గొన్న వారందరికీ, కోచ్‌లకు మరియు కుటుంబాలకు నా హృదయపూర్వక అభినందనలు." అన్నారు.

గౌడియం స్కూల్ సొంత జిమ్నాస్ట్‌లు అద్భుతమైన ప్రదర్శనలతో తమ ముద్ర వేశారు, అనేక విభాగాలలో ప్రశంసలు గెలుచుకున్నారు, క్రీడా నైపుణ్యం పట్ల పాఠశాల యొక్క లోతైన నిబద్ధతను మరింత రుజువు చేశారు.

**జిమ్ క్విన్ 2025 ఫలితాల ముఖ్యాంశాలు క్రింద ఉన్నాయి:**

1 ది గౌడియం స్కూల్ - హైదరాబాద్, తెలంగాణ 113 150 168 431
2 హైఫ్లైయర్స్ - సేలం, తమిళనాడు 102 101 28 231
3 జిమ్నోరా - చెన్నై, తమిళనాడు 91 176 81 348
4 అబ్సొల్యూట్ జిమ్నాస్టిక్స్ - ముంబై, మహారాష్ట్ర 49 52 17 118
5 దక్షమ్ జిమ్నాస్టిక్స్ - థానే, మహారాష్ట్ర 27 23 21 71





6 %+%జిటిసి %-% గోవా 16 42 42 100
7 కెజిఏసీ - హైదరాబాద్, తెలంగాణ 14 17 14 45
8 ఫిట్ యూత్ జిమ్నాస్టిక్స్ - పూణే, మహారాష్ట్ర 13 21 18 52
9 కల్పతరు - హైదరాబాద్, తెలంగాణ 11 21 39 71

చప్పట్లు మోగించి, జిమ్నాసియం లైట్లు మసకబారినప్పుడు, జిమ్ క్విన్ 2025 ట్రోఫీలు మరియు టైటిళ్లను మాత్రమే కాకుండా, కలలకు ఆజ్యం పోసేలా, క్రమశిక్షణను రగిలించి, దేశవ్యాప్తంగా ఉన్న యువ ఛాంపియన్‌లను జిమ్నాస్టిక్స్ స్ఫూర్తితో ఏకం చేస్తూ స్ఫూర్తిదాయకమైన వారసత్వాన్ని మిగిల్చింది.

# మెక్సికో 10వ టైటిల్ తరువాత ఎంత సంపాదిస్తుంది?

హైదరాబాద్: ఆదివారం హూస్టన్‌లోని స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో అమెరికాపై 2-1 తేడాతో విజయం సాధించి మెక్సికో తమ 10వ గోల్డ్ కప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

తీవ్రత మరియు భావోద్వేగాలతో నిండిన ఈ మ్యాచ్‌లో, మారిసియో పోచెట్టినోకు చెందిన తొలి గోల్ ఇచ్చిన తర్వాత మెక్సికో వెనుక నుండి దూసుకుపోయింది. నాల్గవ నిమిషంలోనే జట్టుకు గోల్ చేస్తూ క్రిస్ రిచర్డ్స్ కలల ప్రారంభాన్ని అందించాడు. సెబాస్టియన్ బెర్హాల్టర్ ఇచ్చిన ఫ్రీ-కిక్‌ను హెడర్‌తో నెట్ వెనుకకు నెట్‌లోకి పంపడానికి అతను దూకాడు.

అయితే, రౌల్ జిమెనెజ్ మెక్సికో తరపున బలమైన ప్రతిస్పందనతో ముందుకు వచ్చి 27వ నిమిషంలో స్కోరును సమం చేశాడు.

మార్సెల్ రూయిజ్ జిమెనెజ్‌కు తెలివైన రివర్స్ పాస్ అందించాడు, అతను పదునైన, సహజమైన ముగింపును అమలు చేశాడు మరియు గురువారం కారు ప్రమాదంలో మరణించిన మాజీ వోల్వర్‌హాంప్టన్ వాండరర్స్ సహచరుడు డియోగో జోటాకు నివాళులర్పించాడు.

జోటా నంబర్ ఉన్న మెక్సికో జెర్సీని అతను పైకి ఎత్తాడు.

ఈక్వలైజర్ మెక్సికో ఉత్సాహాన్ని పెంచింది మరియు వారు 77వ నిమిషంలో విజేత గోల్‌ను సాధించారు, ఎడ్సన్ అల్వారెజ్ డైవింగ్ హెడర్‌తో జట్టును 2-1తో ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు.

మెక్సికన్ జట్టు మిలియన్ బహుమతిని గెలుచుకుంది, విచక్షణా కేటాయింపు కోసం విజేత సమాఖ్యకు నేరుగా చెల్లించబడింది. పోటీలో రన్నరప్‌గా నిలిచింది మరియు ఈ సాధనకు వారు 500,000 జేబులో వేసుకున్నారు.

మూడవ స్థానంలో ఉన్న జట్టు 200,000 అందుకుంటారు, నాల్గవ స్థానంలో ఉన్న జట్టు %వి%150,000 సంపాదిస్తుంది మరియు 16 జట్లలో ప్రతిదానికీ %వి%200,000 పాల్గొనే బోనస్ లభిస్తుంది. టోర్నమెంట్ విజేతకు క్లాసికల్-స్టైల్ కప్ కూడా లభిస్తుంది, ఇందులో సంవత్సరం మరియు విజేత దేశం ఉంటాయి.

మెకో ఫుట్‌బాల్ జట్టు డిఫెండర్ క్రిస్ రిచర్డ్స్, జాతీయ జట్టులో పోరాటం లేదని అంగీకరించారు. "మేము పోరాడటానికి ఇష్టపడతాము, కాబట్టి గత కొన్ని శిబిరాలు, కొన్ని నెలలు, కొన్ని సంవత్సరాలుగా జాతీయ జట్టు నుండి అది తప్పిపోయి ఉండవచ్చు అని నేను భావిస్తున్నాను.



మూడవ స్థానంలో ఉన్న జట్టు 200,000 అందుకుంటారు, నాల్గవ స్థానంలో ఉన్న జట్టు %వి%150,000 సంపాదిస్తుంది మరియు 16 జట్లలో ప్రతిదానికీ %వి%200,000 పాల్గొనే బోనస్ లభిస్తుంది. టోర్నమెంట్ విజేతకు క్లాసికల్-స్టైల్ కప్,మేము పోరాడాలని చెప్పి శిబిరానికి రాలేదు, కానీ జట్లు దానిని మాకు తీసుకురావాలనుకుంటే, వారికి ఇంకేదో వస్తుంది అని నేను అనుకుంటున్నాను. వాస్తవానికి, మేము ఆటలను గెలవాలనుకుంటున్నాము, కానీ కొన్నిసార్లు అది అందంగా ఉండదు, కాబట్టి మీరు మురికి పనులు చేయాలి, "అని అతను వ్యక్తం చేశాడు.

## ఒకే రోజు రెండు వరల్డ్ రికార్డులు బద్దలు



యుజీన్ (అమెరికా): మిడిల్ డిస్టెన్స్ రన్నింగ్‌లో తమకు తిరుగులేదని కెన్యా మహిళా అథ్లెట్లు మరోసారి నిరూపించుకున్నారు. డైమండ్ లీగ్‌లో భాగంగా అమెరికాలోని యుజీన్‌లో జరిగిన ప్రిఫోంటెయిన్ క్లాసిక్ మీట్‌లో ఇద్దరు కెన్యా మహిళా అథెట్లు రెండు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టారు. మూడుసార్లు ఒలింపిక్ చాంపియన్ ఫెయిత్ కిపియేగాన్ 1500 మీటర్ల విభాగంలో... పారిస్ ఒలింపిక్స్‌లో రెండు స్వర్ణాలు గెలిచిన బిట్రెస్ చెబెట్ 5000 మీటర్లలో కొత్త ప్రపంచ రికార్డులు సృష్టించారు. 31 ఏళ్ల కిపియేగాన్ 1500 మీటర్ల దూరాన్ని 3 నిమిషాల 48.68 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచింది.

ఈ క్రమంలో గత ఏడాది పారిస్ ఒలింపిక్స్‌లో 3 నిమిషాల 49.04 సెకన్లతో తానే నెలకొల్పిన ప్రపంచ రికార్డును కిపియేగాన్ తిరగరాసింది.

కిపియేగాన్ 2016 రియో, 2020 టోక్యో, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు గెలిచి 1500 మీటర్ల విభాగంలో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మరోవైపు 5000 మీటర్ల దూరాన్ని 25 ఏళ్ల బిట్రెస్ చెబెట్ 13 నిమిషాల 58.06 సెకన్లలో ముగించి తన పేరిట కొత్త ప్రపంచ రికార్డును లిఖించుకుంది.

5000 మీటర్ల దూరాన్ని 14 నిమిషాల్లోపు పూర్తి చేసిన తొలి మహిళా అథ్లెట్‌గా గుర్తింపు పొందిన చెబెట్... రెండేళ్ల క్రితం ప్రిఫోంటెయిన్ క్లాసిక్ మీట్‌లో 14 నిమిషాల 00.21 సెకన్లతో గుడాఫ్ సెగె (ఇథియోపియా) సృష్టించిన ప్రపంచ రికార్డును సవరించింది. గత ఏడాది పారిస్ ఒలింపిక్స్‌లో చెబెట్ 5000, 10,000 మీటర్ల విభాగాల్లో స్వర్ణ పతకాలు నెగ్గి విశ్వ క్రీడల్లో అరుదైన 'డబుల్' సాధించిన మూడో అథ్లెట్‌గా గుర్తింపు పొందింది.

# ఉషు ఆసియా కప్‌లో రజత పతకం గెలుచుకున్న మెహక్ శర్మ



కోట: కోట నగర సరిహద్దులో ఉన్న బుండిలోని సింటా గ్రామానికి చెందిన మెహక్ శర్మ, వుషు ఆసియా కప్ పోటీలో రజత పతకాన్ని గెలుచుకుంది. జూలై 5 మరియు 6 తేదీల మధ్య చైనాలోని సాంగ్ యువాన్‌లో జరిగిన వుషు ఆసియా కప్‌లో మెహక్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది.75 కిలోల బరువు విభాగంలో దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మెహక్ రజత పతకాన్ని గెలుచుకున్నట్లు కోట వుషు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్ గౌతమ్ తెలిపారు. రైతు కుమార్తె మెహక్ విజయానికి కోటా మరియు బుండి నివాసితులు అభినందిస్తున్నారు. ఈ సంవత్సరం నాలుగు జాతీయ పోటీలలో మెహక్ బంగారు పతకాలు గెలుచుకుంది. వీటిలో నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా, నేషనల్ ఛాంపియన్‌షిప్ సీనియర్స్ మరియు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీ ఉన్నాయి.మూడు సంవత్సరాల క్రితం జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ బాక్సింగ్‌లో మెహక్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. గత సంవత్సరం బ్రూనైలో జరిగిన జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన దివ్యన్షి తర్వాత అంతర్జాతీయ వుషు వేదికపై పతకం గెలుచుకున్న ఈ ప్రాంతం నుండి రెండవ మహిళా క్రీడాకారిణి ఆమె.జైపూర్‌కు చెందిన జాహ్నవి, శ్రీ గంగానగర్‌కు చెందిన నికిత కాంస్య పతకాలు గెలుచుకున్నారు,పంజాబ్‌లోని పాటియాలా శిబిరంలో మెహక్ 15 రోజులు శిక్షణ పొందారని కోచ్ అశోక్ గౌతమ్ తెలిపారు. ఆ తర్వాత జూన్ 1 నుండి జూలై 1 వరకు చైనాలో క్యాంప్ చేసింది. ఆ తర్వాత ఆమె పోటీలోకి ప్రవేశించింది. భారత జట్టులో 17 మంది క్రీడాకారులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు అమ్మాయిలు ఉన్నారు. మెహక్ రజతం గెలుచుకోగా, జైపూర్‌కు చెందిన జాహ్నవి మీనా, శ్రీ గంగానగర్‌కు చెందిన నికితా బన్సల్ కాంస్య పతకాలు సాధించారు.మెహక్ తండ్రి అశోక్ శర్మ రైతు, ఆమె తల్లి సరిత గృహిణి. మామ రామవ్తార్ శర్మ మెహక్‌ను వుషు మైదానానికి తీసుకెళ్లారు. మామ కుమారుడు రిషి గతంలో వుషు ఆడేవాడు. దీని తర్వాత, మామ రామవ్తార్ తన కుమార్తెలు అంజలి, మెహక్‌లను కూడా మైదానానికి తీసుకువచ్చారు.లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజస్థాన్ వుషు అసోసియేషన్ అధ్యక్షుడు హిరానంద్ కటారియా, భారత జట్టు కోచ్ రాజేష్ కుమార్ టేలర్, కోటా జిల్లా అధ్యక్షుడు శివ్ భగవాన్ గోదారా, కోచ్ సూరజ్ గౌతమ్ మరియు మేయర్ రాజీవ్ అగర్వాల్ మెహక్‌ను ఆమె సాధించిన విజయాన్ని అభినందించారు.

# కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు'ను ప్రారంభం



భారతదేశం ప్రధాన నగర-ఆధారిత మోటార్‌స్పోర్ట్ లీగ్ అయిన ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ , కన్నడ మెగాస్టార్ కిచ్చా సుదీప అధికారికంగా బెంగళూరు ఫ్రాంచైజీని కొనుగోలు చేసి తన రేసింగ్ జట్టు: కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు ను ప్రారంభించడంతో ఇప్పుడే ఉత్కంఠభరితమైన కొత్త అధ్యాయంలోకి ప్రవేశించింది.

ఈ మైలురాయి చర్య వ్యాపార నిర్ణయం కంటే ఎక్కువ - ఇది వెండితెర మరియు స్పీడ్ ట్రాక్ మధ్య నిర్వచించే సాంస్కృతిక క్రాస్‌ఓవర్, దానితో దక్షిణ భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ తారలలో ఒకరి శక్తి మరియు ప్రభావాన్ని మోటార్‌స్పోర్ట్ యొక్క హై-స్టేక్స్ ప్రపంచంలోకి తీసుకువస్తుంది. తెరపై తనదైన ముద్ర వేస్తున్న సుదీప్, ఇప్పుడు యజమానిగా, దార్శనికుడిగా మరియు క్రీడా రాయబారిగా తనదైన ముద్ర వేయడానికి తన వంతు కృషి చేస్తున్నాడు, కర్ణాటక నుండి జాతీయ వేదిక వరకు రేసింగ్ యొక్క కొత్త శకాన్ని నడిపిస్తున్నాడు. ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2025 ఈ ఆగస్టులో ప్రారంభమవుతుంది, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై, గోవా మరియు మరిన్నింటి నుండి ఫ్రాంచైజీ జట్లు ఉత్కంఠభరితమైన వీధి సర్క్యూట్‌లు మరియు ప్రపంచ స్థాయి ట్రాక్‌లలో పోటీ పడుతున్నాయి. తీవ్రమైన పోటీని అధిక-ప్రభావ వినోదంతో మిళితం చేస్తూ, లీగ్ తనను తాను భారతదేశంలో మొట్టమొదటి నిజమైన క్రీడా-వినోద దృశ్యంగా నిలబెట్టుకుంది. ఈ సీజన్ ఇప్పటివరకు అత్యంత సాహసోపేతమైనదిగా ఉండబోతోంది - ప్రాంతీయ అభిమానుల స్థావరాలు, ప్రముఖుల ప్రమేయం మరియు స్వదేశీ ప్రతిభ కోసం వేదిక నిర్మాణంపై ప్రాధాన్యతనిస్తుంది.తన ఆకర్షణీయమైన ప్రదర్శనలు, ఐకానిక్ సంభాషణలు మరియు భారీ పాన్-ఇండియా అభిమానుల స్థావరానికి పేరుగాంచిన కిచ్చా సుదీప చాలా కాలంగా భారతీయ సినిమా యొక్క అత్యంత గౌరవనీయమైన మరియు ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరు. రికార్డులను బద్దలు కొట్టిన మరియు భాషలను అధిగమించిన చిత్రాలతో, అతను కేవలం సినీ నటుడు కాదు - అతను కర్ణాటక సాంస్కృతిక బలం మరియు కథ చెప్పే వారసత్వానికి చిహ్నం.

అతని ఎంట్రీ ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో స్టార్ పవర్, భావోద్వేగ లోతు మరియు ట్రాక్‌కు ఆవల ప్రతిధ్వనించే సాంస్కృతిక గుర్తింపును నింపుతుంది.

## ప్రపంచ బాక్సింగ్ కజకిస్తాన్ 2025: నూపూర్,సాక్షి, జైస్మిన్ లకు స్వర్ణం





హైదరాబాద్: మహిళా బాక్సర్లు భారతదేశాన్ని కీర్తి దిశగా నడిపించారు, వారిలో ముగ్గురు - సాక్షి (54 కిలోలు), జైస్మిన్ (57 కిలోలు) మరియు నుపుర్ (80ం కిలోలు) - ఆదివారం ఇక్కడ జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 - అస్తానాలో జరిగిన పోటీలో భారత బృందం అత్యుత్తమ పతకాలను కైవసం చేసుకుంది. మహిళల 54 కిలోల ఫైనల్‌లో న్యాయనిర్ణేతల నుండి ఏకగ్రీవ తీర్పు పొందడానికి సాక్షి అమెరికాకు చెందిన యోస్లిన్ పెరెజ్‌పై తన అటాకింగ్ బెస్ట్‌ను సాధించింది, జైస్మిన్ మహిళల 57 కిలోల బరువు విభాగంలో బ్రెజిల్‌కు చెందిన జుసియెలెన్ సెక్వేరా రోమియును 4:1 తేడాతో ఓడించింది. ఆ తర్వాత నూపుర్ కజకిస్తాన్ బాక్సర్ యెల్డానా తలిపోవా సవాలును అధిగమించి 80ం కిలోల ఫైనల్‌లో 5:0 తీర్పును సాధించింది.

భారత బృందం మూడు స్వర్ణాలు, ఐదు రజతాలు మరియు మూడు కాంస్య పతకాలతో సహా 11 పతకాలతో ముగించింది. బ్రెజిల్‌లో జరిగిన మొదటి లెగ్‌లో భారతదేశం ఒక స్వర్ణం మరియు ఒక రజతంతో సహా ఆరు పతకాలను సాధించింది. ఆదివారం చివరి రోజు మొదటి సెషన్‌లో, వేగం మరియు కాంబినేషన్ పంచ్‌లు కలిపి అద్భుతమైన ప్రదర్శనతో సాక్షి పోడియం పైన నిలబడగలిగింది మరియు భారతదేశం యొక్క బంగారు పతక ఖాతాను తెరిచింది.సాయంత్రం సెషన్‌లో, మొదటి రెండు రౌండ్ల తర్వాత ఇద్దరినీ వేరు చేయడానికి పెద్దగా సమయం లేకపోవడంతో, జైస్మిన్ తన బ్రెజిలియన్ ప్రత్యర్థిని మూడవ మరియు చివరి రౌండ్‌లో దూరంగా ఉంచడానికి తన దూరాన్ని ఉపయోగించాల్సి వచ్చింది పంచ్‌లు వేసింది .7జామ్వాల్ (పురుషుల 65 కిలోలు) కూడా తమ

suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'ఓ భామ అయ్యో రామ' లో సత్యభామ పాత్ర అందర్ని అలరిస్తుంది



కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కథానాయిక మాళవిక మనోజ్ సోమ వారం పాత్రికేయులతో ముచ్చటించారు.

'ఓ భామ అయ్యో రామ' సినిమాలో అవకాశం ఎలా వచ్చింది?

నేను తమిళంలో నటించిన చిత్రం 'జో'లో నా అభినయం చూసి దర్శకుడు రామ్ 'ఓ భామ అయ్యో రామ' చిత్రంలో హీరోయిన్‌గా సెలక్ట్ చేసుకున్నాడు. కథ వినగానే నాకు ఎంతో నచ్చింది.

స్టోరీలో మీకు నచ్చిన అంశాలేమిటి?

అది సింగిల్‌లైన్‌లో చెప్పలేను. చాలా డిఫరెంట్‌గా అనిపించింది. గతంలో నేను చేసిన సినిమాల్లో విలేజ్ సింపుల్ గర్ల్‌గా చేశాను. ఈసినిమలో నా పాత్ర ఎంతో మోడ్రరన్‌గా, హైపర్‌గా, అటిట్యూడ్‌తో ఉంటుంది. ప్రతి నటికి కావాలసిన వైవిధ్యమైన పాత్ర లభించింది. ఈ చిత్రంలో సత్యభామ అనే పాత్రలో కనిపించాను

ఈ పాత్ర కోసం ఏమైనా హోమ్ వర్క్ చేశారా:?

ఈ సినిమా కోసం ఎలాంటి వర్క్ షాప్, హోంవర్క్ చేయలేదు. నా రియల్‌లైఫ్‌కు ఎలాంటి కంపారిజిన్ లేని పాత్ర సత్యభామ పాత్ర. నాకు తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను.

తెలుగులో నటించడం ఎలా అనిపించింది?

చాలా హ్యాపీగా అనిపించింది. తెలుగు టెక్నిషియన్స్, ఆర్టిస్ట్‌ల్లో ఎంతో ప్రొఫెజనలిజం వుంది. ఎంతో కంపర్టబుల్‌గా నటించాను. లాంగ్వేజ్ తప్ప నాకు తెలుగులో ఎలాంటి ప్రాబ్లమ్ అనిపించలేదు. అన్ని లాంగ్వేజ్‌ల మాదిరిగా నాకు ఇక్కడ ఎక్కడ కంఫర్టబుల్‌గా అనిపించింది.

ఈ చిత్రంలో ఛాలెంజింగ్ అనిపించిన సన్నివేశం ఏమైనా?

ఈ సినిమాలో కోసం నాకు స్విమింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక నేను భయపడుతూనే స్విమింగ్ చేశాను. నాకు ఎంతో భయమేసిన సినిమా కోసం చేశాను.

తెలుగు నేర్చుకున్నారా?

ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తెలుగు నేర్చుకునే ప్రయత్నం చేస్తున్నాను. తెలుగు అర్థం అవుతుంది.. తమిళం నుంచి తెలుగులోకి డబ్ అయినా సినిమాలు చూస్తుంటాను. ఇటీవల తెలుగు హిట్-3 సినిమా చూశాను.

## 11న థియేటర్లలో "దీర్ఘాయుష్మాన్ భవ"

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా ఎం.పూర్ణానంద్ దర్శకత్వంలో త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించిన "దీర్ఘాయుష్మాన్ భవ" చిత్రం విడుదలకు సిద్ధమైంది. కాగా ఈ చిత్రం ట్రైలర్, ప్రోమోస్ , పాటలను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన ప్రీ రిలీజ్ కార్యక్రమంలో పలువురు అతిథులు ఆవిష్కరించారు. ట్రైలర్ ను తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, ఫిలిం ఛాంబర్ సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రోమోస్ ను ప్రముఖ నటుడు ఓ.కల్యాణ్, పాటలను జబర్దస్త్ ఆర్.పి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్,మాట్లాడుతూ, కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది.



అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బావుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్ లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆస్తిస్తున్నాను" అని అన్నారు. చిత్రాన్ని నట్టీస్ ఎంటర్ టైన్మెంట్స్ డిస్ట్రిబ్యూషన్ తరపున థియేటర్లలో విడుదల చేస్తున్న నట్టి కుమార్ మాట్లాడుతూ,," చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. చిన్న సినిమాకు 2-30 గంటల షో ను కేటాయించాలి. మల్టీ ప్లెక్స్ లలో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీ లో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు.

## "ఎంత ముద్దుగున్నావే" విడుదల

ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణి కూతురు సుప్రీతా నాయుడు హీరో, హీరోయిన్ గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్న "చౌదరి గారి అబ్బాయి తో నాయుడు గారి అమ్మాయి" చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఈ చిత్రం నుండి మొదటి పాట "ఎంత ముద్దుగున్నావే"ను అమెరికాలో జరిగిన తానా మరియు నాట్స్ వేడుకలలో, వేలాది మంది ప్రవాస భారతీయుల సమక్షంలో గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈ పాటను కె వి జె దాస్ అద్భుతంగా స్వరపరచగా, సింగర్ రఘు కుంచే గారు ఫుల్ జోష్‌తో పాటను పాడారు. డాన్స్ మాస్టర్ గోవింద్ తన గ్రూప్ డాన్సర్స్‌తో కలిసి ఈ పాట కోసం అత్యద్భుతమైన కొరియోగ్రఫీ రూపొందించారు. పాటలో అమర్‌దీప్ చౌదరి మరియు సుప్రీతా నాయుడు చేసిన "ఉల్టా ఫల్టా" హుక్ స్టెప్ ఇప్పటికే సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ ఉంది. ఈ పాటలో విజువల్స్, రొమాన్స్, కెమిస్ట్రీ, మరియు మ్యూజిక్ అన్ని కలిసి యూత్ ని ఊపేస్తున్నాయి. పాట విడుదల తో సినిమా పై క్రేజ్ మరింత పెరిగింది. ఈ సందర్భంగా నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ "చౌదరి గారి అబ్బాయితో నాయు డు అమ్మాయి" చిత్రం నుంచి "ఎంత ముద్దుగు న్నావే" అనే మొదటి పాటను అమెరికాలో అంగరంగ వైభవంగా జరుగుతున్న తానా నాట్స్ మహాసభల్లో వేలాది మంది ప్రవాస భారతీయుల సమక్షంలో గ్రాండ్‌గా విడుదల చేశారు.



# హెూంబలే ఫిల్మ్స్ 'కాంతార: చాప్టర్ 1' కొత్త పోస్టర్

2022లో విడుదలైన "కాంతార" సినిమా ఇండియన్ సినిమా పరంగా సరికొత్త దిశగా అడుగు వేసింది. సంవత్సరం లోనే అతిపెద్ద స్లీపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్ క్రియేట్ చేసింది. కేజీఎఫ్, సలార్, కాంతార లాంటి బ్లాక్‌బస్టర్స్ ఇచ్చిన హెూంబలే ఫిలింస్‌కి ఇది ఇంకో గొప్ప మైలురాయి అయ్యింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రిషబ్ శెట్టి ఎప్పుడూ చూడని థ్రిల్లింగ్ అవతార్‌లో ఉన్న పోస్టర్ ఇప్పటికే ప్రేక్షకులలో సంచలనం సృష్టించింది. ఇప్పుడు, రిషబ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి, షూటింగ్ పూర్తయినట్లు అనౌన్స్ చేశారు. లక్షలాది మందిని అలరించిన మాస్టర్ పీస్ 'కాంతార: చాప్టర్ 1' ప్రీక్వెల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. కొత్తగా విడుదలైన పోస్టర్ ఉత్సాహాన్ని మరింత పెంచింది. రిషబ్ శెట్టి, అతని అభిమానులకు ఇది పర్ఫెక్ట్ బర్త్ డే గిఫ్ట్. కాంతార: చాప్టర్ 1 లక్షలాది మందిని అలరించిన లెజెండ్ మూలాలకు ఆడియన్స్ ని తీసుకెళుతుంది.

కొత్త పోస్టర్‌ను మేకర్స్ సోషల్ నే షేర్ చేస్తూ..

చకాంతారా- లక్షలాది మందిని కదిలించిన మాస్టర్ పీస్ 'కి ప్రీక్వెల్.

లెజెండ్ వెనుక ఉన్న ట్రైల్‌బ్లేజింగ్ ఎనర్జీ ఏరిషబ్ శెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు.

డివైన్ సినిమాటిక్ విజువల్ వండర్ మోస్ట్ అవైటెడ్ ప్రీక్వెల్...

చకాంతార చాప్టర్ 1 అక్టోబర్ 2, 2025న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ .. అని పోస్ట్ చేశారు.

మేకర్స్ విడుదలను అనౌన్స్ చేయడంతో సినిమా కొత్త పోస్టర్ 'కాంతారా: చాప్టర్-1' చుట్టూ ఉన్న ఉత్సాహం మరింత పెరిగింది. హెూంబాలే ఫిల్మ్స్ విజన్, రిషబ్ శెట్టి అంకితభావం, ఫస్ట్ చాప్టర్ లెగసీతో ఈ చిత్రం మరో సినిమాటిక్ మైలురాయిగా మారే దిశగా సాగుతోంది.



## కేజేఆర్ హీరోగా 'కోర్ట్' ప్రారంభం

తెలుగు, తమిళ భాషల్లో ' గుర్తింపు' పేరుతో స్పోర్ట్స్ కోర్ట్ డ్రామాతో హీరోగా పరిచయమవుతోన్న కేజేఆర్ హీరోగా రెండో చిత్రం శ్రీకారం చుట్టుకుంది. చెన్నై లో ఈ చిత్రం పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇటీవల 'మార్క్ ఆంటోనీ' చిత్రాన్ని నిర్మించిన మినీ స్టూడియో సంస్థ ప్రొడక్షన్ నెం. 15 గా ఈ చిత్రాన్ని రూపొందిస్తోంది.



తెలుగులో ఈ చిత్రాన్ని గంగా ఎంటర్ టైన్మెంట్స్ అందించనుంది. ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ పాండ్య రాజన్ శిష్యుడైన రెగన్ స్టానిస్లాస్ ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయం అవుతున్నారు. చిత్రీకరణ త్వరలోనే మొదలుకానుంది. 'కోర్ట్' చిత్రంతో మంచి పేరు తెచ్చుకున్న శ్రీదేవి ఇందులో హీరోయిన్ గా నటించనున్నారు.

## 'కిల్లర్'కు ఏఆర్ రెహమాన్ మ్యూజిక్

దర్శకత్వానికి పది సంవత్సరాలు దూరంగా ఉన్న ఎస్.జె. సూర్య' కిల్లర్' సినిమాతో తిరిగి కెప్టన్ చైర్ లో కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరు స్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపా లన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్యా సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయు క్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని వి.సి. ప్రవీణ్, బైజు గోపాలన్ కలిసి నిర్మిస్తున్నారు కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. అకాడమీ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్



రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రాజెక్ట్ రావడం చూస్తేనే సినిమాలో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం అవుతుంది. ఇది ఎస్.జె. సూర్యా ఏఆర్ రెహమాన్ కాంబినేషన్‌లో ఐదో సినిమా. ఇంతకు ముందు నాని, న్యూస్, అన్బే ఆరుయిరే, పులి సినిమాల్లో కలిసి పనిచేశారు. 'కిల్లర్' సినిమాని భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇండియా అంతటా ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వాలనే లక్ష్యంతో ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. మిగతా క్యాస్ట్, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.

## # పూరిసేతుపతి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా మూవీ చపూరిసేతుపతి. ఈ ప్రాజెక్ట్‌ను జెబి మోషన్ పిక్చర్స్ జెబి నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్‌లో పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ నిర్మిస్తున్నారు. చార్మీ కౌర్ సమర్పి




స్తున్నారు. ఈ చిత్రంలో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త కథానాయికగా నటిస్తోంది. ఇటీవలే లాంచ్ అయిన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించింది. ప్రస్తుతం విజయ్ సేతుపతి, సంయుక్త, ఇతర తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎలాంటి బ్రేక్స్ లేకుండా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుంది. దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమా ప్రతి అంశంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రూ పాన్-ఇండియా ఎంటర్‌టైనర్‌గా చపూరి సేతుపతి దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం,హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది.

## 'ది 100' చాలా అద్భుతంగా ఉంది
### సాగర్ పవర్ ఫుల్ యాక్టింగ్ ద్వారా గొప్ప మెసేజ్ అందించారు

ఆర్కే సాగర్ కమ్ బ్యాక్ ఫిల్మ్ 'ది 100'. ఈ హై-ఆక్టేన్ క్రైమ్ థ్రిల్లర్‌ను రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వం వహించారు. కెఆర్‌ఐఏ ఫిల్మ్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై రమేష్ కరుటూరి, వెంకి పుషడపు సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ పాటలు, హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం జూలై 11న థియేటర్స్ లోకి రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. తెలంగాణ




మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిధిలుగా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. మినిస్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ సినిమా నేను చూశాను. చాలా అద్భుతంగా ఉంది. పవర్ ఫుల్ యాక్టింగ్ ద్వారా గొప్ప మెసేజ్ అందించారు. సాగర్ నాకు చాలా సంవత్సరాల నుంచి పరిచయం. మా ప్రాంత వాసి. సొంతగా ఎదిగి ఇంత దూరం వచ్చాడు. మొగలిరేకులతో చాలా అద్భుతమైన పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. తన క్యారెక్టర్స్ అన్నీ పవర్ఫుల్ గా ఉంటాయి. తన ఇంకా గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. తను చాలా మంచి టాలెంట్ ఉన్న వ్యక్తి. ఈ సినిమా ఒక పవర్ఫుల్ వెపన్ లా ఉంటుంది. చాలా మంచి కథ ఫ్యామిలీతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. ఇది ఒక ధైర్యాన్ని సాహసాన్నిచ్చే సినిమా. డైరెక్టర్ గారు చాలా అద్భుతంగా సినిమాలు తీశారు. సమాజంలో జరుగుతున్న చాలా సమస్యలకి సమాధానం దొరికే సినిమా అవుతుందని ఆశిస్తున్నాం. అందరూ సినిమాను చూసి పెద్ద విజయం అందించాలని కోరుకుంటున్నాను'అన్నారు. హీరో ఆర్కే సాగర్ మాట్లాడుతూ... ఈ ప్రీరిలీజ్ ఫంక్షన్ ఫ్యామిలీ ఫంక్షన్ లా అనిపిస్తుంది. అంజనమ్మ నా సినిమా టీజర్ ని రిలీజ్ చేశారు. వారికి ధన్యవాదాలు. మాజీ ఉపరాష్ట్రపతి వర్యులు వెంకయ్య నాయుడు సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించారు.

## షెడ్యూల్ ప్రకారమే తెలుగు ఫిలింఛాంబర్‌కు ఎన్నికలు



ఈ జూలైతో తెలుగు ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ కు ఎన్నుకున్న ప్రస్తుత కమిటీ గడువు ముగుస్తుంది. నిబంధనల ప్రకారం వెంటనే ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి. కానీ ఈ అసోసియేషన్ లోని కొందరు వ్యక్తులు స్వార్థంతో ఎన్నికలను వాయిదా వేయాలని ప్రయత్నిస్తున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ అసోసియేషన్ బై లా ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలంటూ ఈ రోజు నిర్మాతలు డా.ప్రతాని రామకృష్ణ గౌడ్, బసిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగు ఫిలింఛాంబర్ లోని నాలుగు సెక్టార్స్ నుంచి దాదాపు 60 మంది నిర్మాతలు మెమొరాండం సమర్పించారు. తెలుగు ఫిలింఛాంబర్ లో ఇటీవల జరిగిన ఈసీ మీటింగ్ లో ఎన్నికల వాయిదా అంశాన్ని ప్రతిపాదించారని, ఈసీ మీటింగ్ కు రాని ఒక సభ్యుడు ప్రతిపాదించిన దానికి మిగతా వారు ఎలా ఒప్పుకుంటారని ఈ రోజు మెమొరాండం సమర్పించిన నిర్మాతలు నిలదీశారు. అసోసియేషన్ లోని సి కల్యాణ్, అశోక్ కుమార్, మోహన్ గౌడ్, రాందాస్ వంటి పెద్దలు ఈ ప్రతిపాదన వ్యతిరేకించి ఎన్నికలు జరపాలని కోరారని నిర్మాతలు వెల్లడించారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఎన్నికల వాయిదా వేస్తారని, అందుకు జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి దాదాపు నెల రోజుల ముందే తెలియజేయాలని వారు అన్నారు. ఎన్నికల వాయిదా ప్రతిపాదనకు నొచ్చుకుని ఒకరిద్దరు నిర్మాతలు రాజీనామా చేశారని, వారికి బాసటగా ఉంటామన్నారు. చిత్రపురి కాలనీలో అవినీతి జరిగింది అనేది అందరికీ తెలిసిందేనని, కొత్తగా నిర్మించే ఫ్లాట్స్ ను తెలుగు ఫిలింఛాంబర్ కు చెందిన పేద సినీ కార్మికులకు కేటాయించాలని నిర్మాతలు కోరారు.మొమరాండం సమర్పణ అనంతరం నిర్మాతలు మాట్లాడుతూ - ఇటీవల తెలుగు ఫిలింఛాంబర్ లో ఈసీ మీటింగ్ నిర్వహించారు. 48 మందికి ఓటు హక్కు ఉండగా 38 మంది హాజరయ్యారు. ఇప్పుడున్న కమిటీ సభ్యులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు సన్నిహితంగా ఉన్నారని, అందుకే ఈ బాడీనే కొనసాగించాలని ఒక ఈసీ మెంబర్ లేఖ రాశాడు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-